మహాజాతర.. పనులు పాతర

- అభివృద్ధి పనులకు పదిరోజులే డెడ్‌లైన్..
- నత్తనడకన సాగుతున్న మరుగుదొడ్ల నిర్మాణం
- జాడలేని తాగునీటి పైపులైన్ పనులు
- వైద్య సేవలు అంతంతమాత్రమే..

- ఎస్ఎస్ తాద్వాయి


కొనసాగుతున్న మరుగుదొడ్ల నిర్మాణ పనులు

మేడారం సాక్షి ఫోకస్

- వివరాలు 8,9లో▸


సమ్మక్క గద్దె వద్ద భక్తుల రద్దీ

సాక్షి 24|7

జనగామ

శుక్రవారం 5-1-2018

తరలివచ్చి.. మొక్కులు తీర్చి..

సమ్మక్క-సారలమ్మ మహాజాతర సమయం దగ్గర పడుతున్న కొద్దీ మేడారంలో భక్తుల సందడి పెరుగుతోంది. ఈ మేరకు వనదేవతలను దర్శించుకునేందుకు గురువారం వివిధ ప్రాంతాల నుంచి భక్తులు వేలాదిగా తరలివచ్చారు. జంపన్నవాగులో స్నానాలు చేసి అమ్మలకు పసుపు, కుంకుమ, బంగారం, తలనీలాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. మేడారంలోని చెట్ల కింద వంటలు చేసుకుని ఆనందంగా గడిపారు.



నియోజకవర్గంలోని ప్రాజెక్టుల వివరాలు

జల విహారం

కరువు జిల్లాలో గంగ పరవళ్లు

- స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో ఐదు రిజర్వాయర్లు
- అన్ని ప్రాంతాలకు ఇక్కడి నుంచే సాగునీటి సరఫరా
- నిర్మాణంలో ఉన్న నష్కల్ రిజర్వాయర్
- త్వరలో మల్కాపూర్ ప్రాజెక్టుకు శ్రీకారం

లింగాలఘణపురం: ఏటా వర్షాభావ పరిస్థితులు.. అడుగంటిన భూగర్భజలాలు.. ఆశించిన తాగు, సాగునీరు లేక సతమతమవుతున్న రైతులు, ప్రజలను జిల్లాలోని జలసిరులు కొన్ని నెలలుగా ఆదుకుంటున్నాయి. కరువు దుర్భిక్షం నుంచి కాపాడుతూ ఆపన్నహస్తం అందిస్తున్నాయి. ఇదే క్రమంలో ఎగువ ప్రాంతంలోని రైతులకు సాగునీరందిస్తూ తమవంతు సహకారాన్ని అందిస్తున్నాయి. జిల్లాలోని స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గం ప్రస్తుతం జలసిరుల కేంద్రంగా విలసిల్లుతోంది. ఒకప్పుడు సాగునీటికోసం అల్లాడిన అన్నదాతలు.. ఇప్పుడు రిజర్వాయర్ల నిర్మాణంతో రెట్టింపు ఆనందంతో వ్యవసాయం చేసుకుంటున్నారు. జిల్లాలో స్టేషన్‌ఘన్‌పూర్, పాలకుర్తి, జనగామ నియోజకవర్గాలు ఉన్నాయి. అయితే

- మిగతా 2లో▸

వైఎస్సార్‌తో ప్రారంభం..

దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో నియోజకవర్గంలోని రిజర్వాయర్లలో నీటిని నింపి భూగర్భ జలాలను పెంచడంతోపాటు కాల్వలతో సాగునీరు అందించాలనే లక్ష్యంతో సాగునీటి ప్రాజెక్టులను చేపట్టారు. కాగా, ప్రస్తుత టీఆర్ఎస్ ప్రభుత్వం కూడా రిజర్వాయర్ల నీటితో సాధ్యమైనన్ని చెరువులను నింపాలని నిర్ణయించింది. ఈ మేరకు పక్కా ప్రణాళికతో ముందుకుసాగుతోంది.

ఒకే లక్ష్యం.. ఆలోచన.. సర్వీస్

- రాష్ట్రం అంతటా ఒకే పోలీసింగ్
- పోలీస్ వ్యవస్థపై ప్రజల్లో నమ్మకం కలిగించాలి
- పోలీస్ శాఖలో ఇక నుంచి నెలవారీ పదోన్నతులు
- డీజీపీ మహేందర్‌రెడ్డి వెల్లడి
- అర్బన్ జిల్లాలో తొలిసారిగా పర్యటించిన పోలీస్ బాస్
- కమాండ్ కంట్రోల్ రూం ప్రారంభం
- అధికారులతో సమీక్ష సమావేశం

- వరంగల్ క్రైం

- 2లో▸

పెగ్గు మీద పెగ్గు కొట్టి..

- 2017 డిసెంబర్ 30, 31న మద్యం ప్రియుల ఎంజాయ్
- రెండు రోజుల్లో రూ.2.68 కోట్ల విక్రయాలు
- జిల్లాలో చిత్తుగా తాగిన మందు బాబులు

- జనగామ

- వివరాలు 2లో▸

పెగ్గు మీద పెగ్గు కొట్టి..

- 2017 డిసెంబర్ 30, 31న మద్యం ప్రియుల ఎంజాయ్
- రెండు రోజుల్లో రూ.2.68 కోట్ల విక్రయాలు
- జిల్లాలో చిత్తుగా తాగిన మందు బాబులు

జనగామ: నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని జిల్లాలోని మద్యం ప్రియులు ఫుల్ ఎంజాయ్ చేశారు. పెగ్గ మీద పెగ్గు కొట్టారు. శాంపైన్‌లాగా బీర్లను పొంగిస్తూ వేలాది కాటన్లను ఖాళీ చేశారు. డిసెంబర్ 30, 31 రెండు రోజుల్లో ఎవరు ఊహించని విధంగా చిత్తుగా తాగారు. 2017 సంవత్సరానికి వీడ్కోలు చెప్పి న్యూయర్‌కు స్వాగతం పలికారు. చివరి రెండు రోజుల్లో ఏకంగా రూ.2.68 కోట్ల మద్యం సేవించి రికార్డు సృష్టించారు. జిల్లాలోని 13 మండలాల్లో 42 మద్యం దుకాణాలు ఉన్నాయి. అలాగే జనగామ జిల్లా కేంద్రంలో రెండు బార్లు ఉన్నాయి. వీటికి తోడు వందల సంఖ్యలో ఉన్న బెల్ట్‌షాపుల ద్వారా మద్యం ఏరులై పారింది. 2017 డిసెంబర్‌లో జిల్లాలో రికార్డు స్థాయిలో అమ్మకాలు జరిగినట్లు ఎక్సైజ్‌శాఖ అధికారులు చెబుతున్నారు. గత ఏడాది మొత్తంగా జిల్లాలో రూ.90 కోట్లకు పైగా వ్యాపారం జరిగినట్లు తెలుస్తోంది.

నియోజకవర్గాల వారీగా మద్యం అమ్మకాలు

జనగామ: రూ.1.11 కోట్లు
స్టేషన్‌ఘన్‌పూర్: రూ.90.78 లక్షలు
పాలకుర్తి: రూ.66.81 లక్షలు

అంచనాకు మించి..

జిల్లాలోని జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్, పాలకుర్తి నియోజకవర్గాల పరిధిలో మద్యం ఏరులై పారింది. సాధారణ రోజుల్లో సుమారు రూ.30 నుంచి రూ. 60వేల కౌంటర్ ఉండే దుకాణాల్లో చివరి రెండు రోజుల్లో రూ.1.50 లక్షలు దాటి పోయింది. బాగా రద్దీగా ఉండే వైన్స్‌ల్లో రోజుకు రూ.3.50 లక్షల వరకు అమ్మకాలు జరిగినట్లుగా అధికారులు చెబుతున్నారు. డిసెంబర్ 30, 30 తేదీల్లో జనగామ నియోజకవర్గంలో రూ.1.11 కోట్లు, స్టేషన్‌ఘన్‌పూర్‌లో రూ.90.78 లక్షలు, పాలకుర్తిలో రూ.66.34 లక్షల అమ్మకాలు జరిగాయి.

‘టీపీజేఎంఏ’ క్రికెట్ టోర్నీ ప్రారంభం

హసన్‌పర్తి: తెలంగాణ ప్రైవేట్ జూనియర్ కళాశాలల మేనేజ్‌మెంట్(టీపీజేఎంఏ)ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ గురువారం ప్రారంభమైంది. క్రీడలను టీపీజేఎంఏ వ్యవస్థాపక అధ్యక్షుడు వరదారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసికోల్లాసానికి దోహదపడుతాయ న్నారు. క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. ప్రారంభోత్సవ మ్యాచ్‌లో బి, ఎఫ్ జట్ల మధ్య జరిగిన పోటీల్లో బి జట్టు విజ యం సాధించింది. బి జట్టు కెప్టెన్ తీగల భరత్‌కుమార్ 41 పరుగులు సాధించడంతోపాటు 3 వికెట్లు పడగొట్టి మ్యాన్‌ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కించుకున్నాడు. ప్రైవేట్ జూనియర్ కళాశాలల మేనేజ్‌మెంట్ గౌరవ అధ్యక్షుడు గౌరు తిరుపతిరెడ్డి, జిల్లా అధ్యక్షుడు కర్ణాకర్‌రావు, ప్రధాన కార్యదర్శి అమరేందర్‌రెడ్డి, కోశాధికారి మహేందర్‌రెడ్డి, వివిధ జూనియర్ కళాశాలలకు చెందిన యాజమాన్య వర్గ సభ్యులు పాల్గొన్నారు.



కేటీఆర్‌ను కలిసిన ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

ఎమ్మెల్సీ, టీఆర్‌ఎస్ యూత్ రాష్ట్ర అధ్యక్షుడు శంభీపూర్‌రాజు జన్మదినం సందర్భంగా ఆయన గురువారం రాష్ట్ర ఐటీశాఖ మంత్రి కేటీఆర్‌ను కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు బొకే అందించి ఆశీస్సులు తీసుకున్నారు. ఆయన వెంట పెద్దపల్లి ఎంపీ బాల్క సుమన్, శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

మాట్లాడుతున్న డీజీపీ మహేందర్‌రెడ్డి



సమావేశానికి హాజరైన పోలీసు అధికారులు



ఒకే లక్ష్యం.. ఒకే ఆలోచన.. ఒకే సర్వీస్

- రాష్ట్రం అంతటా ఒకే పోలీసింగ్
- డీజీపీ మహేందర్‌రెడ్డి

వరంగల్ క్రైం : ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఒకే లక్ష్యం.. ఒకే ఆలోచన.. ఒకే సర్వీస్ విధానంలో పోలీసులు సేవలందించాలని డీజీపీ మహేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. ప్రజలు మన దగ్గరకు వచ్చినా.. మనం వాళ్ల దగ్గరకు పోయినా.. వారి అవసరాలను గుర్తుంచుకుని ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఒకే లక్ష్యం అంటే రాష్ట్రం అంతటా ఫ్రెండ్లీ పోలీసింగ్ వ్యవస్థ.. ఒకే ఆలోచన అంటే ధనిక, పేద, ఆడ, మగ తేడా లేకుండా.. ఒకే సర్వీస్ అంటే ఏ పోలీస్ అధికారి ఉన్నా బాధితులకు సత్వర న్యాయం అందించడమని వివరించారు. డీజీపీ మహేందర్‌రెడ్డి గురువారం తొలిసారిగా వరంగల్ అర్బన్ జిల్లాకు వచ్చారు. హెలికాప్టర్‌లో మధ్యాహ్నం రెండు గంటలకు యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో దిగారు. ఆయనకు వరంగల్ కలెక్టర్ అమ్రపాలి, పోలీస్ కమిషనర్ జి.సుధీర్‌బాబు, డీసీపీలు పుష్పగుచ్ఛాలు అందజేసి ఘన స్వాగతం పలికారు. అక్కడి నుంచి డీజీపీ కమిషనరేట్‌కు వెళ్లి కమాండ్ కంట్రోల్ రూం శిలాఫలకాన్ని ఆవిష్కరించగా, కలెక్టర్ అమ్రపాలి రిబ్బన్ కట్ చేసి కమాండ్ కంట్రోల్ రూంను ప్రారంభించారు. ఆ తర్వాత డీజీపీ నగరంలో వివిధ ప్రాంతాల్లో పనిచేస్తున్న సీసీ కెమెరాల పనితీరును, కమిషనరేట్‌లో నిర్మాణంలో ఉన్న నూతన కమిషనరేట్ భవన నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పోలీస్ స్టేషన్లలో పనిచేస్తున్న సిబ్బందితో మాట్లాడారు. అనంతరం నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (నిట్)లో కమిషనరేట్ పరిధిలోని డీసీపీలు, ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లు, వివిధ విభాగాల అధికారులతో సమావేశమై పలు సూచనలు చేశారు. ఆ తర్వాత డీజీపీ విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని కమిషనరేట్లు, పోలీసు కార్యాలయాల్లో ఒకే రకమైన పోలీసు విధానం కొనసాగుతుందన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ లక్ష్యాలకనుగుణంగా ఇకపై ఎలాంటి విధానం కొనసాగాలి, ప్రజలు ఏం కోరుకుంటున్నారు, వారికి దగ్గర కావడానికి ఏం చేయాలి, ఏం చేస్తే వారి మనసులు గెలుచుకుంటాం, ప్రజల జీవన ప్రమాణాలు పెంచటానికి ఏం చేయాలి అనే అంశాలపై పోలీసు అధికారులతో కూలంకుషంగా చర్చించినట్లు వెల్లడించారు. ప్రజలకు పోలీసులు జవాబుదారితనంగా ఉండాలని, ప్రజల్లో పోలీస్ వ్యవస్థపై నమ్మకం కలిగించాలన్నారు.

థర్డ్ పార్టీతో రేటింగ్...

పోలీస్ స్టేషన్ల పనితీరు, పోలీస్ అధికారులు, సిబ్బంది పని తీరు గురించి థర్డ్‌పార్టీ ద్వారా ఎప్పటికప్పుడు సమాచారం సేకరించనున్నట్లు డీజీపీ తెలిపారు. ఈ మేరకు పోలీస్ స్టేషన్లకు, వ్యక్తిగతంగా పోలీస్ అధికారులకు రేటింగ్ ఇవ్వనున్నట్లు వివరించారు. దీంతో పోలీసుల పని విధానంలో నాణ్యత పెరుగుతుందని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పోలీసు శాఖలోని అన్ని విభాగాల్లో ఖాళీలను నెలవారీ పదోన్నతులతో భర్తీ చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. అధికారులు కోర్టులకు ఎక్కవద్దని, సమస్యలను సాధ్యమైనంత వరకు పరిష్కరించాలని, కోర్టులకు ఎక్కడం వల్ల చాలా మందికి నష్టం కలుగుతందన్నారు. విలేకరుల సమావేశంలో ఐజీ నాగిరెడ్డి, వరంగల్ పోలీసు కమిషనర్ సుధీర్‌బాబులు పాల్గొన్నారు.

కాగా, వరంగల్ అర్బన్ పర్యటనకు ముందు డీజీపీ మహబూబాబాద్ జిల్లాలో పర్యటించారు. గుమ్ముడూరులోని సర్వేనంబరు 287లో జిల్లా పోలీసు కార్యాలయానికి కేటాయించిన స్థలాన్ని, జిల్లా పోలీసు కార్యాలయాన్ని పరిశీలించారు. కాగా, డీజీపీని పోలీస్ అమరుల కుటుంబ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిశారు. సాయంత్రం 5 గంటలకు హైదరాబాద్‌కు తిరుగు పయనమయ్యారు. డీజీపీతో నార్త్ రేంజ్ ఐజీ నాగిరెడ్డి ఉన్నారు.

సంపూర్ణ ఆరోగ్య జిల్లాగా తీర్చిదిద్దేందుకు కృషి

జనగామ: జిల్లాలోని ప్రజలు సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని జాయింట్ కలెక్టర్ వనజాదేవి అన్నారు. జిల్లా వైద్యారోగ్య శాఖ కార్యాలయంలో గురువారం అసంక్రమిత వ్యాధుల నిర్ధారణ క్లినిక్‌లో పనిచేసే ఫిజియోథెరఫీ, కౌన్సిలర్లు, ప్రోగ్రాం కో ఆర్డినేటర్లకు ఇంటర్వ్యూలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జనగామ ఏరియా ఆస్పత్రి, జఫర్‌గడ్, పాలకుర్తి, బచ్చన్నపేట, స్టేషన్‌ఘన్‌పూర్ పీహెచ్‌సీల్లో ఎన్‌సీడీ సెంటర్లు పనిచేస్తున్నాయన్నారు. ఇందులో పనిచేసే కౌన్సిలర్లు, ఫిజియోథెరఫీ, ప్రోగ్రాం కో ఆర్డినేటర్ల కోసం 98 మంది దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. 1:5 చొప్పున ఇంటర్వ్యూలకు పిలిచినట్లు ఆమె చెప్పారు.



ఇంటర్వ్యూ నిర్వహిస్తున్న జేసీ వనజాదేవి

జలవిహారం

▶మొదటిపేజీ తరువాయి

ఇందులో ఎక్కడ లేని విధంగా స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో ఐదు రిజర్వాయర్లు ఉన్నాయి. వీటి తోపాటు ప్రస్తుతం నష్కల్ రిజర్వాయర్ నిర్మాణం ఉంది. తాజాగా మరో అతిపెద్ద మల్కాపూర్ రిజర్వాయర్ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు.

ఇక్కడి నుంచే నీరు..

జిల్లాలోని జనగామ, పాలకుర్తి నియోజకవర్గాలకు సాగునీరందించడంలో స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలోని రిజర్వాయర్లే ప్రధాన భూమిక పోషిస్తున్నాయి. జే. చొక్కారావు దేవాదుల ఎత్తిపోతల పథకంలో భాగంగా ఫేజ్–2లో నిర్మించిన ధర్మసాగర్, స్టేషన్‌ఘన్‌పూర్, గండిరామారం–ఫత్తూపూర్ (చిల్పూరు మండలం), అశ్వరావుపల్లి (రఘునాథపల్లి)తో పాటు మూడోదశలో నిర్మించిన నవాబుపేట(లింగాలఘణపురం) రిజర్వాయర్లు ఉన్నాయి. కాగా, వీటి తోపాటు నిర్మాణంలో నష్కల్ రిజర్వాయర్ పూర్తయితే ఆరు పెద్ద ప్రాజెక్టులు ఒకే నియోజకవర్గంలోనే ఉంటాయి. కాగా, ఈ రిజర్వాయర్ల నుంచి ఇతర నియోజకవర్గాలకు కూడా సాగునీరు వెళ్తోంది.

రిజర్వాయర్ల విధానంలో మార్పు..

దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలోని రిజర్వాయర్లలో నీటిని నింపి భూగర్భ జలాలను పెంచడంతోపాటు కాల్వలతో సాగునీరు అందించాలనే లక్ష్యంతో సాగునీటి ప్రాజెక్టులను చేపట్టారు. కాగా, ప్రస్తుత టీఆర్‌ఎస్ ప్రభుత్వం కూడా రిజర్వాయర్ల నుంచి సాధ్యమైనన్ని చెరువులను నింపాలని నిర్ణయించింది. ఈ మేరకు పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతోంది.

గోదావరి నీళ్లు వస్తాయను కోలే..



గోదావరి నీళ్లు చెరువులకు వస్తాయని కలలో కూడా అనుకోలేదు. గోదావరి నీళ్లతో చెరువు నింపారు. ఇప్పుడు సం తోషంగా ఉంది. చెరువు కింద మొత్తం నాట్లు వేశాం. యాసంగి పంటకు ఢోకాలేదు. ప్రతిసారి వర్షాలు కురియకున్న చెరువులు నింపితే రైతులకు ఎంతో మేలు జరుగుతుంది.

-ఆరె పరశురాములు, కొత్తపల్లి(లింగాలఘణపురం)

జిల్లాలో 174 చెరువులను నింపాం..



జనగామ జిల్లాలో ఈ ఏడాదిలో ఇప్పటివరకు 174 చెరువులను నింపాం. అంతేకాకుండా 14,007 ఎకరాలకు సాగునీరు అందించాం. కరువు జిల్లాలో దేవాదుల ప్రాజెక్టుతో రాబోయే రోజుల్లో మరిన్ని చెరువులను నింపేందుకు ప్రయత్నిస్తాం.

-సీహెచ్.చిట్టిరావు, ఎస్ఈ, దేవాదుల ప్రాజెక్టు

ప్రాణం తీసిన బియ్యం దందా

- హసన్‌పర్తిలో వ్యాపారి హత్య
- కళ్లలో కారంపొడి చల్లి దాడి
- పథకం ప్రకారమే ఘాతుకం





కుమారస్వామి మృతదేహాన్ని పరిశీలిస్తున్న ఏసీపీ సత్యనారాయణ, ఇన్‌స్పెక్టర్ కిషన్, (ఇన్‌సెట్‌లో) చిత్తారి కుమారస్వామి మృతదేహం

హసన్‌పర్తి: పీడీఎస్ బియ్యం దందా ఓ వ్యాపారి ప్రాణం తీసింది. లాభాల విషయంలో జరిగిన ఘర్షణలో ఓ వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. ప్రత్యర్థి వర్గాలు చేసిన దాడిలో హసన్‌పర్తికి చెందిన చిత్తారి కుమారస్వామి (35) ప్రాణాలు వదిలాడు. హసన్‌పర్తి మండల కేంద్రంలో విద్యానగర్ (నారాయణ కళా మందిర్) వద్ద బుధవారం అర్ధరాత్రి ఈ ఘటన చోటు చేసుకుంది. స్థానికులు, మృతుడి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. హసన్‌పర్తి మండల కేంద్రానికి చెందిన చిత్తారి కుమారస్వామి, చిత్తారి వెంకటేష్ అలియాస్ అబ్రహం సమీప బంధువులు. వీరితోపాటు మరికొంతమంది పీడీఎస్ బియ్యం వ్యాపారానికి తెరలేపారు. కొంతకాలంగా వివిధ వర్గాలు, డీలర్ల నుంచి తక్కువ ధరకు బియ్యాన్ని సేకరిస్తున్నారు. ఆ బియ్యాన్ని ఇతర ప్రాంతాలకు ఎక్కువ ధరకు విక్రయించడం ప్రారంభించారు. వీరి వ్యాపారం మూడు పూలు ఆరు కాయలుగా సాగుతోంది. పీడీఎస్ బియ్యం దందాలో లాభాలు రావడంతో కుమారస్వామి, వెంకటేష్ అలియాస్ అబ్రహం పాత ఇనుప సామాను వ్యాపారానికి స్వస్తి పలికారు.

టాస్క్‌ఫోర్స్ దాడులతో వేర్వేరు వ్యాపారాలు

ఇటీవల పీడీఎస్ బియ్యం నిల్వలపై టాస్క్‌ఫోర్స్ దాడులు అధికమయ్యాయి. దీంతో బియ్యం వ్యాపారం తగ్గుముఖం పట్టింది. ఈ క్రమంలో వెంకటేష్, కుమారస్వామి వేర్వేరుగా వ్యాపారాన్ని కొనసాగించడం ప్రారంభించారని సమాచారం. ఇద్దరు కలిసి వ్యాపారం చేసినప్పుడు వచ్చిన లాభాల విషయంలో వీరికి కొంత కాలంగా విభేదాలు వచ్చాయి. ఓ మహిళతో కొనసాగిస్తున్న వివాహేతర సంబంధానికి కుమారస్వామి అడ్డు తగిలి పంచాయితీ నిర్వహించి, వెంకటేష్‌కు జరిమానా విధించాడు. దీంతో కుమారస్వామిపై వెంకటేష్ పగ పెంచుకున్నాడని పోలీసులు భావిస్తున్నారు. అయితే పైకి కుమారస్వామితో స్నేహంగానే ఉంటూ లోపల మాత్రం వెంకటేష్ పగతో రగిలిపోయేవాడని స్థానికులు ద్వారా తెలిసింది.

పథకం ప్రకారం హత్య..

కుమారస్వామిని ఎలాగైనా హత్య చేయాలని వెంకటేష్ నిర్ణయించుకుని కారం పొడిని సిద్ధంగా ఉంచుకున్నాడు. తర్వాత పక్కనే ఉన్న వైన్స్‌షాపు నుంచి మద్యం కొనుగోలు చేశాడు. అక్కడి నుంచి విద్యానగర్ (నారాయణ కళామందిర్) పక్కనే కుమారస్వామి, వెంకటేష్, పోతరాజు మధుకర్, బందెల అవినాష్ చిత్తుగా మద్యం సేవించారు. ఈ క్రమంలో వెంకటేష్, కుమారస్వామి మధ్య వాగ్వాదం చేసుకుంది. దీంతో వెంకటేష్ తన వెంట తీసుకొచ్చిన కారం పొడిని కుమారస్వామి కళ్లలో చల్లి దాడికి పాల్పడ్డాడు. వెంకటేష్ కిక్ బాక్సర్ కావడంతో గుప్త అవయవాలపై వేసిన బలమైన వేటుకు కుమారస్వామి ప్రాణాలు వదిలాడు. అనంతరం హతుడి సమీప బంధువు చందుకు చెప్పినట్లు కుటుంబ సభ్యులు పేర్కొంటున్నారు. సమాచారం అందుకున్న కాజీపేట ఏసీపీ సత్యనారాయణ, హసన్‌పర్తి పోలీస్ ఇన్‌స్పెక్టర్ పుల్యాల కిషన్ సంఘటన స్థలానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా హతుడి కుటుంబ సభ్యులతో పాటు చుట్టు పక్కల వారిని విచారించారు. సంఘటన స్థలంలో జాగిలాలతో గాలింపు చర్యలు చేపట్టారు. పోతరాజు మధుకర్, అవినాష్‌తోపాటు వెంకటేష్ ఇళ్లలోకి జాగిలాలు వెళ్లాయి. క్లూస్ టీం సంఘటన స్థలాన్ని చేరుకుని వేలిముద్రలను సేకరించింది.

ఖమ్మంలో నిందితుల అరెస్ట్

ఖమ్మం క్రైం: కుమారస్వామి హత్య కేసులో నిందితులను ఖమ్మం పోలీసులు గురువారం అదుపులోకి తీసుకున్నారు. హసన్‌పర్తిలో కుమారస్వామిని బుధవారం అర్ధరాత్రి స్వయాన తమ్ముడు, మరో ఇద్దరు కలిసి హత్య చేసి కారులో ఖమ్మం పారిపోయారు. నిందితులు ఖమ్మంలో ఉన్నట్లు హసన్‌పర్తి పోలీసులు తెలుసుకుని ఖమ్మం వన్‌టౌన్ పోలీసులను సంప్రదించారు. హసన్‌పర్తి పోలీసులు, ఖమ్మం వన్‌టౌన్ సీఐ రమేష్, ఏఎస్సై రాము స్టేషన్ రోడ్డులోని సిటీ లాడ్జిలో ఉన్న గదిపై దాడి చేసి ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు.

ముల్కనూర్‌లో విషాదం

భీమదేవరపల్లి: హసన్‌పర్తిలో హత్యకు గురైన చిత్తారి కుమారస్వామి స్వగ్రామమైన భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ బుడిగజంగాల కాలనీలో విషాదఛాయలు అలుముకున్నాయి. గతంలో కుమారస్వామి ముల్కనూర్ పరిసర గ్రామాల్లో ఇనుప సామానుకు ఉల్లిగడ్డలు విక్రయిస్తూ జీవనం కొనసాగించేవాడు. కొన్నేళ్లుగా హసన్‌పర్తిలో జీవిస్తున్నాడు. కాగా మృతుడికి భార్య స్వప్న, కూతురు, ఇద్దరు కుమారులు ఉన్నారు.

రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరి దుర్మరణం

రెండు వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు యువకులు మృతి చెందారు. వరంగల్ రూరల్ జిల్లా నెక్కొండ మండలం పనికర గ్రామంలో కాసుల రాము, జనగామ జిల్లా రఘునాథపల్లి మండల కేంద్రంలో అజ్మీరా (లింగా) అనే యువకులు బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదాల్లో మృత్యువాత పడ్డారు.

ACCIDENT



రాము (ఫైల్)

నెక్కొండ: మండలంలోని దీక్షకుంట గ్రామానికి చెందిన కాసుల రాము (25) బుధవారం రాత్రి రోడ్డు ప్రమాదంలో మృతి చెందినట్లు నెక్కొండ ఎస్సై నవీన్ కుమార్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..హన్మకొండ హంటర్ రోడ్డులో ఉన్న పెట్రోల్ పంపులో రాము పనిచేస్తున్నాడు. రాము పనులు ముగించుకుని నెక్కొండ మీదుగా ఇంటికి వెళ్తుండగా పనికర గ్రామంలో రోడ్డు ప్రమాదానికి గురైయ్యాడు. పనికర గ్రామంలో నిలిచి ఉన్న డీసీఎంను ద్విచక్రవాహనంపై వస్తున్న రాము రాత్రి సమయంలో ఢీకొన్నాడు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన రామును పనికర గ్రామస్తులు వెంటనే చికిత్స నిమిత్తం నర్సంపేట ఏరియా ఆస్పత్రికి తరలించారు. రామును పరీక్షించిన వైద్యులు మార్గమధ్యలో మృతి చెందినట్లు ధ్రువీకరించారు. మృతుడి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నెక్కొండ ఎస్సై నవీన్‌కుమార్ మృతదేహానికి పంచనామా నిర్వహించి పోస్టుమార్టానికి తరలించారు.

ట్రాక్టర్ కిందపడి యువకుడు..

రఘునాథపల్లి: కూలి పనులకు వెళ్లి వస్తున్న ఓ యువకుడు ప్రమాదవశాత్తు ట్రాక్టర్ కింద పడి దుర్మరణం చెందిన సంఘటన జనగామ జిల్లా రఘునాథపల్లి మండల కేంద్రంలోని వెల్ది క్రాస్‌రోడ్డు వద్ద జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. నర్మెట మండలం మచ్చుపహాడ్ గ్రామ శివారు లోక్య తండాకు చెందిన అజ్మీరా లింగా (29) తల్లిదండ్రులకు ఆసరాగా కూలి పనులకు వెళ్తుంటాడు. ఈ క్రమంలో బుధవారం మండలంలోని జాఫర్‌గూడెం శివారు కుసుంబాయితండా వాసులతో కలిసి ట్రాక్టర్‌పై కంచనపల్లిలో సెంట్రింగ్ పనులకు వెళ్లాడు. పనులు పూర్తయ్యాక రాత్రి సమయంలో కూలీలతో కలిసి అదే ట్రాక్టర్‌లో లింగా ఇంజన్‌పై కూర్చొని తిరిగి బయలు దేరాడు. వెల్ది క్రాస్ రోడ్డు వద్ద గుంత కారణంగా ట్రాక్టర్ ఇంజన్‌పై కూర్చున్న లింగా ప్రమాదవశాత్తు కిందపడిపోయాడు. వెనుక ట్రాక్టర్‌కు ఉన్న మిల్లర్ టైరు ఎక్కింది. దీంతో లింగా అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. మృతుడి తండ్రి సక్రునాయక్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రంజిత్‌రావు తెలిపారు.

నకిలీ నోట్ల ముఠా అరెస్ట్

- రెండు కార్లు, ప్రింటర్, స్కానర్, రూ.1.12 లక్షలు స్వాధీనం
- సీసీ పుటేజీల ఆధారంగానే నిందితుల గుర్తింపు : డీసీపీ మల్లారెడ్డి



నకిలీ నోట్లను చూపిస్తున్న డీసీపీ మల్లారెడ్డి

జనగామ: నకిలీ నోట్లను చెలామణి చేస్తున్న ముగ్గురిని అరెస్టు చేసినట్లు డీసీపీ మల్లారెడ్డి తెలిపారు. జనగామ జిల్లా కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏసీపీ బాపురెడ్డి, సీఐ ముష్క శ్రీనివాస్‌తో కలిసి డీసీపీ మల్లారెడ్డి మాట్లాడారు. జిల్లా కేంద్రంలోని శ్రీ భవాని బ్యాంగిల్ స్టోర్‌లో గత నెల 28 రాత్రి ఓ మహిళ కారులో వచ్చి రూ.270 విలువ గల వస్తువులను కొనుగోలు చేసిందని తెలిపారు. రూ.2 వేల నకిలీ నోటు ఇవ్వగా..గమనించని వ్యాపారి రూ.1730 ఇవ్వగా తీసుకుని మాయమైపోయిందని స్పష్టం చేశారు. కొద్ది సేపటి తర్వాత అనుమానం వచ్చిన వ్యాపారి నోటును పరిశీలించి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. వెంటనే స్పెషల్ టీంను ఏర్పాటు చేసి రంగంలోకి దింపామని తెలిపారు. సీసీ పుటేజీల ద్వారా ఏపీ 36 ఏ 0405 నంబరు గల కారులో మహిళ వచ్చినట్లుగా గుర్తించామన్నారు. కారును హన్మకొండలోని ఓ గ్యారేజీలో కొనుగోలు చేసినట్లుగా నిర్ధారించుకున్నామని చెప్పారు.

వీరు ఎవరంటే..

నల్లగొండ జిల్లా మిర్యాలగూడకు చెందిన బెజవాడ రాజీవ్ ఉపాధి కోసం ఎదేళ్ల క్రితం తొర్రూరుకు వచ్చి హోం నీడ్స్ వ్యాపారం చేశాడు. అక్కడే ఎండీ.చాందిని అనే మహిళ రాజీవ్‌తో పరిచయం ఏర్పడిందని తెలిపారు. చాందినికి ఇద్దరు పిల్లలు షఫి, రఫి జన్మించిన తర్వాత భర్త వదిలేయడంతో రాజీవ్‌తో సహజీవనం సాగిస్తోందన్నారు. మూడు సంవత్సరాల క్రితం తొర్రూరు నుంచి వారు హన్మకొండలోని వినాయక్‌నగర్ కొత్తూరు జెండాకు మకాం మార్చినట్లు వివరించారు. షఫి, రాజీవ్, చాందినీ నకిలీ నోట్లు చెలామణి చేయాలని నిర్ణయం తీసుకున్నారు. ఐదు నెలల క్రితం రిలయన్స్ మాల్‌లో హెచ్‌పీ కలర్ ప్రింటర్‌ను కొనుగోలు చేశారు. ఇప్పటి వరకు రూ.7లక్షలకు పైగా రూ.2 వేల దొంగ నోట్లను పలు ప్రాంతాల్లో చెలామణి చేశారు. నకిలీ నోట్లు చెలామణి చేస్తున్న రాజీవ్, ఎండీ.చాందిని, ఆమె కుమారుడు షఫిని ఈనెల 3న హన్మకొండలోని వినాయక్‌నగర్‌లో అదుపులోకి తీసుకున్నామని చెప్పారు. వీరి నుంచి రూ.1.12 లక్షల విలువగల రూ.2 వేల నకిలీ నోట్లు, బ్యాంకు ఖాతాలో రూ.1.30 లక్షలు, రూ.పది వేల అసలునోట్లతో పాటు రెండు కార్లు, స్కానర్, ప్రింటర్, పేపర్, డ్యాక్యుమెంట్లు, ఐదు సెల్‌ఫోన్లను సీజ్ చేసినట్లు డీసీపీ వివరించారు.

రెండు వేల నోటును క్షుణ్ణంగా పరిశీలించాలి

వ్యాపారులు, ప్రజలు రూ.2వేల నోట్లు ఇచ్చిపుచ్చుకునే క్రమంలో ఒకటికి రెండు సార్లు పరిశీలించుకోవాలని డీసీపీ మల్లారెడ్డి సూచించారు. అసలు రూ.రెండు వేల నోటుపై మెరిసే దారం..తెల్లటి భాగంలో గాంధీ ఫొటోను గుర్తిస్తే సరిపోతుందన్నారు. సమావేశంలో ఎస్సై సంతోషం రవీందర్ పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



భిక్షపతి (ఫైల్)

వర్ధన్నపేట: రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి హన్మకొండలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పసునూరి భిక్షపతి (55) మృతి చెందాడు. స్థానికుల కథనం ప్రకారం..మండలంలోని ఇల్లందకు చెందిన పసునూరి భిక్షపతి వారం రోజుల క్రితం జరిగిన ఆటో ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. హన్మకొండలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న భిక్షపతి ఆరోగ్య పరిస్థితి మిషమించడంతో గురువారం మృతి చెందాడు.

విద్యుదాఘాతంతో కూలీ..

మడికొండ: విద్యుదాఘాతంతో ప్రైవేట్ కూలీ మృతి చెందిన సంఘటన టేకులగూడెంలో జరిగింది. మడికొండ ఇన్‌స్పెక్టర్ సంతోష్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. వరంగల్ రూరల్ జిల్లా గీసుకొండ గ్రామానికి చెందిన గుగులోతు పూల్‌సింగ్(30) టేకులగూడేం గ్రామ శివారులో దినసరి కూలీగా విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేస్తున్నారు. ఈక్రమంలో బుధవారం సాయంత్రం 4 గంటల ప్రాంతంలో విద్యుత్ పోల్‌ను అమరుస్తున్న క్రమంలో పైన ఉన్న 33 కేవీ తీగలు తగిలాయి. చేతులు కాలిపోయి షాక్‌కు గురయ్యాడు. వెంటనే చికిత్స నిమిత్తం ఎంజీఎం ఆస్పత్రికి తరలిస్తుండగా మృతి చెందినట్లు తెలిపారు. భార్య గుగులోతు నీల పిర్యాదు మేరకు కాంట్రాక్టర్ వీరన్నపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

తిరుమల సమాచారం



తిరుమలలో గురువారం భక్తుల రద్దీ మోస్తరుగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 18 కంపార్ట్‌మెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు–	ఖాళీ లేవు
రూ.50 గదులు–	ఖాళీ లేవు
రూ.100 గదులు–	ఖాళీ లేవు
రూ.500 గదులు–	ఖాళీ లేవు
సేవలు	
సహస్ర దీపాలంకరణ–	ఖాళీ లేవు
వసంతోత్సవం–	ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం–	ఖాళీ లేవు

శుక్రవారం ప్రత్యేక సేవ : అభిషేకం

వరంగల్ మార్కెట్ ధరలు

వస్తువులు (క్వింటాల్)	గరిష్టం (రూ.)	కనిష్టం (రూ)
విజయమసూరి(పాతవి)	1950	1850
ఎంటీయూ 100	1600	1600
ఎంటీయూ1001 రకం	1450	1450
వ్యాపారస్థులు(పాతవి)	1219	1149
పల్లికాయ	4511	4000
కందులు	4059	3280
పెసర్లు	4659	4608
మినుములు	4910	4910
అలుచందలు(నల్లవి)	5004	4950
అలుచందలు(ఎర్రవి)	4455	4455
అలుచందలు(తెల్లవి)	4329	4312
పత్తి(క్వింటాల్)		
వ్యాపారస్తులు	5030	4725
మిర్చి(క్వింటాల్)		
తేజ	8400	4500
తాలు	3500	1300

పాడి-పంట

పసుపులో అధిక దిగుబడులు

- రాజేంద్ర సొనాలి రకం మేలుదుంప కుళ్లు రోగాలను తట్టుకుంటుంది..
- మల్యాల కృషి విజ్ఞానకేంద్రం ప్రోగ్రాం కో ఆర్డినేటర్ సరళ కుమారి



జయ్యారంలో పసుపు పంటను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు

మరిపెడ(డోర్నకల్): పసుపు పంటలో రాజేంద్రసోనాలి అనే రకం దుంపకుల్లు రోగాలను తట్టుకునే శక్తి వుంటుందని మల్యాల కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగాం కో ఆర్డినేటర్ సరళ కుమారి అన్నారు. చిన్నగూడూరు మండలంలోని జయ్యారం గ్రామానికి చెందిన వల్లూరి వెంకటరెడ్డి పసుపు పంటలో గురువారం పసుపు పంట క్షేత్ర ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. రైతులు పసుపుతో పాటు ఏ పంటనైనా యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు సాధిస్తారని చెప్పారు. ఇదే గ్రామానికి చెందిన రైతు వల్లూరి కృష్ణారెడ్డి గత ఏడాది ఇదే రకం ఏపీపీ–79రకం పసుపు సాగుచేసి జిల్లాలోనే దిగుబడిలో టాప్ వన్‌లో నిలిచారని తెలిపారు. ఆయన సోదరుడు వెంకటరెడ్డి అదేరకం ఏపీపీ–48రకం పసుపు సాగుచేసి అధిగమించే ప్రయత్నంలో ఉన్నాడని వివరించారు. ఇలాంటి ఆసక్తి గల రైతుల నుంచి ఇతర రైతులు నేర్చుకోవల్సిన పద్ధతులు చాలా ఉన్నాయన్నారు. పసుపు పంట సాధారణంగా తొమ్మిదినెలల కాలంలో చేతికొస్తుంది. అయితే ఈ రకం సాగు కేవలం ఏడు నెలలకే చేతికందుతుందని వివరించారు. అంతే కాకుండా దుంపకుళ్లుతో పాటు ఆకుమచ్చ తెగులును తట్టుకునే శక్తి ఉంటుందన్నారు. అయితే పంట కోత దశకు వచ్చే కాలానికి వ్యవసాయ పనులు ఉండకపోవడంతో కూలీల కొరత ధిగమించవచ్చన్నారు. దీంతో స్వల్పకాలిక పంటలను అదనంగా వేసుకోవచ్చని సూచించారు. ఎకరానికి సుమారు 200 నుంచి 225 క్వింటాల పచ్చి ప సుపు దిగబడి వస్తుందన్నారు. రైతులు ఇది గమనించి సాగు చేసుకోవాలని ఆమె కోరారు. అనంతరం స్పైసెస్ డీడీ లింగప్ప మాట్లాడారు. రైతు వల్లూరి కృష్ణారెడ్డి, శాస్త్రవేత్తలు రాములమ్మ, చైతన్య, కిషోర్, సునీల్. ఉధ్యానవన శాఖాధికారులు సీహెచ్. రికేష్, రమేష్, సుహాసిని, గోపాల్‌రెడ్డి, చిన్నయ్యరెడ్డి, ఉప్పల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పై పాటుగా డీఏపీ వేయొద్దు



పొలం దున్నుతున్న రైతు

చెన్నారావుపేట(నర్సంపేట): రైతులు పంటలను సాగు చేసే సమయంలో డీఏపీ ఎరువులను మొక్కలకు పై పాటుగా వేయకూడదని వ్యవసాయ విస్తరణ అధికారి చెలికాని రాజు (9553828135) సూచించారు. పై పాటుగా ఎరువులను వేసిన మొక్కలకు ఎలాంటి పోషకాలు అందవని చెప్పారు. అదనపు ఖర్చు పెరుగుతుంది అన్నారు. డీఏపీని కేవలం దుక్కిలో వేసుకొని దున్నుకోవాలని వివరించారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. డీఏపీలో డై అమ్మోనియా, పాస్ఫేట్ ఉంటుంది. అందుచేత అది దుక్కిలో మాత్రమే కలిసిపోతుంది. డీఏపీని పై పాటుగా వేస్తే దానిలోని పాస్పరస్ మొక్క వేర్లకు అందక వ్యర్థమవుతుంది.పాస్పరస్ మొక్క వేర్లకు అందుతేనే అవి దృఢంగా పెరుగుతాయి.మొక్క వేరుకు అందేలా గుంతలు తీసి అందులో డీఏపీ వేసి మట్టి కలపాలి మోతాదుకు మించి డీఏపీని వాడటం వలన మొక్కలకు అందే సూక్ష్మ పోషకాలైన జింక్, మెగ్నిషియం, సల్ఫర్,క్యాల్షియం అందకుండా చేస్తుంది. డీఏపీ మొక్కలకు అందేందుకు 30–35 రోజుల సమయం పడుతుంది. డీఏపీని ప్రతీ పంటకు దుక్కిలో వేసుకోని కలియదున్నాలి. దీంతో పూర్తిగా మట్టిలో కలిసి పోయి మొక్కల వేర్లకు పోషకాలను అందిస్తుంది.

భవిష్యం

మేషం: పనుల్లో ఆటంకాలు. వృథా ఖర్చులు. దూరప్రయాణాలు. కొన్ని సమస్యలు చికాకు పరుస్తాయి. బంధువిరోధాలు. వృత్తి, వ్యాపారాలలో నిరాశానిస్పృహలు.

వృషభం: మిత్రులు, బంధువులు ఒత్తిడులు పెంచుతారు. ఆకస్మిక ప్రయాణాలు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో నిరుత్సాహమే.



మిథునం: సంఘంలో విశేష ఆదరణ. యత్నకార్యసిద్ధి. ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. ప్రతిభ వెలుగులోకి వస్తుంది. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూల మార్పులు.

కర్కాటకం: ముఖ్యమైన కార్యక్రమాలలో అవాంతరాలు. ఆదాయానికి మించిన ఖర్చులు. బాధ్యతలు పెరుగుతాయి. వృత్తి, వ్యాపారాలు నత్తనడకనే సాగుతాయి.

సింహం: ప్రత్యర్థులు మిత్రులుగా మారతారు. పనులు సకాలంలో పూర్తి చేస్తారు. దైవ దర్శనాలు. వృత్తి, వ్యాపారాలు ఉత్సాహవంతంగా ఉంటుంది.

కన్య: రుణాలు చేస్తారు. ముఖ్యమైన పనులు వాయిదా వేస్తారు. ప్రయాణాలలో ఆటంకాలు. సోదరుల కలయిక. వృత్తి, వ్యాపారాలలో సమస్యలు ఎదుర్కొంటారు.

తుల: ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. పాతబాకీలు వసూలవుతాయి. మీ సత్తా చాటుకుంటారు. వస్తులాభాలు. వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం.

వృశ్చికం: కొన్ని సమస్యలు పరిష్కారం. శుభవార్తలు. ఉద్యోగయత్నాలు కలసివస్తాయి. సభలు, సమావేశాలలో పాల్గొంటారు. వృత్తి, వ్యాపారాలలో నూతనోత్సాహం.

ధనుస్సు: పనులు కాస్త మందగిస్తాయి. అనారోగ్యం. కుటుంబసభ్యులతో విభేదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. వ్యాపార, ఉద్యోగాలలో చిక్కులు.

మకరం: దూరప్రయాణాలు. ఇంటాబయటా చికాకులు ఎదుర్కొంటారు. బంధువుల నుంచి ఒత్తిడులు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో గందరగోళంగా ఉంటుంది.

కుంభం: ప్రముఖుల నుంచి శుభవార్తలు. వాహనయోగం. అప్రయత్న కార్యసిద్ధి. ఇంటర్వ్యూలు అందుతాయి. వృత్తి, వ్యాపారాలలో ముందడుగు వేస్తారు.

మీనం: యత్నకార్యసిద్ధి. చిన్ననాటి మిత్రుల కలయిక. విందువినోదాలు. నూతన విద్యావకాశాలు. ఆహ్వానాలు అందుతాయి. వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం.

– సింహంభట్ల సుబ్బారావు

వాతావరణం

రానున్న 24 గంటల్లో అండమాన్ నికోబార్ దీవుల్లో మోస్తరు నుంచి భారీ వర్షం కురిసే అవకాశం ఉంది. జమ్మూ–కశ్మీర్, హిమాచల్‌ప్రదేశ్‌లలో చిరు జల్లులు/మంచు కురవచ్చు. కేరళ తీరం, అరుణాచల్‌ప్రదేశ్‌లలో చిరుజల్లులు కురిసే అవకాశం ఉంది. పంజాబ్, హర్యానా, ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, బిహార్‌లలో దట్టమైన పొగమంచు ఆవరించవచ్చు. ఉత్తరప్రదేశ్ ఉత్తరం, బిహార్‌లలో చల్లటి వాతావరణం నెలకొని ఉంటుంది.

గుంటూరు / వరంగల్ వాతావరణం

గరిష్టం కనిష్టం

30.2°/16.0°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	20.3	05.0
కోల్‌కతా	21.4	12.6
బెంగళూరు	28.3	17.0
ముంబై	30.5	16.4
చెన్నై	30.0	22.0

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
కడప	32.2/18.5	నిజామాబాద్	30.0/14.9
ఒంగోలు	31.9/22.2	కరీంనగర్	29.6/12.5
అనంతపురం	31.8/17.1	కాకినాడ	29.4/20.0
కర్నూలు	31.5/19.7	హైదరాబాద్	29.3/16.9
మహబూబ్‌నగర్	31.3/18.9	రంగారెడ్డి	29.3/16.9
నెల్లూరు	31.1/22.8	నల్లగొండ	29.3/15.0
చిత్తూరు	31.1/19.3	ఆదిలాబాద్	28.9/07.0
తిరుపతి	31.1/19.3	విశాఖపట్నం	28.8/21.5
మెదక్	31.1/12.0	ఏలూరు	28.8/19.4
విజయవాడ	31.0/19.0	రాజమండ్రి	28.8/19.4
ఖమ్మం	30.6/14.2	తాడేపల్లిగూడెం	28.8/19.4
వరంగల్	30.2/18.0	శ్రీకాకుళం	28.0/16.0
గుంటూరు	30.2/16.0	విజయనగరం	28.0/16.0

బుల్లితెర

W

సాక్షి TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30	గుడ్ మార్నింగ్
ఉ.07.30	కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.08.30	న్యూస్ ఫీచర్
ఉ.09.00	రీజనల్ న్యూస్
ఉ.09.30	మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00	సాక్షి న్యూస్
ఉ.10.30	న్యూస్ ఫీచర్
మ.02.30	హెల్త్ ప్లస్
సా.04.30	హ్యాపీ జర్నీ
సా.05.00	స్పీడ్ న్యూస్
సా.05.30	ఉర్దూ న్యూస్
రా.07.30	పొలిటికల్ కారిడార్
రా.08.00	ఫోర్త్ ఎస్టేట్
రా.09.00	న్యూస్ 360
రా.09.30	మ్యాగజీన్ స్టోరీ
రా.10.30	స్క్రీన్‌ప్లే
రా.11.30	న్యూస్ ఫీచర్


టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.07.00 పూజ
ఉ.09.30 దేవుడు చేసిన మనుషులు
మ.12.00 గజిని
మ.03.00 రగడ
సా.06.00 ఇష్క్



మూవీస్ నౌ
ఉ.06.30 గాడ్జిల్లా
ఉ.08.45 స్నేక్స్ ఆన్ ఏ ప్లేన్
ఉ.10.35 ద జంగిల్ బుక్
మ.03.05 రష్ అవర్ 3
రా.07.15 మినియన్స్




హెచ్‌బీవో
ఉ.04.16 రాక్ ఆఫ్ ఏజెస్
ఉ.07.01 ఇన్‌సెప్షన్
ఉ.09.21 ద టక్సెడో
మ.03.58 ద అకౌంటెంట్
రా.10.55 ద హ్యాంగోవర్-2



స్టార్ మూవీస్
ఉ.06.01 జింగిల్ ఆల్ ద వే
ఉ.07.25 టాయ్ యమ్ గూంగ్ 2
మ.12.13 స్పీడ్
సా.06.51 టాయ్ స్టోరీ 3
రా.09.00 ద వోల్వరిన్



మా మూవీస్
ఉ.07.00 143- ఐ మిస్ యు
ఉ.09.00 బెండు అప్పారావ్
మ.12.00 ద్రోణాచార్యస
మ.03.00 రాజుగారి గది
సా.06.00 ఎవడు



జీ సినిమా
ఉ.04.45 తేరీ మేరీ కహానీ
ఉ.08.04 సిర్ఫ్ తుమ్
ఉ.10.57 ఖతర్నాక్ ఇష్క్
సా.05.11 రివాల్వర్ రాజా
రా.08.00 హాలిడే

హలో సాక్షి..
జనగామ : 9705346396,
నర్మెట : 9441304499,
జనగామ అర్బన్ : 9912230123
తరిగొప్పుల : 9553862984,
బచ్చన్నపేట : 9640758724,

సాక్షి జనగామ
మన జనగామ
శుక్రవారం | జనవరి | 5 | 2018

సమస్యల్లో 'చిన్నరామన్‌చర్ల'

- మరమ్మతుకు నోచుకోని వాటర్‌ప్లాంటు
- గుంతలతో దర్శనమిస్తున్న మట్టి రోడ్లు
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు

బచ్చన్నపేట: మండల కేంద్రానికి మూడు కిలోమీటర్లు, జనగామ నుంచి సిద్దిపేటకు వెళ్లే రహదారికి రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న చిన్నరామన్‌చర్లలో సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయి. ఈ గ్రామంలో 3125 జనాభా ఉండగా మొండికుంట, గోపాల్‌నగర్ రెండు శివారు గ్రామాలు ఉన్నాయి. ఓబుల్‌కేశ్వాపూర్ నుంచి, పోచన్నపేట నుంచి మొత్తం మట్టి రోడ్లే ఉన్నాయి. ఈ రోడ్లు కూడా గుంతలు పడి ఉండడంతో కేవలం ద్విచక్ర వాహనాలు మాత్రమే వెళ్లేలా ఉండడంతో ఆ గ్రామానికి రవాణా సౌకర్యానికి నోచుకోవడం లేదు. ఏమైనా అత్యవసరం, ఆపద వచ్చినా అక్కడి నుంచి పట్టణాలకు వెళ్లాలన్నా ఏ వాహనాలు ఇక్కడి రావడం లేదు. ఈ గ్రామానికి అసలు ఆటో సౌకర్యం కూడా లేదు. చిన్నరామన్‌చర్ల నుంచి పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు మెయిన్‌రోడ్డు వరకు రెండు కిలోమీటర్లు కాలినడకన వెళ్తున్నారు. కేవలం ఒక్క ఉదయం సమయంలో మాత్రమే బస్సు వస్తుంది. అలాగే గ్రామంలో పలుచోట్ల వీధి దీపాలు కూడా వెలుగడం లేదు. గ్రామానికి ఉన్న మూడు జీపీ మంచి నీటిబోర్లలో కేవలం రెండు మాత్రమే నడుస్తున్నాయి. గ్రామంలో మినీ నీటి ట్యాంకులు వృధాగా ఉన్నాయి. మిషన్ భగీరథ పేరుతో గ్రామంలో ఉన్న సీసీ రోడ్లను మొత్తం పగులగొట్టడంతో గుంతలు పడి కాలనీవాసులు ఆ దారిగుండా వెళ్లాలంటే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వాటర్ ప్లాంట్ చెడిపోయి నెల రోజులు అవుతున్నా ఇప్పటి వరకు మరమ్మతు చేయించలేదు. పలుచోట్ల మురుగు దొడ్లను గుంతల్లోకి కాకుండా మోరీల్లోకి కలుపడంతో దుర్వాసన వెదజల్లుతుంది. 100 కుటుంబాలు ఉన్న దళితులకు అరఎకరం స్థలంలోనే శ్మశాన వాటిక ఉంది. ఎవరైనా చనిపోతే పాత గుంతలనే తవ్వాల్సిన దుస్థితి నెలకొన్నది. ఇప్పటికైనా గ్రామంలోని సమస్యలను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.


కాలనీలో నిలుస్తున్న మురుగు నీరు


వృథాగా ఉన్న మినీ వాటర్ ట్యాంక్

పేరు గొప్ప.. ఊరు దిబ్బ

ఎంత మంది నాయకులు ఉన్నా కానీ గ్రామాభివృద్ధి గురించి మాత్రం పట్టించుకున్న నాథుడే కరువయ్యాడు. గ్రామాన్ని ప్రగతి పథంలో నడిపిస్తూ సమస్యలను నాయకుల, అధికారులు దృష్టికి ప్రజాప్రతినిధులు తీసుకుపోవాలి.

– శ్రీనివాస్, గ్రామవాసి

బీటీ రోడ్లు వేయాలని కోరాం



గ్రామంలో పూర్తి స్థాయిలో సీసీ రోడ్లు వేయాలని, మట్టి రోడ్ల స్థానంలో బీటీ రోడ్లు వేయాలని ఎమ్మెల్యే, ఎంపీలను కోరాం. మురుగు కాల్వల నిర్మాణానికి నిధులు కావాలని ఆర్జీ కూడా పెట్టుకున్నాం. మంజూరు రాగానే నిర్మిస్తాం.

– పిన్నింటి బాపురెడ్డి, సర్పంచ్

మోరీ నిండా చెత్తాచెదారం



జనగామ: జిల్లా కేంద్రంలోని విద్యుత్ డీఈ కార్యాలయం సమీపంలోని మోరీలో చెత్త చెదారం నిండిపోవడంతో దుర్వాసన వెదజల్లుతుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. పారిశుద్ధ్య కార్మికులు మోరీలు తీయకపోవడంతో దోమలు స్వైరవిహారం చేస్తున్నాయి.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా నంబర్ : 9705346396

న్యూస్ బాక్స్

పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలి

జనగామ అర్బన్: ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న మెడికల్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలని తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు కానుగంటి రంజిత్ కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కార్యాలయంలో గురువారం ఆకుల శ్రీనివాస్‌రావు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆరునెలలుగా ఉద్యోగ, ఉపాధ్యాయుల మెడికల్ బిల్లులతో పాటు రియంబర్స్‌మెంట్ బిల్లులు రావడంలేదన్నారు. ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షులు పి.చంద్రశేఖర్‌రావు, శ్రీనివాస్, అశోక్, సుధీర్‌రెడ్డి, వెంకటేష్, నాగరాజు, వనం నర్సింహులు, నాథానియేల్, మాధవి, లలిత, పాల్గొన్నారు.

దళితులకు కార్పొరేషన్ రుణాలు అందజేయాలి

జనగామ అర్బన్: ఎస్సీ కార్పొరేషన్ రుణాలను దళితులకు అందేవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని టీమాస్ జిల్లా కౌన్సిల్ సభ్యుడు పొత్కనూరి ఉపేందర్ అన్నారు. మండలంలోని యశ్వంతాపూర్, శామీర్‌పేట గ్రామాల్లో నెలకొన్న సమస్యలను టీమాస్ ఆధ్వర్యంలో గురువారం సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలకులు గ్రామ ప్రజలకు కనీస మౌళిక సదుపాయాలు కల్పించలేని స్థితిలో ఉన్నారన్నారు. సమస్యలపై స్పందించకుంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో టీమాస్ జిల్లా నాయకులు రమావత్ మిట్యానాయక్, తాండ్ర ఆనందం, ధర్మభిక్షం, బొట్ల బాబు, బోల్ల శ్రీరాములు, మల్లయ్య, జంపన్న తదితరులు పాల్గొన్నారు.

వేగవంతంగా భూప్రక్షాళన పనులు

బచ్చన్నపేట: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూప్రక్షాళన పనులను వేగవంతంగా పూర్తి చేస్తున్నామని తహసీల్దార్ విజయభాస్కర్ అన్నారు. గురువారం స్థానిక తహసీల్‌లో మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులను నిర్వహించి రైతుల వద్ద నుంచి సమస్యలను తీసుకున్నామని చెప్పారు. త్వరలోనే పనులు పూర్తి చేసి, నూతన పాసుపుస్తకాలను అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో గిర్దావర్ షాకీర్, వీఆర్వోలు యాదగిరి, నాగార్జున, శంకర్, ఆంజనేయులు, రాజేష్, కొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

జనగామను పచ్చదనం చేద్దాం

- ఎమ్మెల్యే యాదగిరిరెడ్డి


మాట్లాడుతున్న ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి

జనగామ: హరితహారంతో జనగామను పచ్చదనం చేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి ఆదేశించారు. మునిసిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ గాడిపెల్లి ప్రేమలతారెడ్డి అధ్యక్షతన హరితహారంతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలపై ఆయన సమీక్ష నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ మూడు విడుతలుగా నాటిన మొక్కలను సంరక్షించు కోవడంలో అందరి భాగస్వామ్యం ఉండాలన్నారు. ఇన్‌స్పెక్టర్, మునిసిపల్ కమిషనర్లు పనితీరును మార్చుకుని, అభివృద్ధి జరిగేలా కింది స్థాయి అధికారులను ప్రోత్సహించాలన్నారు. అనంతరం చంపక్‌హిల్స్‌లోని చెత్త డంపింగ్ యార్డును పరిశీలించి, బౌండరీని ఏర్పాటు చేయాలని తెలిపారు. కౌన్సిలర్లు నర్సిరెడ్డి, జనార్దన్‌రెడ్డి, ఎజాజ్, ఎల్లయ్య, రమ్య, మల్లమ్మ, ఉపేందర్, దస్తగిరి, కేవీఎల్ఎన్.రెడ్డి ఉన్నారు.

అగ్రికల్చర్ ఆఫీసర్స్ డైరీ ఆవిష్కరణ

తెలంగాణ వ్యవసాయాధికారుల సంఘం నూతన సంవత్సర డైరీతో పాటు క్యాలెండర్‌ను ఎమ్మెల్యే యాదగిరిరెడ్డి ఆవిష్కరించారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సంఘం అధ్యక్షుడు అలువాల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు లాల్‌చంద్, ఈసీ మెంబర్ శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. మునిసిపల్ చైర్మన్ ప్రేమలతారెడ్డి, వ్యవసాయ కమిటీ చైర్‌పర్సన్ బండ పద్మ, టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు యాదగిరిరెడ్డి, మండల అధ్యక్షులు మేకల కలింగరాజు పాల్గొన్నారు.

స్థానిక సమస్యలను పరిష్కరించాలి

జనగామ అర్బన్: జిల్లా కేంద్రంలోని గిర్నిగడ్డ, గాంధీనగర్, లక్ష్మీబాయికుంట ప్రాంతంలో స్థానిక సమస్యలను పరిష్కరించాలని టీమాస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు భూక్య చందునాయక్ అన్నారు. టీమాస్ జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు ఇరి ఆహ్వా బృందంతో కలిసి స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. టీమాస్ జిల్లా నాయకులు అజ్మీరా సురేష్‌నాయక్, రమేష్‌నాయక్, అరుణ్‌నాయక్, లక్ష్మీనారాయణ, రవి, రములమ్మ, లక్ష్మీ, పాండు, మల్లేషం, వెంకటయ్య, ఉపేందర్, పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

కోతుల బెడద లేకుండా చేయాలి



జనగామ అర్బన్: పట్టణంలో కోతుల బాధ ఎక్కువైంది. చిన్న పిల్లలతో పాటు పెద్ద వారిపై దాడి చేయడంతో పాటు ఇంట్లో ఆహార పదార్థాలను ఎత్తుకెళ్తున్నాయి. దీంతో ప్రజలు బయటకు రావాలంటే జంకుతున్నారు.

– బోగ బాలరాజు, జనగామ

చెట్లను తొలగించాలి



జనగామ అర్బన్: పట్టణంలోని ఖాళీ ప్లాట్లలో చెట్లను తొలగించాలి. దీనివలన పరిసరాలు శుభ్రంగా ఉండటంతో పాటు దోమలు, పందుల బెడద తప్పుతుంది. మునిసిపల్ అధికారులు సమావేశాలను ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలి.

– మహ్మద్ నురుద్దీన్, జనగామ

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

సెల్ టవర్ ఎక్కిన టీఆర్ఎస్ నాయకుడు

పార్టీ నుంచి సస్పెండ్ చేశారని మనస్తాపం

నెక్కొండ(నర్సంపేట): తనను పార్టీ నుంచి సస్పెండ్ చేయడంతో ఓ టీఆర్ఎస్ నాయకుడు సెల్ టవర్ ఎక్కిన సంఘటన నెక్కొండలో గురువారం జరిగింది. బాధితుడి కథనం ప్రకారం.. టీఆర్ఎస్ నాయకుడు బండి శివకుమార్ నెక్కొండలో న్యూఇయర్ వేడుకల్లో భాగంగా టీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి, రాష్ట్ర సివిల్ సప్లయ్ చైర్మన్ పెద్ది సుదర్శన్‌రెడ్డి ఫొటోతో ఫ్లెక్సీ ఏర్పాటు చేశాడు. అయితే అందులో నెక్కొండ ఎంపీపీ గటిక అజయ్‌కుమార్ ఫొటో పెట్టకపోవడంతో కావాలనే టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గుంటుక సోమయ్యపై ఒత్తిడి తీసుకువచ్చి తనను సస్పెండ్ చేయించారని శివకుమార్ చెప్పాడు. ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న వారికి పార్టీలో సముచిత స్థానం కల్పించడం లేదని ఆవేదన వ్యక్తం చేశాడు. గురువారం నెక్కొండ మండలంలోని పెద్దకొర్పోలు గ్రామంలో పల్లెప్రగతి కార్యక్రమానికి వచ్చిన పెద్ది సుదర్శన్‌రెడ్డి విషయం తెలుసుకుని సంఘటన స్థలానికి వెళ్లారు. జిల్లా కోఆప్షన్ సభ్యుడు షేక్ అబ్దుల్ నభిని టవర్‌పైకి పంపించి నచ్చచెప్పడంతో శివకుమార్‌ను టవర్ దిగాడు. పార్టీలో ప్రాధాన్యం కల్పిస్తామని సుదర్శన్‌రెడ్డి హామీ ఇవ్వడంతో గొడవ సర్దుమనిగింది.



సెల్ టవర్ ఎక్కిన బండి శివకుమార్

ఆగ్రోస్‌కు పూర్వ వైభవం తీసుకువస్తా

చైర్మన్ లింగంపల్లి కిషన్‌రావు



మాట్లాడుతున్న ఆగ్రోస్ చైర్మన్ కిషన్‌రావు

హన్మకొండ: ఆగ్రోస్‌కు పూర్వ వైభవం తీసుకువస్తానని ఆ సంస్థ చైర్మన్ లింగంపల్లి కిషన్‌రావు అన్నారు. గు రువారం హన్మకొండ సుబేదారిలోని కృషి భవన్‌లో ఆగ్రోస్ రైతు సేవా కేంద్ర మిత్రల రాష్ట్ర స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్రం లోని వివిధ జిల్లాల నుంచి ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ముందుగా ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాల నిర్వాహకుల నుంచి సలహాలు, సూచనలు స్వీకరించారు. అనంతరం లింగంపల్లి కిషన్‌రావు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ వ్యవసాయ రంగానికి ప్రాధాన్యం ఇస్తున్న క్రమంలో ఆగ్రోస్ సేవలు రైతులకు వినియోగపడేలా చర్యలు తీసుకుంటున్నారన్నారు. తాను చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించి న నాటి నుంచి ఆగ్రోస్ ద్వారా రైతులకు సేవలు అందించడంపై దృష్టి సారించా మన్నారు. ఆగ్రోస్‌ను బలోపేతం చేయడంతో పాటు రైతులకు వ్యవసాయ యంత్రాలను, ఆధునిక పనిముట్లను రైతులకు అందించేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నట్లు తెలిపా రు. ఆగ్రోస్ ఆర్థిక పరిపుష్టికి ఆగ్రోస్ కర్షక్ పెట్రోల్ బంక్‌లు ఏర్పాటు చేయాలని నిర్ణయించామన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 6 పెట్రోల్ బంక్‌లు మంజూరయ్యాయన్నారు. ఒకటి వరంగల్‌లోని ములుగు రోడ్డులో ప్రా ంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం సమీపంలో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని పాత 9 జిల్లాల కేంద్రాల్లో ఆగ్రోస్ ఎగ్జిబిషన్‌లు ఏర్పా టు చేయనున్నట్లు తెలిపారు. ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాల రాష్ట్ర ఇన్‌చార్జి విద్యాకుమారి మాట్లాడుతూ ఆగ్రోస్ కేంద్రాలద్వారా గతంలో ఎరువులతోపాటు క్రిమిసంహారక మందులు,వ్యవసాయ పనిముట్లు రైతులకు సరఫరా చేసే వారమన్నారు. మధ్యలో వీటిని నిలిపివేశారని, తిరిగి పునరుద్ధరించేందుకు ఆగ్రోస్ చైర్మన్ కిషన్‌రావు కృషి చేస్తున్నారన్నా రు. జిల్లా వ్యవసాయ అధికారి ఉషాదయాల్ మాట్లాడు తూ ఆగ్రోస్‌కు ప్రస్తుతం పథకాలు తగ్గాయన్నారు. వ్యవసాయ పట్టభద్రులు, వ్యవసాయ డిప్లొమా చేసిన వారికే ఎరువుల షాపు ఏర్పాటుకు లైసెన్స్ ఇవ్వాలనే నిబంధనను కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు. సమావేశంలో జిల్లా ఉద్యాన, పట్టుపరిశ్రమ అధికారి సునిత,ఆగ్రోస్ రైతు సేవా మిత్రల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వి.శ్రీరాంశర్మ పాల్గొన్నారు.

ఈసారైనా సజావుగా సాగేనా?

రేపు జెడ్పీ సర్వసభ్య సమావేశం

హన్మకొండ: జెడ్పీ పాలక మండలి, ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యంతో ప్రతీ సారి జెడ్పీ సర్వసభ్య సమావేశం వాయిదా పడుతూ వస్తోంది. దీంతో ప్రజా సమస్యలు చర్చకు రావడం లేదు. కోరం లేక, ఇతర కారణాలతో కొన్ని సమావేశాలు వాయిదా పడుతుండగా, జరిగిన సమావేశాలు మొక్కుబడిగా ముగుస్తున్నాయి. జెడ్పీలో నిర్వహించే ప్రతీ సర్వసభ్య సమావేశం వాయిదా పడుతుండటంతో ఈ నెల 6న జరగాల్సిన సర్వసభ్య సమావేశం సజావుగా సాగుతుందా.. లేదా? అనే సందేహం పలువురిలో వ్యక్తమవుతోంది. సమావేశానికి హాజరుకావాల్సిన డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి పాల్గొనకుంటే సమావేశం వాయిదా పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఏడాదికి 12 సర్వసభ్య సమావేశాలు జరుగాల్సి ఉండగా కేవలం మూడు సమావేశాలు మాత్రమే జరుగుతున్నాయి. కోరం లేకనే ఎక్కువ సమావేశాలు వాయిదా పడుతున్నాయి. అన్ని శాఖలపై చర్చించాల్సిన సర్వసభ్య సమావేశం మూడు, నాలుగు శాఖలకే పరిమితమవుతుంది. 34 అంశాలపై చర్చించాల్సి ఉండగా నాలుగైదు అంశాల పైనే చర్చ జరుగుతుంది. 2018 సంవత్సరంలో మొదటి సమావేశం ఈ నెల 6న నిర్వహించనున్నారు. ఈ సమావేశమైనా వాయిదా పడకుండా సజావుగా సాగుతుందో లేదో చూడాలి మరి.



జెడ్పీ కార్యాలయం

జిల్లాల తొలగింపులో నిజం లేదు

- 'పొన్నాల' జనగామకు ఒరగబెట్టింది ఏమీ లేదు
- ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి
- కలెక్టరేట్ నిర్మాణ పనుల పరిశీలన



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ముత్తిరెడ్డి

జనగామ:

కొత్త జిల్లాల తొలగింపులో వస్తున్న ప్రచారంలో నిజం లేదని జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని సూర్యాపేట రహదారిలో నూతనంగా నిర్మిస్తున్న కలెక్టరేట్ పనులను గురువారం ఆయన పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల దృష్టిని మరల్చేందుకే కొంతమంది జిల్లాలపై తప్పుడు ప్రకటనలు చేస్తున్నారన్నారు. తెలంగాణకు ల్యాండ్ మార్కుగా నిలిచే జనగామ అభివృద్ధిపై సీఎం కేసీఆర్ ప్రత్యేక దృష్టి సారించారన్నారు. అంతే కాకుండా రింగు రోడ్డు నిర్మాణం కోసం ప్రభుత్వం ఆదేశాలు జారీచేయడంతోపాటు ప్రత్యేక నిధులు మంజూరు చేసి, డిటేల్ సర్వే రిపోర్టు కూడా పూర్తి చేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మంత్రిగా పనిచేసిన పొన్నాల లక్ష్మయ్య ఈ ప్రాంతానికి ఒరగబెట్టిందేమి లేదన్నారు. కేవలం 1.5 టీఎంసీల సామర్థ్యంతో ఏడు ప్రాజెక్టులను నిర్మాణం చేసినట్లు గొప్పలు చెప్పుకోవడమే తప్ప, మరొకటి లేద న్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రాజెక్టుల రీడిజైన్ చేస్తూ ఏడాది పాటు గోదావరి జలాలను తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. పొన్నాల హయాంలో నిర్మాణం చేసిన దేవాదుల ప్రాజెక్టులో ప్రజాధనం దుర్వినియోగమైందని ఆరోపించారు. గోదావరి జలాలు నిరంతరం పైకి తీసుకునేలా తుపాకుల గూడెం వద్ద ఆనకట్టను నిర్మిస్తున్నట్లు స్పష్టం చేశారు. ప్రజల భాగస్వామ్యంతో నిర్మించుకున్న బతుకమ్మకుంట, మినీ స్టేడియం జనగామ ప్రత్యేకతను చాటుతాయన్నారు. మునిసిపల్ చైర్‌పర్సన్ గాడిపెల్లి ప్రేమలతారెడ్డి, వ్యవసాయ మార్కెట్ చైర్‌పర్సన్ బండ పద్మ, జెడ్పీటీసీ సభ్యురాలు బాల్దె విజయ, ఎంపీపీ యాదగిరిగౌడ్, పట్టణ, మండల అధ్యక్షులు బండ యాదగిరిరెడ్డి, మేకల కళింగరాజు, నాయకులు లింగయ్య, నర్సింహులు, జనార్దన్‌రెడ్డి, దామెర రవి, ఉల్లెంగుల కృష్ణ, ఏబేలు పాల్గొన్నారు.

విధుల్లో చేరిన సూపరింటెండెంట్



బాధ్యతలను స్వీకరిస్తున్న రఘు

జనగామ: జిల్లా కేంద్రంలోని ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్‌గా గైనకాల జిస్టు రఘు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుత సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న జగదీష్ ఆయనకు బాధ్యతలు అప్పగించారు. అనంతరం జగదీష్‌తో పాటు రఘును సత్కరించారు. కార్యక్రమంలో ఎంసీహెచ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్, ఏరియా ఆస్పత్రి ఆర్ఎంఓ సుగుణాకర్‌రాజు, డాక్టర్ చంద్రమౌళి పాల్గొన్నారు.

పురుగుల మందు తాగి మహిళ మృతి

తరిగొప్పుల: పురుగుల మందు తాగి మహిళ మృతి చెందిన సంఘటన మండలంలోని సోలిపూర్‌లో జరిగింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన మంజలి లక్ష్మి(45) తన భర భర్త చంద్రయ్య, మూడో కోడలు ఇద్దరు ఒకే సంవత్సరంలో మృతి చెందడంతో కొన్ని రోజుల నుంచి తీవ్ర మనస్థాపానికి గురైంది. బుధవారం ఉదయం ఇంట్లో ఎవరూలేని సమయంలో పురుగుల మందు తాగడంతో గమనించిన స్థానికులు హుటాహుటినా ఏరియా ఆసుపత్రికి తరలించారు. వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్యులు పరిస్థితి విషమింగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ బుధవారం సాయంత్రం 7 గంటల సమయంలో మృతి చెందిందన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి శవ పంచనామా నిర్వహించనున్నట్లు ఎస్సై రాజేష్ నాయక్ తెలిపారు.

నిరుద్యోగులను పట్టించుకోని టీఆర్ఎస్

లింగాలఘణపురం: టీఆర్ఎస్ అధికారంలోనికి వచ్చిన మూడేళ్లలో నిరుద్యోగ సమస్యను ఏనాడు పట్టించుకోలేదని దళితమోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బొక్క ప్రభాకర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో యువమోర్చా ఆధ్వర్యంలో ఒక రోజు నిరాహార దీక్షను మండల అధ్యక్షుడు పగిడిపల్లి వెంకటేశ్ అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ నీళ్లు, నియామకాలు అనే నినాదంతో తెలంగాణ సాధించుకుంటే ఇప్పటి ఏ ఒక్క ఉద్యోగం లేక నిరుద్యోగులు ఆందోళన చెందుతున్నారన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు కేవీఎల్ఎన్‌రెడ్డి మాట్లాడుతూ నేడు యూనివర్సిటీల్లో వందలాది మంది నిరుద్యోగులు ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్నారన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఆగయ్య, కిసాన్‌మోర్చా జిల్లా అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, మండల అధ్యక్షుడు రమేష్‌రెడ్డి, సీనియర్ నాయకులు భవానందరెడ్డి, ఉపేందర్, ఎల్లారెడ్డి, యాకన్న, యాకేశ్, జంపేష్ పాల్గొన్నారు.



దీక్షనుద్దేశించి మాట్లాడుతున్న ప్రభాకర్

సదరం క్యాంపులను నిర్వహించాలి



బ్రెయిలీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న కనకారెడ్డి

జనగామ అర్బన్: వికలాంగుల జీవితాలతో ముడిపడి ఉన్న సదరం క్యాంపులను ప్రతి నెలా నిర్వహించాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి బిట్ల గణేష్ అన్నారు. జిల్లా కేంద్రంలో లూయిస్ బ్రెయిలీ 209 జయంతి సందర్భంగా సూర్యాపేట విగ్రహ స్థలం వద్ద గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో 25 వేలకు పైగా వికలాంగులు ఉంటే కేవలం 11,250 మందికి మాత్రమే పెన్షన్లు పొందుతున్నారన్నారు. 14 వేల మంది సదరన్ క్యాంపులను హాజరైనా అర్హులైన వారిని గుర్తించి అధికారులు ఇప్పటి వరకు సర్టిఫికెట్లు జారీ చేయలేదన్నారు. సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి మాట్లాడుతూ వికలాంగుల సమస్యలను నమోదు చేయడానికి కలెక్టరేట్‌లో ప్రత్యేక డెస్కులను ఏర్పాటు చేయాలని కోరారు. అనంతరం బ్రెయిలీ లూయిస్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు పాముకుంట్ల చందు ఉప్పరి వేణు, బి.మైసమ్మ, బి.శ్రీదేవి, జి.నర్సిరెడ్డి, జి.రూబెన్, చక్రపాణి, రమాదేవి, సోమలక్ష్మి, లక్ష్మి, మధు, సోమయ్య, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ బదిలీని రద్దు చేయాలి

- టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గట్టు ప్రసాద్ బాబు
- కలెక్టరేట్ ఎదుట ఆందోళన



కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేస్తున్న ప్రసాద్‌బాబు, నాయకులు

జనగామ: జిల్లా కలెక్టర్ బదిలీని వెంటనే రద్దు చేయాలని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గట్టు ప్రసాద్‌బాబు డిమాండ్ చేశారు. కలెక్టర్ల బదిలీని నిరసిస్తూ పట్టణ అధ్యక్షుడు కొత్తపల్లి సమ్మయ్య ఆధ్వర్యంలో గురువారం కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కలెక్టర్ వ్యవస్థను నిర్వీర్యం చేసేందుకు కుట్రలు పన్నుతున్నారన్నారు. జిల్లాలో పది రిజర్వాయర్ల నిర్మాణం కోసం భూ సేకరణ సమస్యగా మారిందన్నారు. ఎంసీహెచ్‌లో సేవలు ప్రారంభించక పోవడం సిగ్గు చేటన్నారు. ఎమ్మెల్యేలపై వస్తున్న అవినీతి, అక్రమాలపై విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టరేట్ ఏఓ విశ్వప్రసాద్‌కు మెమోరాండం అందజేశారు. నాయకులు భైరుబాబు, బిట్ల శంకర్, మిద్దెపాక స్టాలిన్, కేమిడి చంద్రశేఖర్, ఎండి చోటే మియా, నర్ర నవీన్, రమేష్, నర్సింహ్మా, రాములు నాయక్, చంద్రయ్య ఉన్నారు.

నేడు కలెక్టర్‌కు సన్మానం

జనగామ: జిల్లా మొదటి కలెక్టర్ శ్రీదేవసేనకు ప్రజల పక్షాన శుక్రవారం ఘనంగా సత్కరించి, వీడ్కోలు పలుకుతామని జేఏసీ చైర్మన్ ఆరుట్ల దశమంతరెడ్డి అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ జిల్లాలో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు ఊపిరి పోసిన కలెక్టర్, అనతి కాలంలోనే అందరి అభిమానాన్ని చూరగొందన్నారు. జూబ్లీ గార్డెన్‌లో మధ్యాహ్నం 1.30 గంటలకు జేఏసీ, ఐఎంఏ, న్యాయవాదులు, రాజకీయ పార్టీలు, అన్ని వర్గాల ప్రజల భాగస్వామ్యంతో శ్రీ దేవసేనను సన్మానించనున్నట్లు వివరించారు.

రైల్వే మంత్రిని కలిసిన ఎంపీ 'బూర'



మంత్రి పీయూష్ గోయల్‌కు వినతిపత్రం ఇస్తున్న ఎంపీ

జనగామ అర్బన్: కేంద్ర రైల్వేశాఖ మంత్రి పీయూష్ గోయల్‌ను భువనగిరి ఎంపీ బూర నర్సయ్యగౌడ్ గురువారం ఢిల్లీలో కలిశారు. జనగామ ప్రజలకు రైలుమార్గం ద్వారా మెరుగైన రవాణా సౌకర్యం కల్పించేందుకు జిల్లా కేంద్రంలో శాతవాహన, చార్మినార్, షిర్డి ఎక్స్‌ప్రెస్ రైళ్లను నిలిపేవిధంగా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన మంత్రికి వినతిప్రతం అందజేశారు. జనగామ జిల్లా కేంద్రం నుంచి ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగులు, వ్యాపారులు, వర్తక, వాణిజ్య, విద్యార్థులు నిత్యం హైదరాబాద్, వరంగల్ నగరానికి వెళ్లి వస్తున్నందున వారికోసం ఆయా రైళ్లకు హాల్టింగ్ ఇవ్వాలని కోరారు. ఈ విషయంలో రైల్వేమంత్రి పియూష్ గోయల్ సానుకూలంగా స్పందించారని ఎంపీ పేర్కొన్నారు.

జాతీయ రహదారికి మరమ్మతు


జాతీయ రహదారిపై మరమ్మతు పనులు చేస్తున్న దృశ్యం

- ఆత్మకూరు నుంచి చల్వాయి వరకు పనులు
- రోలింగ్ చేయకుండా తూతూ మంత్రంగా బీటీ

ములుగు: మేడారం మహాజాతర ఈనెల 31వ తేదీ నుంచి ప్రారంభంకానున్నందున జాతీయ రహదారి 163పై సంబంధిత అధికారులు మరమ్మతు పనులు చేపడుతున్నారు. వరంగల్ రూరల్ జిల్లాలోని ఆత్మకూరు నుంచి గోవిందరావుపేట మండలం చల్వాయి వరకు సుమారు 40 కిలో మీటర్ల పరిధి మేర ఏర్పడిన గుంతల్లో బీటీ వేసి పూడ్చుతున్నారు. దీంతో పాటు నాణ్యత దెబ్బతిన్న ప్రాంతాల్లోనూ పై పూతగా బీటీ వేస్తున్నారు. ఇంతకు ముందే చల్వాయి నుంచి పస్రా వరకు మరమ్మతు చేశారు. గత ఐదు రోజులు పనులు జరుగుతున్నాయి.

తూతూ మంత్రంగా..

వివిధ ప్రాంతాల నుంచి భారీగా తరలివచ్చే భక్తులకు అనుగుణంగా సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నామని అధికారులు చెప్పుకుంటున్నారు. అయితే వేలాది వచ్చే వాహనాల రాకపోకలను తట్టుకోవడానికి వీలుగా గుంతలను తవ్వి బీటీ నింపాల్సిన కాంట్రాక్టర్ అవేమీ పాటించకుండా రోడ్డుపై పూతగా బీటీని పరుస్తూ తూతూ మంత్రంగా పనులు చేపడుతున్నాడని ఆరోపణలు వినవస్తున్నాయి. పైగా వేస్తున్న బీటీపై రోలింగ్ చేయకుండా కేవలం దిమ్మెలతో అంటీముట్టనట్లు సరిచేస్తున్నారు.

10 లోగా పూర్తిచేయాలి


మేడారం మ్యూజియంపై డీడీ, అసిస్టెంట్ డైరెక్టర్లతో మాట్లాడుతున్న ఐటీడీఏ పీఓ చక్రధర్‌రావు

- ఐటీడీఏ పీఓ చక్రధర్‌రావు
- గిరిజన మ్యూజియంపై అధికారులతో సమావేశం

ఏటూరునాగారం: గిరిజన సంస్కృతి, సంప్రదాయాలను ఒకేచోట నిలిపే గిరిజన మ్యూజియం పనులు ఈనెల 10లోగా పూర్తి చేయాలని ఐటీడీఏ పీఓ చక్రధర్‌రావు ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. మండల కేంద్రం లోని ఐటీడీఏ పీఓ చాంబర్‌లో గురువారం గిరిజన మ్యూ జియం డిప్యూటీ డైరెక్టర్ డి. సత్యనారాయణ, అసిస్టెంట్ డైరెక్టర్లు రామకృష్ణ, శంకర్, మేడారం ట్రస్టు బోర్డు చైర్మన్ కాక లింగయ్య, పూజారుల సంఘం అధ్యక్షుడు జగ్గారావుతో పీఓ సమావేశమయ్యారు. మేడారం జాతర లోపు మ్యూజియాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలన్నారు. గిరిజన మ్యూజియం పైన కోయకులస్తులు నృత్యాల సమయంలో తలపై ఉపయోగించే కొమ్ములను సుమారు 12 ఫీట్ల ఎత్తులో అమర్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మ్యూజియంకు రంగును గిరిజనులు ఎక్కువగా ఇళ్లకు ఉపయోగించే పుట్టమన్ను కలర్, పేడ కలర్‌ను వేయాలన్నారు. చినుకుల ముగ్గులను మహిళలతోనే వేయించాలని సూచించారు. శ్రీ సమ్మక్క-సారలమ్మ గిరిజన మ్యూజియం అనే పేరును స్టీల్‌తో తయారు చేయించి బోర్డును అమర్చాలన్నారు. గోడకు అమర్చే షోకేజ్‌లు 20, ఫ్లోరింగ్‌పై అమర్చే బీరువాలు 17 తయారు చేసేందుకు ప్రత్యేక కార్పెంటర్‌ను పిలిపించి కొలతను తీయించినట్లు డీడీ సత్యనారాయణ పీఓకు వెల్లడించారు. మ్యూజియంలో అమర్చే వస్తువులను సేకరించేందుకు పూర్తిస్థాయిలో నిమగ్నమై ఉండాలని పీఓ అన్నారు. లఘు చిత్రాల నమూనాలను హైదరాబాద్ నుంచి తెప్పించి వాటిని పరిశీలించిన తర్వాత ఎంపిక చేయడం జరుగుతుందని పీఓ అన్నారు. సేకరించిన వస్తువులను జాగ్రత్తగా భద్రపరచాలని ఆదేశించారు. పెసా జిల్లా కన్వీనర్ కొమురం ప్రభాకర్, ఆర్‌ఓఎఫ్‌ఆర్ ప్రభాకర్, ఫొటోగ్రాఫర్ రాజేష్ పాల్గొన్నారు.

ఇసుక బస్తాల కట్టల పనులు షురూ

ఎస్ఎస్‌తాడ్వాయి: జంపన్నవాగులో ఇసుక కట్టల ఏర్పాట్ల పనులను ప్రారంభించారు. ఇరిగేషన్‌శాఖ ఆధ్వర్యంలో జంపన్నవాగులో నీటి లభ్యత కో సం నాలుగు చోట్ల శాశ్వత చెక్ డ్యాం నిర్మాణాల కోసం నిధులు కేటాయించా రు. కాని ఆ పనులు జాతర వరకు పూర్తయ్యే పరిస్థితి లేదనే ఉద్దేశంతోనే ఆ శాఖ అధికారులు తాత్కాలిక ఇసుక బస్తాల అడ్డుకట్టల ఏర్పాటు కోసం ప్రతిపాదనలు పంపారు.అందుకు స్పందించిన ప్రభుత్వం రూ కోటిపైగా నిధులు మంజూరు చేసింది. వాగులో మునిగి స్నానమాచరించే భక్తులకు నీటి లభ్యం కోసం జంపన్నవాగులో 12 చోట్ల ఇసుక బస్తాల అడ్డు కట్టలు ఏర్పాటు చేస్తున్నారు. నీటి నిల్వ తోపాటు ఇసుక బస్తాలపై నుంచి నీళ్లు సమాంతరంగా వెళ్లనున్నాయి.


జంపన్నవాగులో ఇసుక బస్తాలు వేస్తున్న కూలీలు

జాతరలో జేబుదొంగలు..!


బాధితుడు వీరభద్రం

ఎస్ఎస్‌తాడ్వాయి: మేడారంలో జేబు దొంగల బెడద మొదలైంది. జాతరకు ముందుగానే మేడారంలో జేబు దొంగలు ప్రవేశించారు. ఇప్పటికే నాలుగైదుసార్లు భక్తుల జేబులను కొట్టేసిన దొంగలను పోలీసులు పట్టుకున్నారు. తాజాగా గురువారం ఓ భక్తుడి జేబులోని డబ్బులను కొట్టేసిన బాలికను భక్తులు పట్టుకున్నారు. అంతేగాకు ం డా ఖమ్మం జిల్లాకు చెందిన వీరభద్రం కుటుంబ సమేతంగా మేడారం వచ్చారు. సమ్మక్క గద్దె వద్ద మొక్కులు చెల్లిస్తున్న క్రమంలో ఆయన ప్యాంట్ జేబులోని డబ్బులను కొట్టేశారు. తన జేబులో రెండు వేల నోట్లు రూ. 40 వేలకు పైగా ఉన్నాయని సమ్మక్క గద్దె వద్ద భక్తుల రద్దీ ఎక్కువగా ఉండడంతో దొంగలు తన డబ్బులు దొంగిలించారని ఆవేదన వ్యక్తం చేశాడు. సీసీ కెమెరాల ద్వా రా దొంగలను కనుక్కొనేందుకు ఎండోమెంట్ కార్యాలయంలోని సీసీ పుటేజీలను బాధిత భక్తులు పరిశీలించారు. ఈ విషయంపై భక్తులు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. పోలీసులు దృష్టి సారించాల్సి ఉంది.



తరలివచ్చి.. మొక్కులు తీర్చి..

ఎస్ఎస్‌తాడ్వాయి: మేడారం సమ్మక్క-సారలమ్మ జాతర సమయం దగ్గర పడుతున్న కొద్దీ భక్తుల రాక ఊపందుకుంది. వనదేవతలను దర్శించుకునేందుకు గురువారం వివిధ ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు తరలివచ్చారు. తల్లుల గద్దెల వద్ద పసుపు, కుంకుమ, ఎత్తు బెల్లం, కొబ్బరికాయలు, ఒడిబియ్యం, కానుకలు, తలనీలాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం చెట్ల కింద వంటావార్పుతో మేడారం పరిసరాలు సందడిగా మారాయి.


యాటతో మొక్కుతున్న భక్తులు


తల్లులకు ఎత్తు బంగారం సమర్పించేందుకు వెళ్తున్న భక్తులు


కల్యాణకట్ట వద్ద తలనీలాలు సమర్పించుకుంటున్న భక్తులు


నృత్యం చేస్తున్న భక్తులు




బొమ్మలు, లడ్డు ప్రసాదాన్ని కొనుగోలు చేస్తున్న భక్తులు

మరుగున పడ్డ మరుగుదొడ్ల పనులు

మేడారంలో మరుగుదొడ్ల నిర్మాణం పనులు నత్తనడకన సాగుతున్నాయి. జాతరకు వచ్చే భక్తు ల సౌకర్యార్థం 4వేల సెమీ పర్మనెంట్ , 1350 తాత్కాలిక, 60 పర్మనెంట్, 60 వీఐపీ టాయిలెట్లు జాతర జరిగే పరిసర ప్రాంతాల్లో నిర్మించాల్సి ఉంది. ఇప్పటివరకు వందల సంఖ్యలో కూడా మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి కాలేదు. జాతర కోసం ఆధునిక మొబైల్ టాయిలెట్లను తెప్పించినా వాటిని వీఐపీ భక్తులకే అని పక్కన పెట్టారు. బేస్‌మెంట్ లెవల్ లోనే మరుగుదొడ్ల నిర్మాణాలు ఉన్నాయి.

మరుగుదొడ్ల కోసం కడుతున్న బేస్‌మెంట్లు



నిర్మాణంలో ఉన్న వాటర్ ట్యాంకు



గోదావరి జలాలు అందేనా?

మిషన్ భగీరథ పథకం కింద జాతర భక్తులకు గోదావరి జలాలను అందించేందుకు మేడారంలో వాటర్ ట్యాంకు నిర్మిస్తున్నారు. ట్యాంకు ద్వారా జాతరలోని నల్లాలకు పైపులైన్ కనెక్షన్ పనులు చేయాల్సి ఉంది. నిర్మాణ పనులను బట్టి చూస్తే జాతర వరకు కూడా పూర్తయ్యేది అనుమానంగా ఉంది. జాతరలో 50శాతం మేరకేనా గోదావరి జలాలను భక్తులు అందిస్తామని చెబుతున్న అధికారులు ఆ దిశగా పనులు వేగవంతం చేయడంలో అశ్రద్ధ చూపుతున్నారు.

మహాజాతర.. పనులు పాతర

సమీపిస్తున్న మేడారం జాతర

- నేటికీ పూర్తికాని అభివృద్ధి పనులు
- పదిరోజులే డెడ్‌లైన్
- జాడలేని తాగునీటి పైపులైన్
- నత్తనడకన మరుగుదొడ్ల నిర్మాణం
- జాతర భక్తులకు 'మిషన్ భగీరథ' నీళ్లు అనుమానమే
- వైద్య సేవలు అంతంతమాత్రమే..

మేడారం జాతర సమీపిస్తున్నా అధికారుల అలసత్వం, పాలకుల పట్టించుకోని తనంతో భక్తులకు ఇక్కట్లు తప్పేటట్లు లేవు. ఎప్పటిపనులు అప్పడే చేయడం అలవాటు చేసుకున్న అధికారులు ఈ సారి జాతరకు కూడా పది రోజుల ముందు హడావుడి చేసి చేతులు దులుపుకునేలా ఉన్నారు. కొత్త రాష్ట్రం, కొత్త జిల్లా ఏర్పడినా జాతర లో శాశ్వత పనుల ఊసే లేదు. తాత్కాలిక పనులు చేయడం తోనే అధిక లాభాలున్నాయని పాలకులు, అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు

-ఎస్ఎస్ తాడ్వాయి

మేడారం సమ్మక్క సారలమ్మ జాతర మహాజాతర సమయం ఇంకా 25 రోజులే ఉంది. జాతర సమీపిస్తున్న తరుణంలో భక్తుల భక్తుల తాకిడి మేడారానికి రోజురోజుకు పెరుగుతూనే ఉంది. కానీ.. జాతర అభివృద్ధి పనులు నత్తేనయం అన్నట్లుగా సాగుతున్నాయి. ఈనెల 15కల్లా పనులన్నింటినీ పూర్తి చేయాలని విధించిన డెడ్‌లైన్ పట్టుమని పది రోజుల కూడా లేదు. ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న మరుగుదొడ్ల నిర్మాణం పనుల్లో వేగం పుంజుకోవడం లేదు. కొత్త తాగునీటి పైపులైన్ నిర్మా ణం పనులు సైతం ప్రారంభించలేదు. డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి హైదరాబాద్‌లో జాతర అభివృద్ధి పనులపై కొద్ది రోజుల క్రింత నిర్వహించిన సమీక్ష సమావేశంలో కూడా జనవరి 15కల్లా పనులు పూర్తి చేయాలని ఆదేశించినా పూర్తయ్యేది అనుమానంగా ఉంది. అధికారుల తీరును పరిశీలిస్తే జాతర నాటికి కూడా పనులు సాగేలా కనిపిస్తున్నాయి.

ఆలయానికి రంగులు ఎప్పడు..?



దేవాదాయశాఖ ఆధ్వర్యంలో రూ. 2.60 కోట్ల రంగుల పనులు జరుగుతున్నాయి. వీటితో కల్యాణ కట్టల నిర్మాణం, క్యూలైన్లకు మరమ్మతు, సమ్మక్క సారలమ్మ గద్దెల ప్రాంగణంలో పెయింటింగ్, లైటింగ్ తదితర ఏర్పాటు చేయాల్సి ఉంది. ఈ పనులు నామినేషన్ పద్ధతిలో ఇవ్వాలంటూ ఆదివాసీలు, టెండర్లు నిర్వహిస్తామంటూ దేవాదాయశాఖ అధికారులు తెలుపడంతో పనులు ఆగిపోయాయి. ఇటీవల కొలిక్కి వచ్చినప్పటికీ రంగుల పనులు మాత్రం ప్రారంభం కాలేదు. తడుకలు వేయడంతో క్యూలైన్ల బారికేడ్లకు వేసిన రంగులు ఆరక భక్తుల చేతులకు అంటే అవకాశాలున్నాయి.

తాగునీటి పైపులైన్ పనులు



జాడలేని తాగునీటి పైపులైన్ పనులు

జాతరలో భక్తులకు తాగునీటి సౌకర్యం చాలా ప్రధానమైనది. తాగునీటి కోసం కాంట్రాక్టర్లు బోరుబావుల్లో మోటార్లు బిగించడం, జాతర పరిసరాల్లో బ్యాటరీ ఆఫ్ ట్యాప్స్ నల్లాలను ఏర్పాటు చేస్తున్నారు. బోరుమోటార్ల ద్వారా నల్లాలకు తాగునీటి సరఫరా చేయాలి. కొత్త పైపులైన్ నిర్మాణం పనుల కోసం అధికారులు హైదరాబాద్‌లో వారు చెప్పిన పైపుల కంపెనీలోనే పైపులకు కాంట్రాక్టర్లు ఆర్డర్ చేశారు. సంబంధిత అధి కారులు అక్కడికి వెళ్లి పైపులను పరిశీలించి వారి ఒకే అంటే కాంట్రాక్టర్లు తీసుకురావాలనే నిబంధనలు ఉన్నాయి. పైపులకు కాంట్రాక్టర్లకు ఆర్డర్ చేసి రోజులు గడుస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. దీంతో పైపులైన్ నిర్మాణం పనులు ప్రారంభానికి నోచుకోవడం లేదు.

వైద్య సేవలు అంతంతమాత్రమే..



జాతరకు నెలరోజుల ముందు నుంచే దేవతలను దర్శించుకునేందుకు మేడారానికి భక్తులు వేల సంఖ్యలో వచ్చిపోతున్నారు. కల్యాణ మండపం ఫస్ట్ ఫ్లోర్ భవన నిర్మాణం పనులు పూర్తి కాకపోవడంతో వైద్యశాలను నేటికి ఏర్పాటు చేయలేదు. దీంతో భక్తులు వైద్య సేవల కోసం ఆస్పత్రి లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు.మూడు రోజుల క్రితం మేడారంలోని సబ్‌సెంటర్‌లో వైద్యశాల సేవలు ప్రారంభించినప్పటికీ గద్దెలకు కిలోమీటర్ల దూరం ఉండడంతో భక్తులకు సేవలకు ఏమాత్రం వినియోగంలోకి రావడం లేదు. భక్తుల సౌకర్యార్థం వైద్య సేవలు అందుబాటులో ఉంచాల్సి ఉంది.

క్యూలైన్లలోనే సాగుతున్న ఆర్టీసీ పనులు



దేశం నలుమూలల నుంచి జాతరకు రికార్డు స్థాయిలో 4,000 బస్సులు నడిపించాలని ఆర్టీసీ లక్ష్యంగా పెట్టుకుంది. ఏర్పాట్లు మాత్రం కాస్త నెమ్మదిగా సాగుతున్నాయి. ఆర్టీసీ సిబ్బంది కోసం తడుకలతో తాత్కాలిక గదులు ఏర్పాటు చేశారు. క్యూలైన్ల పనులు మాత్రం ఇంకా సాగదీస్తున్నారు. టికెట్ బుకింగ్ కౌంటర్ల గదుల ఏర్పాట్లు పనులు చేపట్టలేదు. పనులు ఊపందుకోలేదు.

'ఐనవోలు' ఏర్పాట్లు పూర్తి చేయాలి



ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఏసీ సునీత

ఐనవోలు(వర్ధన్నపేట):ఐనవోలు శ్రీమల్లికార్జునస్వామి జాతర బ్రహ్మోత్సవాలు దగ్గర పడుతున్నందున ఏర్పాట్లను పూర్తి స్థాయిలో త్వరితగతిన పూర్తి చేయాలని దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సునీత అన్నారు. మండల కేంద్రంలోని ఐనవోలు మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను గురువారం ఆమె పరిశీలించారు. స్నానాల కోసం కల్యాణకట్ట వద్ద ఏర్పాటు చేసిన అధునాతన షవర్లు, దుస్తులు మార్చుకునే గది, క్యూ ఏర్పాటు, టికెట్ కౌంటర్లు, నూతనంగా ఉత్తర, దక్షిణ దిశల్లో ఏర్పాటు చేసిన ఫుట్ ఓవర్ బ్రిడ్జిలను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఎంపీపీ మార్నేని రవీందర్‌రావు మాట్లాడుతూ అధికారులు, ప్రజాప్రతినిధులు పాలక వర్గం బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని విజయవంతమయ్యే విధంగా చూడాలని కోరారు. వీరి వెంట ఆలయ చైర్మన్ గజ్జెల్లి శ్రీరాములు, ఈఓ సదానందం, సర్పంచ్ పల్లకొండ సురేష్, ఎంపీటీసీ బోళ్లపెల్లి మధు, దర్మకర్తలు తక్కళ్లపెల్లి చందర్‌రావు, యాకూబ్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

కొత్తకొండ జాతరకు స్పెషల్ బస్సులు

హుజూరాబాద్ డీఎం ధరంసింగ్



డీఎం ధరంసింగ్

భీమదేవరపల్లి(హుస్నాబాద్): భీమదేవరపల్లి మండలం కొత్తకొండ వీరభద్ర స్వామి జాతర నేపథ్యంలో మూడు రోజుల పాటు 250 ప్రత్యేక ఆర్టీసీ బస్సు ట్రిప్పులను నడపనున్నట్లు కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ డీఎం ధరంసింగ్ వెల్లడించారు. మండలంలోని కొత్తకొండ వీరభద్రస్వామిని గురువారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులకు పలు వివరాలు తెలిపారు. జాతరలో ప్రధాన ఘ ట్టాలైన 14, 15, 16 తేదీల్లో హుజూరాబాద్ నుంచి వయా మాణిక్యాపూర్, గోపాల్‌పూర్, జీల్గుల మీదుగా 250 బస్ ట్రిప్పులను నడపనున్నట్లు తెలిపారు. హుజూరాబాద్ నుంచి కొత్తకొండకు పెద్దలకు రూ. 42, చిన్నలకు రూ. 21 టిక్కెట్ ధర నిర్ణయించామన్నారు. మూడు రోజుల పాటు కొత్తకొండ, హుజూ రాబాద్ నుంచి ప్రతి అరగంటకోమారు ఆర్టీసీ బస్సులను నడపనున్నట్లు వివరించారు. ఇందులో ఈఓ హరిప్రకాశ్‌రావు, టీఎంయూ అధ్యక్షులు పీఎ ల్.రావు, జనరల్ సెక్రటరీ ఉపేందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పుల భద్రయ్య ఉన్నారు.

మిర్చి కార్మికుల ధర్నా

- బస్తాకు రూ.8 చెల్లించాలని డిమాండ్
- లేకుంటే మునీం, దానం, భిక్ష ఇవ్వాలని ఆందోళన
- ఆగ్రహం వ్యక్తం చేసిన మార్కెట్ చైర్మన్, కార్యదర్శి

వరంగల్ సిటీ:

వరంగల్ వ్యవసాయ మార్కెట్లో గురువారం మిర్చి యార్డులో పనిచేసే కటింగ్, మార్కింగ్ కార్మికులు విచిత్ర ఆందోళనను నిర్వహించారు. కొద్ది రోజుల్లోనే మిర్చి సీజన్ ప్రారంభం కానున్న నేపథ్యంలో తాము రైతుల వద్ద నుంచి మునీం, దానం, భిక్ష పేరుతో మిర్చి తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ విధానాన్ని నిలిపివేయద్దని నినాదాలు చేస్తూ మిర్చి యార్డు ఎదుట ఆందోళన చేశారు. దోచుకోనిస్తే పనిచేస్తాం..లేదంటే మాకు కూలి గిట్టదంటూ మాట్లాడుతుండడంతో మార్కెట్ చైర్మన్ కొంపెల్లి ధర్మరాజు, కార్యదర్శి నిర్మల ఆందోళన వద్దకు చేరుకోని వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఛాంబర్‌కు వచ్చి మాట్లాడాలని అనవసరంగా ఆందోళన చేయవద్దని వారికి సూచించారు. దీంతో కార్మిక నాయకుడు మహేష్ ఆధ్వర్యంలో కొందరు కార్యాలయానికి చేరుకొని చైర్మన్, కార్యదర్శులతో మాట్లాడారు. ప్రస్తుతం బస్తాకు రూ.8 చెల్లించడం జరుగుతుందన్నారు. అగ్రిమెంట్ సమయం కాగానే గిట్టుబాటు కాకుంటే ఛాంబర్, రైతు సంఘం నాయకులు, అధికారులతో కలిసి జాయింట్ కలెక్టర్ సమక్షంలో కూలి రేట్లు పెంచడం జరుగుతుందని చైర్మన్, కార్యదర్శులు చెప్పారు. అప్పటి వరకు ఓపిక పట్టాలే తప్పా, ఇటువంటి అక్కరకు రాని దందాకు అనుమతి ఇవ్వాలని ఆందోళన చేయడం సరికాదని మందలించారు. ఇందుకు కార్మిక నాయకులు తమకు బస్తాకు రూ.4.80నే ఇస్తున్నారని, రూ.8 ఇవ్వడం లేదని, పైగా మిర్చి సీజన్లో అర్ధరాత్రి వరకు పని చేయడం జరుగుతుందని, ఇతర మార్కెట్లలో ఉన్న కూలి రేట్ల మాదిరిగా ధరలు పెంచాలని పేర్కొన్నారు. ఇందుకు చైర్మన్,కార్యదర్శిలు మాట్లాడుతూ బైలా నిబంధనల ఒప్పందం ప్రకారం డబ్బులు చెల్లించడం జరుగుతుందని వివరించారు. డబ్బులు ఎక్కడికి వెళ్తున్నాయో మీ అడ్తిదారులను, కార్మిక మేస్త్రీలను నిలదీయాలని, ఒప్పందానికి సంబంధించిన ధరల పట్టికను వారికి అందచేశారు.



మిర్చి యార్డు ఎదుట ఆందోళన చేస్తున్న కార్మికులు

చైర్మన్‌తో మాట్లాడడానికి వచ్చిన కార్మిక పెద్దలు


కొందరి ఉన్నతాధికారుల పాత్ర

కటింగ్, మార్కింగ్ కార్మికులు ఏ మాత్రం నిజాయితీలేని, పద్ధతి కానీ అడ్డగోలు దోపిడీకి అనుమతి ఇవ్వాలని ఆందోళన చేపట్టడంలో మార్కెట్‌కు సంబంధించిన ఓ ముగ్గురి ముఖ్య అధికారుల పాత్ర ఉన్నట్లు ఉద్యోగులు, కార్మిక నాయకుల మాటలను బట్టి తెలుస్తోంది. అంతే కాకుండా చైర్మన్, కార్యదర్శులను వారు హెచ్చరిస్తూ మార్కెట్లో ఎప్పటి నుంచో జరుగుతున్న ఈ దందాను అరికడితే మార్కెట్ నడవదని చైర్మన్, కార్యదర్శులు చెప్పారు. ఏది ఏమైనా అడుక్కోవడం పేరుతో అన్యాయంగా రైతుల పంట సరుకులను దోచుకోవడానికి అడ్డుకట్ట వేస్తే, ఇన్ని అడ్డంకులు ఎదురు కావడం విశేషం.

దూరవిద్య డిగ్రీ అర్హత పరీక్ష నోటిఫికేషన్

కేయూ క్యాంపస్: కేయూ పరిధిలో దూరవిద్యా కేంద్రం నిర్వహిస్తున్న డిగ్రీ బీఏ, బీకాం, బీబీఎం, బీఎస్సీ కోర్సుల్లో ప్రవేశాలకు ఈనెల 4 నుంచి ప్రవేశ అర్హత పరీక్షకు నోటిఫికేషన్ జారీ చేసింది. దరఖాస్తు ఫారాలను దూరవిద్య స్టడీ సెంటర్లలో లభిస్తాయని కేంద్రం డైరెక్టర్ ప్రొఫెసర్ సీహెచ్.దినేష్‌కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 22 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు చెప్పారు. 28 వరకు అర్హత పరీక్ష ఉంటుందన్నారు.

ఏఐఎస్ఎఫ్ జాతీయ సమావేశాలు

- 6, 7వ తేదీల్లో కేయూలో నిర్వహణ
- విద్యారంగ సమస్యలపై చర్చ

కేయూ ముచ్చట్లు

కేయూ క్యాంపస్: అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) జాతీయ సమితి సమావేశాలు ఈనెల 6,7 తేదీల్లో కేయూలో నిర్వహించనున్నారు. సమావేశాలు దేశవ్యాప్తంగా 29 రాష్ట్రాల నుంచి జాతీయ సమితి సభ్యులు హాజరుకానున్నారు. దేశంలోని ప్రధాన విశ్వవిద్యాలయలైన ఢిల్లీ, జవహర్‌లాల్, జామియా మిల్లియా ఇస్తామియా, పాండిచ్చేరి, కేరళ, కొచ్చిన్, ముంబాయి, ఐఐటీ ఖరగ్‌పూర్, ఢిల్లీ నిట్ లాంటి ప్రముఖ యూనివర్సిటీల నుంచి ఎన్నికైన విద్యార్థి నాయకులు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. 6న ఉదయం 11 గంటలకు కేయూలోని ఫిజిక్స్ విభాగం సెమినార్ హాల్‌లో ప్రారంభమయ్యే సమావేశాలకు వరంగల్‌కు చెందిన ఏఐఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షుడు వలీఉల్లాఖాద్రి అధ్యక్షతవహిస్తారు. సమావేశంలో జాతీయ ప్రధాన కార్యదర్శి విశ్వజీత్‌కుమార్, కేరళ మాజీ హోంశాఖ మంత్రి, మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి బినయ్ విశ్వవ్ ,ఏఐఎస్ఎఫ్ జాతీయ మాజీ అధ్యక్షుడు వరంగల్ జిల్లాకు చెందిన తక్కళ్లపెల్లి శ్రీనివాస్ రావు ప్రసంగిస్తారు.

తొలిసారిగా జాతీయ సమితి సమావేశాలు

ఏఐఎస్ఎఫ్ 1936 అగస్టు 12 ఉత్తరప్రదేశ్ లోలోని లక్నోలోని గంగా ప్రసాద్ మెమోరియల్ హాల్‌లో దేశమొదటి ప్రధాని పండిట్ జవహర్‌లాల్‌నెహ్రూ అధ్యక్షతన జరిగింది. అలాగే జిన్నా, మౌలానా ఆజాద్, సరోజినీ నాయుడు, సీవి రామన్ సమక్షంలో ప్రేమ్‌నారాయణ, భార్గవ్ ప్రధాన కార్యదర్శిగా ఏఐఎస్ఎఫ్ స్థాపించబడింది. ఏఐఎస్ఎఫ్ స్థాపించబడిన నాటి నుంచి వివిధ ప్రాంతాల్లో జరిగిన జాతీయ స్థాయి సమావేశాలు వరంగల్‌లో తొలిసారి కావడం గమనార్హం.

విద్యారంగ సమస్యలపై చర్చించబోతున్నాం: వలీఉల్లాఖాద్రి


సయ్యద్ వలీఉల్లాఖాద్రి

కేయూలో రెండు రోజుల పాటు నిర్వహించబోయే ఏఐఎస్ఎఫ్ జాతీయ సమితి సమావేశాల్లో విద్యారంగ సమస్యలపై సామాజిక సమస్యలపై చర్చించనున్నట్లు వల్లీఉల్లాఖాద్రి చెప్పారు. దేశంలో మోడీ సర్కార్ అవలంభిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలు తదితర అంశాలపై సమావేశాల్లో చర్చించడం జరుగుతుందని తెలిపారు.

కొనసాగుతున్న రైల్వే టోర్నమెంట్స్

కాజీపేట రూరల్: కాజీపేట రైల్వే జనరల్ ఇనిస్టిట్యూట్‌లో ఆల్ ఇండియా రైల్వే ఇంటర్ ఇనిస్టిట్యూట్ ఇన్విటేషన్ టోర్నమెంట్స్ డీఆర్ఎం ట్రోఫీలో గురువారం రాత్రి రైల్వే కార్మికులైన మహారాష్ట్ర, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, ముంబాయి, చెన్నై రాష్ట్రాలకు చెందిన క్రీడాకారులు స్నూకర్స్, క్యారమ్స్ సింగిల్స్ ఆడారు. క్యారమ్స్ సింగిల్స్‌లో 20 జట్లు, స్నూకర్స్‌లో 11 మంది గెలుపొందారు. స్నూకర్స్ విజేతలు వీరే...

ఉబ్లి డివిజన్‌కు చెందిన సువర్తయ్యపై వరంగల్‌కు చెందిన దీరజ్, వరంగల్‌కు చెందిన కిషోర్‌పై ఉబ్లి డివిజన్‌కు చెందిన యాసిర్ గెలుపొందారు. డోర్నకల్‌కు చెందిన మాధవరావుపై వరంగల్‌కు చెందిన కులదీప్, వరంగల్‌కు చెందిన అమ్జద్ అలీపై ముంబాయికి చెందిన ప్రవీన్ సొస విజయం సాధించారు. వరంగల్‌కు చెందిన రంజిత్‌పై బెల్లంపెల్లికి చెందిన గోపి కుమార్, కాజీపేట రైల్వే జనరల్ ఇనిస్టిట్యూట్ పి.రాజుపై వరంగల్‌కు చెందిన డి.రోహిత్ గెలుపొందాడు. ముంబాయికి చెందిన సునిల్ గాడ్గే పై వరంగల్‌కు చెందిన పవన్, ముంబాయికి చెందిన సందీప్ అంకోలపై వరంగల్‌కు చెందిన జిజె.రాకేష్, ముంబాయికి చెందిన అనంద్ కమలేపై విజయం సాధించాడు. వరంగల్‌కు చెందిన భవాని కుమార్, వరంగల్‌కు చెందిన అన్వర్ అలీపై, కాజీపేట జనరల్ ఇనిస్టిట్యూట్‌కు చెందిన విష్ణుప్రసాద్, వరంగల్‌కు చెందిన అన్వర్‌పై కాజీపేటకు చెందిన ముజాహిద్ గెలుపొందారు.


క్యారమ్స్ సింగిల్స్ ఆడుతున్న క్రీడాకారులు

స్నూకర్స్‌ను ప్రారంభించిన సీసీసీ ఇస్మాయిల్

కాజీపేట రైల్వే ఇనిస్టిట్యూట్ టోర్నమెంట్స్‌లో భాగంగా రెండో రోజు గురువారం స్నూకర్స్ క్రీడను కాజీపేట చీఫ్ క్రూ కంట్రోలర(సీసీసీ) ఇస్మాయిల్ ప్రారంభించారు. ఎం.సుదర్శన్, పి.రాజు, ఎం.రాజయ్య, సీహెచ్.సుదర్శన్, పి.వేదప్రకాష్, డీవీ.ప్రసాద్, అనిల్, ఎస్కె.జానీ తదితరులు పాల్గొన్నారు.


ఖేల్

హోరాహోరీగా క్రికెట్ పోటీలు


మ్యాన్‌ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందుకుంటున్న కేఎల్ యూనివర్సిటీ ప్లేయర్ టోని

హసన్‌పర్తి(వర్ధన్నపేట): ఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహిస్తున్న సౌత్ ఇండియా చాంపియన్ టీ–20 పోటీలు హోరాహరీగా సాగుతున్నాయి. ఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల(వరంగల్)లో మూడు మైదానాలు, ఎస్ఆర్ ఐటీ(హైదరాబాద్)లోని మరో గ్రౌండ్‌లో ఈ పోటీలు జరుగుతున్నాయి. వరంగల్ కళాశాల మైదానంలో గురువారం రెండో రోజు కిట్స్(వరంగల్), అరోరా(హైదరాబాద్) జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో కిట్స్ జట్టు 94 తేడాతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన కిట్స్ జట్టు నిర్ణీత 16 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 177 పరుగులు సాధించింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన ఆరోరా జట్టు 16 ఓవర్లలో తొమ్మిది వికెట్ల నష్టానికి 83 పరుగులు చేశారు. కిట్స్ ఆటగాడు పవన్ 42 బంతుల్లో 63 పరుగులు సాధించి మ్యాన్ ఆఫ్‌ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు. మరో మ్యాచ్‌లో తిరుమల ఇంజనీరింగ్ కళాశాల(హైదరాబాద్)జట్టు, బిట్స్ (నర్సంపేట) జట్టుపై విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన తిరుమల జట్టు 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 154 పరుగులు చేయగా అనంతరం బ్యాటింగ్ చేసిన బిట్స్ జట్టు 17.4 ఓవర్లలో 91 పరుగులకే కుప్పకూలింది. అలాగే కేఎల్ యూనివర్సిటీ(గుంటూరు) జట్టు, సీఐటీఎస్(కరీంనగర్)జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో కేఎల్ జట్టు గెలుపొందింది. ముందుగా బ్యాటింగ్ చేసిన కేఎల్ యూనివర్సిటీ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 146 పరుగులు చేయగా తర్వాత బ్యాటింగ్ చేసిన సీఐటీఎస్ జట్టు 17.3 ఓవర్లలో 100 పరుగులకే అలౌటైంది. సీఎంఆర్ఈసీ(హైదరాబాద్)జట్టును నిట్ (వరంగల్) జట్టు ఓడించింది.

అలాగే ఎంఆర్ఈసీ(హైదరాబాద్) జట్టు, ఎంఎల్ఆర్ఐటీ(హైదరాబాద్)జట్టును డించింది. ముందుగా బ్యాటింగ్ చేసిన ఎంఆర్ఈసీ జట్టు 19.2 ఓవర్లలో 97 పరుగులకు అలౌట్ కాగా తర్వాత బ్యాటింగ్ దిగిన ఎంఎల్ఆర్ఐటీ జట్టు 20 ఓవర్లలో 86 పరుగులకు ఇన్నింగ్‌ను ముగించుకుంది.





> అంగన్‌వాడీ సెంటర్లు అనుకున్న లక్ష్యాన్ని అందించడం లేదు. కేవలం చిన్న పిల్లలను రెండు మూడు గంటలు కూర్చోబెట్టి పంపించే కేంద్రాలుగా మారిపోయాయి. అసలు తొలి సంరక్షణ విద్య చాలా సెంటర్లలో కొనసాగడం లేదు. కేవలం ఆహారం పెట్టేసి ఇళ్లకు పంపుతున్నారు.

అంగన్‌వాడీలా!

కనీస సౌకర్యాలు లేని అంగన్‌వాడీ సెంటర్లు.. సిబ్బంది కొరతతో ఇబ్బందులు

సిరిసిల్ల నుంచి ఆసరి మహేశ్:

గర్భిణులు, బాలింతలు, చిన్నపిల్లల ఆరోగ్య సంరక్షణతోపాటు చిన్న పిల్లల్లో పౌష్టికాహారలోపాన్ని నిర్మూలించడం, ప్రీప్రైమరీ విద్యను అందించడం కోసం ఏర్పాటైన అంగన్‌వాడీ సెంటర్లు.. కేవలం అరకొర ఆహార పంపిణీ చేపట్టి చేతులు దులుపుకొనే కేంద్రాలుగా మారిపోతున్నాయి. రాష్ట్రంలోని అంగన్‌వాడీ సెంటర్లు ప్రీస్కూల్ విధానంలో నడవాలని, ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పిల్లలకు, లబ్ధిదారులకు అందించే సేవలకు సంబంధించిన టైంటేబుల్‌ను మహిళా, శిశు సంక్షేమ శాఖాధికారులు విడుదల చేశారు. కానీ అది ఎక్కడా అమలు కావడం లేదు. కేవలం నివేదికలు పైఅధికారులకు పంపడం, అంతా సవ్యంగా జరుగుతోందని వాళ్లు మిన్నకుండడం జరిగిపోతోంది.

కనీస సౌకర్యాలేవీ?

అంగన్‌వాడీ కేంద్రాలకు పిల్లలను పంపించడానికి తల్లిదండ్రులు సుముఖంగానే ఉన్నారు. కానీ ఆ కేంద్రాల్లో కనీస వసతులైన తాగునీరు, మూత్రశాలలు, మరుగుదొడ్లు, గదుల సౌకర్యాల లేమి ఉంది. టైం టేబుల్‌లో పిల్లలు నిద్రించేందుకు సమయాన్ని కేటాయించిన అధికారులు అందుకు అవసరమైన కనీస సౌకర్యాలు కల్పించలేకపోవడం మరో కారణం. రాష్ట్రంలోని అనేక కేంద్రాల్లో ఆయాలు, టీచర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. కేంద్రాల పనితీరును పర్యవేక్షణ చేసే అధికారుల పోస్టులూ ఖాళీగా ఉండడంతో అనుకున్న లక్ష్యాలు నెరవేరడం లేదు. ప్రభుత్వ పథకాల ప్రచారం, సభలు, సమావేశాలకు అంగన్‌వాడీ కార్యకర్తలను, టీచర్లను వినియోగించడం కూడా సెంటర్ల నిర్వహణకు ఇబ్బందిగా మారింది.



చిన్న పిల్లలకూ దొడ్డు బియ్యమేనా?

వసతి గృహాల్లో, పాఠశాలల్లో సన్నబియ్యం భోజనం అందిస్తూ, చిన్న పిల్లలకు, గర్భిణులకు, బాలింతలకు దొడ్డు బియ్యంతో కూడిన ఆహారం అందించడంపై సర్వత్రా విమర్శలు వస్తున్నాయి. ఇక గుడ్డు విషయంలోనూ అనేక ఆరోపణలు ఉన్నాయి. గుత్తేదారులు పౌల్ట్రీలో మిగిలిపోయిన చిన్నసైజు గుడ్లను సరఫరా చేస్తున్నారు. ఈ వ్యవహారం ఏళ్లుగా నడుస్తున్నా అధికారుల నుంచి స్పందన లేదు.



సాగుచేద్దామా.. సేంద్రియ పత్తి!

ఆదిలాబాద్ జిల్లా నుంచి మహమ్మద్ అక్బర్ ఖాన్:

ఆర్గానిక్ పత్తికి మంచి ఆదరణ లభిస్తోంది. ప్రస్తుత పరిస్థితుల్లో దిగుబడి పెరిగేందుకు కొత్త కొత్త వంగడాలు వస్తున్నాయి. రోగాలను తట్టుకొనే విత్తనాలు తయారు చేస్తున్నారు. వాటికి కావాల్సిన పురుగుల మందులు సైతం కంపెనీలు తయారు చేస్తున్నాయి. దానికి తోడు రసాయన ఎరువులు విరివిగా వాడుతున్నారు. అయినా సరైన దిగుబడి రావడం లేదు. భూమిలో సారంలేక, కొత్త వంగడాలతో పురుగులు ఆశించి పంటలు తెగుళ్ల బారిన పడుతున్నాయి. ఇక వాతావరణం అనుకూలించక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. కానీ చేతన ఆర్గానిక్ ఎన్‌జీఓ ద్వారా ఆర్గానిక్ (సేంద్రియ పద్ధతి)లో సాగు చేయడంలో అధిక దిగుబడి సాధించడమే కాకుండా సాధారణ పంటల కంటే ఎక్కువ ధర పలుకుతోంది. విదేశాల నుంచి వచ్చి పంటలు కొనుగోలు చేసి తీసుకెళ్తున్నారంటే దీనికి ఎంత డిమాండ్ ఉందో అర్థం చేసుకోవచ్చు.

ఇప్పటికే 200 గ్రామాల రైతులు సాగు

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఏజెన్సీ పరిధి సిర్పూర్(యు), ఉట్నూర్, నార్నూర్, ఆసిఫాబాద్, కెరమెరి, జైనూర్ మండలాల్లో సుమారు 200 గ్రామాల రైతులు 230 సంఘాలుగా ఏర్పడి ఐదు వేల ఎకరాల్లో ఆర్గానిక్ పద్ధతిలో పత్తి పంటను సాగు చేశారు. ఈ సీజన్‌లో సుమారు 20 వేల క్వింటాళ్ల దిగుబడి సాధించారు. సాధారణ పద్ధతిలో సాగుచేసే పత్తితో పోల్చితే ఆర్గానిక్ పద్ధతిలో వచ్చిన దిగుబడికి మంచి ధర లభిస్తోంది. క్వింటాల్‌కు రూ.300 నుంచి రూ.400 వరకు అధికంగా వస్తోంది. ఈ పద్ధతిని 2009 సంవత్సరం నుంచి అమలు చేస్తున్నారు.

ఇదీ ఆర్గానిక్ విధానం..

ఆర్గానిక్ పద్ధతిలో సాగుచేసే రైతులు భూమిలో రసాయనిక ఎరువులకు బదులు పశువుల పేడను వాడతారు. పురుగుల మందులు కాకుండా వేప కషాయం, ఆవు మూత్రం, ఆవుపేడ, వేపనూనె, మిరపకాయ- వెల్లుల్లితో చేసిన మిశ్రమం పంటలకు ఉపయోగిస్తున్నారు. చేతన ఆర్గానిక్ సంస్థ నిర్వాహకులు దగ్గరుండి పర్యవేక్షిస్తూ రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు చేస్తున్నారు.

విదేశాలకు ఎగుమతి

గిరిజనులు పండించిన ఆర్గానిక్ పత్తిని విక్రయించడానికి మార్కెట్‌కు తీసుకుపోనక్కర్లేదు. ఈ పత్తి విదేశాలకు ఎగుమతి అవుతోంది. జర్మనీకి చెందిన డెబెల్లా అనే సంస్థ ఈ పత్తిని కొనుగోలు చేస్తోంది. అక్కడి నుంచి బ్రెజిల్, ఇంగ్లాండ్, స్వీడన్ దేశాలకు ఎగుమతి చేస్తున్నారు. ఆయా దేశాల ప్రతినిధులు బెంగళూరులోని చేతన ఆర్గానిక్ సంస్థ కార్యాలయంలో సంప్రదించి పత్తిని కొనుగోలు చేస్తున్నారు. ఇదిలా ఉండగా విదేశీ కంపెనీ అయిన డెబెల్లా.. అనేక సేవా కార్యక్రమాలు చేపడుతోంది. ఈ కంపెనీ 2009లో ఏజెన్సీలోని సుమారు 50 గ్రామాలను దత్తత తీసుకుంది. మౌలిక సదుపాయాలు కల్పించడంతోపాటు జీవనోపాధికి సంబంధించి అనేక కార్యక్రమాలు చేపడుతోంది. ఇందులో భాగంగానే నార్నూర్ మండలం మహాగామ్ గ్రామంలో 50 మరుగుదొడ్లు నిర్మించడంతోపాటు విద్యార్థులు కూర్చోవడానికి 350 బెంచీలు, సైకిళ్లను పంపిణీ చేసింది.

పర్యటించిన స్వీడన్ దేశస్తులు



స్వీడన్ దేశానికి చెందిన క్లాత్ బ్రాండ్ కంపెనీ నిర్వాహకులు అలెగ్జాండర్, లార్స్‌గున్నార్ గత డిసెంబర్ 13, 14 తేదీల్లో ఏజెన్సీ గ్రామాల్లో పర్యటించారు. గిరిజనులు సాగుచేస్తున్న పంటలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. రైతు సంఘాలతో సమావేశమై వారి జీవన విధానం, పంటలు పండించే తీరు, సంస్థ ద్వారా అందుతున్న సహాయ సహకారాలపై ఆరా తీశారు. జైనూర్ మండలంలోని ఉషేగాం, రాగాపూర్, నార్నూర్ మండలంలోని పిప్రి, మహాగాం గ్రామాలను సందర్శించి తమ సంస్థ ద్వారా చేపట్టిన సామాజిక కార్యక్రమాలను పర్యవేక్షించారు.



మన జనగామ
సాక్షి జనగామ
శుక్రవారం | జనవరి | 5 | 2018

వెండితెర



జనగామ
కృష్ణ కళామందిర్ : రాజా ది గ్రేట్
దేవి: ఎంసీఏ
స్వర్ణకళామందిర్ : హలో...

వైద్య సమాచారం

జనగామ: జనగామ ఏరియా ఆస్పత్రిలో నేడు డ్యూటీ డాక్టర్ స్రవంతి అందుబాటు లో ఉంటారని ఏరియా ఆ స్పత్రి సూపరింటెండెంట్ జగదీశ్వర్ తెలిపారు.

అడిగిందే తడవుగా....

జనగామ అర్బన్: రోడ్డు మీద సంచరిస్తున్న లేగ దూడకు ఆకలి వేసింది. అంతే జాతీయ రహదారిపై తనబిడ్డకు తల్లి ప్రేమను చూపింది ఆవు. ఉన్న చోటనే నిలిచిపోయి లేగదూడకు పాలిచ్చింది.



టాలెంట్ పరీక్షలతోనే ప్రతిభ

నర్మెట: టాలెంట్ పరీక్షలు విద్యార్థులను మరింత ప్రతిభావంతులుగా తీర్చిదిద్దుతాయని ఎంఈఓ భగవాన్, టీఎంఎఫ్ మండల అధ్యక్షుడు అంకం రవీందర్ అన్నారు. తెలంగాణ గణిత ఫోరం ఆధ్వర్యంలో స్థానిక ఉన్నత పాఠశాలలో సోమవారం నిర్వహించిన మండలస్థాయి పోటీలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందించి మాట్లాడారు. విద్యార్థులు విద్యతోపాటు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. ప్రతిభ కనబరి చిన విద్యార్థులను కె.సోమయ్య, సామ్యూల్ ఆనంద్, రవీందర్, అభినందించారు.

సాయిలు సేవలు చిరస్మరణీయం

జనగామ అర్బన్: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు బోయిని సాయిలు పార్టీకి చేసిన సేవలు చిరస్మరణీయమని సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అన్నారు. మండలంలోని పసరమడ్లకు చెందిన బోయిని సాయిలు (68) రోడ్డు ప్రమాదంలో బుధవారం మృతి చెందాడు. ఈ సందర్భంగా గ్రామంలో ఆయన పార్థివదేహంపై పార్టీ జెండాతో పాటు పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు దుర్గాప్రసాద్, బాలయ్య, యాదగిరి, మల్లేషం, రామచంద్రం, ఆర్. రాములు, ప్రసాద్, గడ్డం ప్రభాకర్, సమ్మయ్య, భాస్కర్, నరేష్ తదితరులు సాయిలు మృతిపై సంతాపం వ్యక్తం చేశారు.

రేపు బీసీటీఏ ఆధ్వర్యంలో విద్యాసదస్సు

జనగామ అర్బన్: జిల్లా బీసీ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని నెహ్రూ పార్కు సమీపంలోని కామాక్షి (సాయిరాం) ఫంక్షన్ హాల్‌లో విద్యాసదస్సు నిర్వహించనున్నట్లు అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు యాదగిరి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న మహిళ ఉపాధ్యాయులకు ఆత్మీయ సన్మానం ఉంటుందని చెప్పారు.

జాతరకు నిధులు మంజూరు

తరిగొప్పుల: మండలంలోని బొంతగట్టునాగారం, బొత్తలపర్రె గ్రామ శివారు ఏడుపోచమ్మల గడ్డ వద్ద వెలిసిన సమ్మక్క–సారలమ్మ జాతర ఉత్సవాల్లో తాగు నీటి వసతులు, పారిశుద్ధ్యం పనులకు రూ. 1.50 లక్షల నిధులు మంజూరయ్యాయని ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ లక్ష్మణ్, డీఈ అనిల్ తెలిపారు. గురువారం జాతర జరిగే స్థలాన్ని పరిశీలించిన అనంతరం వారు మాట్లాడుతూ జాతర సమయంలో ట్యాంకర్లతో నీటిని సరఫరా చేసుకోవాలని ఉత్సవ కమిటీ సూచించింది. సమయం తక్కువ ఉన్నందున తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. భక్తులు అధిక సంఖ్యలో వస్తున్నందున తాగునీటి అవసరాల దృష్ట్యా శాశ్వత పరిష్కారానికి నాలుగు బోర్లు వేయాలని ఉత్సవ కమిటీ సభ్యులు అధికారులను కోరారు. వారి వెంట ఏఈ ప్రశాంత్, ఉత్సవ కమిటీ చైర్మన్ కేశిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, సర్పంచ్ నాం బాలయ్య టీఆర్‌ఎస్ నాయకులు జూంలాల్ నాయక్, అర్జుల సుధాకర్‌రెడ్డి, బాలునాయక్ ఉన్నారు.



జాతర స్థలాన్ని పరిశీలిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి

జనగామ అర్బన్:

తెలంగాణ పాలకులు ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా ఇన్‌చార్జి రాగల్ల ఉపేందర్ అన్నారు. ఎస్సీ వర్గీకరణపై సీఎం కేసీఆర్ ఉక్కుపాదాన్ని మోపడాన్ని ఖండిస్తూ హైదరాబాద్ హన్మకొండ జాతీయ రహదారిపై గురువారం రాస్తారోకో నిర్వహించి అర్ధనగ్న ప్రదర్శనలతో చేతులకు సంకెళ్లు వేసుకొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమ అరెస్టులు, ఉద్యమాలతో మాదిగల్ని అణిచివేయాలని చేస్తూ కేసీఆర్ ప్రభుత్వాన్ని రాజకీయంగా భూస్థాపితం చేస్తామన్నారు. మందకృష్ణను బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎంఎస్‌ఎఫ్ నియోజకవర్గ ఇన్‌చార్జీ జోగు విజయ్, కుమార్, చంద్రశేఖర్, చంద్రశేఖర్, టౌన్ ఇన్‌చార్జి అనిల్, డివిజన్ నాయకులు అనిల్, వంశీ భాస్కర్, సందీప్, రాజు, అరవింద్, రమేష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు. అర్ధనగ్న ప్రదర్శన చేస్తున్న నాయకులను ఎస్సై రవీందర్, పరమేశ్వర్ అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఎమ్మార్పీఎస్ నాయకులను అరెస్టు చేస్తున్న క్రమంలో జాతీయ రహదారిపై ఉద్రిక్తత వాతావరణం నెలకొంది.

మందకృష్ణ మాదిగను విడుదల చేయాలి

ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యాలయంలో బుధవారం నిర్వహిస్తున్న దీక్షను భగ్నం చేసి అక్రమంగా అరెస్టు చేసి జైల్లో పెట్టిన మందకృష్ణ మాదిగను వెంటనే విడుదల చేయాలని ఎమ్మార్పీఎస్ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి గువ్వల రవి అన్నారు. జిల్లా కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశానికి మండల అధ్యక్షులు బక్క మారయ్య అధ్యక్షత వహించగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సీఎం కేసీఆర్ మాదిగలపై నిరంకుశ పాలన కొనసాగిస్తున్నాడని ఆరోపించారు.ఎమ్మార్పీఎస్ మండల అధికార ప్రతినిధి మిద్దెపాక మధు, ఉపాధ్యక్షులు కర్రె కనకయ్య, గుర్రం సాంసన్, రాజు, బక్కవిజయ్, శ్రీను పాల్గొన్నారు.

ఎన్నికల్లో ముదిరాజ్‌లు సత్తా చాటాలి

బచ్చన్నపేట: రాబోయే స్థానిక ఎన్నికల్లో ముదిరాజ్‌ల సత్తాను చాటాలని ఆ సంఘం మండల అధ్యక్షుడు గంగరబోయిన ఉప్పలయ్య అన్నారు. గురువారం మండలంలోని నారాయణపురంలో గ్రామ కమిటీతో పాటు యూత్ కమిటీని ఎన్నుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కుల వృత్తులకు పెద్దపీట వేస్తుందన్నారు. గ్రామ అధ్యక్షుడిగా సిద్దిమల్లయ్య, ఉపాధ్యక్షులు చిన్న రాములు, ప్రధాన కార్యదర్శిగా బాలయ్య, యూత్ కమిటీ అధ్యక్షుడిగా శివకుమార్, ఉపాధ్యక్షుడిగా ప్రవీణ్‌కుమార్, కార్యదర్శిగా కరుణాకర్, సభ్యులను ఎన్నుకున్నారు.



ఎన్నికైన నూతన కమిటీ సభ్యులు

'పది'లో ఉత్తమ ఫలితాలు సాధిద్దాం

బచ్చన్నపేట: పదవ తరగతి పరీక్షల్లో మండలంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో అత్యుత్తమ ఫలితాలు సాధించడానికి ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని ఎంఈఓ తేలుకంటి ముత్తయ్య సూచించారు. గురువారం ఎమ్మార్సీ భవనం ఎదుట పీఆర్‌టీయూ నూతన సంవత్సర క్యాలెండర్‌ను సంఘం ప్రతినిధులు, సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పది ఫలితాల్లో మండలాన్ని జిల్లాలోనే మొదటి స్థానంలో ఉండేలా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షుడు కిరణ్‌కుమార్, ప్రధానకార్యదర్శి సంతోష్‌కుమార్, రాష్ట్ర కమిటీ సభ్యులు ప్రభాకర్, కేశవరావు, దేవేందర్, వెంకటేశ్వర్లు, రమేష్, రవీందర్, రాజిరెడ్డి, నర్సింహులు, కేదారీశ్వరయ్య, పాల్గొన్నారు.

అసత్య ప్రచారాలు మానుకోవాలి

తరిగొప్పుల: టీఆర్‌ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి రాబోయే ఎన్నికల్లో తమ పార్టీకి పుట్టగతులు ఉండవనే ఉద్దేశంతోనే ప్రతిపక్షాలు అసత్య ప్రచారాలు చేస్తున్నాయని టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పింగిలి జగన్మోహన్‌రెడ్డి అన్నారు. గురువారం మండలకేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టీఆర్‌ఎస్ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు చేస్తున్న ప్రచారాల్లో వాస్తవం లేదన్నారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు అర్జుల సుధాకర్‌రెడ్డి, వంగపల్లి కిష్టయ్య, బూస యాదగిరి, రాజయ్య, సత్తయ్య పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జగన్మోహన్‌రెడ్డి

రాష్ట్ర సదస్సులో పాల్గొన్న జిల్లా కళాకారులు

జనగామ అర్బన్: తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారులు సంఘం ఆధ్వర్యంలో ఈనెల 3న హైదరాబాద్‌లో నిర్వహించిన రాష్ట్ర సదస్సులో జిల్లా కళాకారులు పాల్గొన్నారని కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఊర సంపత్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 300 మంది కళాకారులకు ఇన్సూరెన్స్ చేయించడం జరిగిందని తెలిపారు. సదస్సులో పాల్గొన్న టీఆర్‌జేకేఎస్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు కేవీ. రమణచారి కళాకారుల సంక్షేమానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. సదస్సులో వరంగల్ జోనల్ అధ్యక్షుడు గడ్డం సుధాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి జీడికంటి శ్రీనివాస్, మహిళ అధ్యక్షురాలు షహనాబీతో పాటు 13 మండలాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

అపర భగీరథుడి చిత్రపటానికి క్షీరాభిషేకం

నర్మెట: ప్రజాసంక్షేమమే ధ్యేయంగా అనేక పథకాలు ప్రవేశపెడుతూ, తాగు సాగు నీరందించి రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్‌ను అందిస్తున్న అపర భగీరథుడు కేసీఆర్ అని పీఏసీఎస్ చైర్మన్ ఇమ్మడి శ్రీనివాస్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు ఎండీ గౌస్, రైతు సమన్వయ మండల అధ్యక్షుడు సురేష్ అన్నారు. గురువారం మండలకేంద్రం చౌరస్తాకు పార్టీశేణులు తరలి సీఎం కేసీఆర్ చిత్రపటానికి వారు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ పెద్ది రాజిరెడ్డి, నాయకులు శశిధర్, సుదర్శన్, బండి రాములు, సిరిగిరి నర్సింహ, మురళి పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ





రత్నాకర్‌రెడ్డి
శ్రీసిద్ధేశ్వరాలయం ఈఓ
అంశం : దేవాలయ అభివృద్ధి

బచ్చన్నపేట:

ప్రశ్న: ఆలయానికి ప్రతి రోజూ భక్తులు వస్తుంటారా?

జవాబు: ప్రతి రోజూ భక్తులు వస్తారు. సోమవారం చాలా మంది భక్తులు దూర ప్రాంతాల నుంచి ఎక్కువగా వస్తుంటారు.

ప్రశ్న: ఆలయం ఎన్ని ఎకరాల విస్తీర్ణంలో ఉన్నది?

జవాబు: శ్రీ సిద్ధేశ్వరాలయం 7 ఎకరాల 30 గుంటం విస్తీర్ణంలో ఉంది. భక్తుల సౌకర్యార్థం గదులు ఉన్నాయి. ఇటీవలే కొందరు భక్తులు నూతనంగా రెండు అతిథి గృహాలను కూడా నిర్మించారు.

ప్రశ్న: ఆలయం బండ ఎన్ని ఎకరాల్లో ఉన్నది?

జవాబు: ఆలయం పరుపు బండ మొత్తం 116 సర్వే నంబరులో 148 ఎకరాల విస్తీర్ణంలో ఉన్నది. గుట్టపై రెండు గుండాలు ఉన్నాయి. భక్తులు గుట్టపైకి ఎక్కి స్నానాలు చేస్తారు.

ప్రశ్న: ఆలయానికి బస్సు సౌకర్యం ఉన్నదా?

జవాబు: ఆలయానికి భక్తుల సౌకర్యార్థం బస్సు సౌకర్యం లేదు. ఎన్ని సార్లు అధికారులకు చెప్పినా బ్రహ్మోత్సవాల సమయంలో వేస్తున్నారే తప్ప మిగతా సమయంలో నడవడం లేదు

What can you say about their slope?



యార్లగడ్డ వనరాజు
స్కూల్ అసిస్టెంట్,
ప్రభుత్వ ఉన్నత పాఠశాల


CO-ORDINATE GEOMETRY

Section Formula


The coordinates of the point P(x, y) which divides the line segment joining the points A (x_1, y_1) and B (x_2, y_2) internally in the ratio $m_1: m_2$ are:

$$\left(\frac{m_1x_2+m_2x_1}{m_1+m_2}, \frac{m_1y_2+m_2y_1}{m_1+m_2}\right)$$

- This is known as the section formula.
- If the ratio in which P divides AB is k : 1 then the coordinates of the point P are $\left(\frac{kx_2+x_1}{k+1}, \frac{ky_2+y_1}{k+1}\right)$
- The coordinates of mid point P of the line segment joining the points $A(x_1, y_1)$ and $B(x_2, y_2)$ are: $\left(\frac{x_1+x_2}{2}, \frac{y_1+y_2}{2}\right)$
- The coordinates of centroid of triangle ABC with vertices $A(x_1, y_1)$, $B(x_2, y_2)$ and $C(x_3, y_3)$ are $\left(\frac{x_1+x_2+x_3}{3}, \frac{y_1+y_2+y_3}{3}\right)$
- The point of concurrence of medians of a triangle is called its centroid.
- Centroid divides each median in the ratio 2 : 1.
- The points which divide a line segment into 3 equal parts are said to be the trisectional points.
- If P and Q be the points of trisecion of AB line segment then AP = PQ = QB.



- If P, Q are the points of trisection of AB line segment, then P divides AB in the ratio 1:2 and Q divides AB in the ratio 2:1.
- Area of a triangle = ½ (Base × Height)
- Area of ΔABC with vertices A (x_1, y_1), B (x_2, y_2) and C (x_3, y_3) is the numerical value of expression $=\frac{1}{2}|x_1(y_2-y_3)+x_2(y_3-y_1)+x_3(y_1-y_2)|$
- Area of ΔAOB with vertices $A(x_1, y_1)$, $B(x_2, y_2)$ and O (0, 0) is the numerical value of the expression $=\frac{1}{2}|x_1y_2-x_2y_1|$
- If the vertices of triangle O(0, 0), A (a, 0) and B (0, b) then the area of ΔOAB $=\frac{1}{2}|ab|$
- Area of quadrilateral ABCD = Area of ΔABC + Area of ΔACD



Heron's Formula

- If a, b, c are three sides of ΔABC then the area of ΔABC = $=\sqrt{s(s-a)(s-b)(s-c)}$ where $s=\frac{a+b+c}{2}$

Slope:

- If a straight line makes the angle θ with X-axis then the slope of that straight line is m = tanθ.
- Slope of the line passing through the points (x_1, y_1) and (x_2, y_2) is $m=\frac{y_2-y_1}{x_2-x_1}$
- Slope of X-axis is '0'
- Slope of Y-axis is not defined.

Model Problems

1. Find the coordinates of the point which divides the join of (–1,7), (4,–3) in the ratio 2 : 3.

Sol: Given points (–1, 7), (4, –3)
given ratio 2 : 3 = $m_1: m_2$
Let P(x, y) be the required point
Using the section formula

$$P(x, y)=\left(\frac{m_1x_2+m_2x_1}{m_1+m_2}, \frac{m_1y_2+m_2y_1}{m_1+m_2}\right)$$

$$\Rightarrow\left(\frac{2(4)+3(-1)}{2+3}, \frac{2(-3)+3(7)}{2+3}\right)$$

$$\Rightarrow\left(\frac{8-3}{5}, \frac{-6+21}{5}\right)\Rightarrow\left(\frac{5}{5}, \frac{15}{5}\right)\Rightarrow(1,3)$$

2. If A and B are (–2, –2) and (2, –4) respectively. Find the coordinates of P such that $AP=\frac{3}{7}AB$, P lies on the segment AB.

A. We have $AP=\frac{3}{7}AB \Rightarrow \frac{AP}{AB}=\frac{3}{7}$

$\frac{AP}{AP+PB}=\frac{3}{7}$ (∵ AB= AP+AB)

7AP = 3(AP+PB) ⇒ 7AP–3AP = 3PB

$\Rightarrow 4AP = 3PB \Rightarrow \frac{AP}{PB}=\frac{3}{4}$

So P divides AB in the ratio = 3 : 4
A= (–2, –2); B = (2, –4)
∴ Coordinates of P are

$$\left(\frac{3(2)+4(-2)}{3+4}, \frac{3(-4)+4(-2)}{3+4}\right)$$

$$P(x,y)=\left(\frac{6-8}{7}, \frac{-12-8}{7}\right)\Rightarrow\left(\frac{-2}{7}, \frac{-20}{7}\right)$$

3. If the mid point of the line segment joining $A\left(\frac{x}{2}, \frac{y+1}{2}\right)$ and B (x+1, y–3) is C (5, –2), then find x, y.

A. Midpoint of the line segment joining A (x_1, y_1), B (x_2, y_2) is $\left(\frac{x_1+x_2}{2}, \frac{y_1+y_2}{2}\right)$

Given that midpoint of $A\left(\frac{x}{2}, \frac{y+1}{2}\right)$ and B (x+1, y–3) is C (5, –2)

$$\therefore (5,-2)=\left(\frac{\frac{x}{2}+x+1}{2}, \frac{\frac{y+1}{2}+y-3}{2}\right)$$

$$\Rightarrow\frac{\frac{x}{2}+x+1}{2}=5\Rightarrow\frac{x+2x+2}{4}=5$$



⇒ 3x+2 = 20 ⇒ x = 6

$$\frac{\frac{y+1}{2}+y-3}{2}=-2\Rightarrow\frac{y+1+2y-6}{4}=-2$$

⇒ 3y–5 = –8 ⇒ 3y = –8+5 ⇒ y = –1.

4. The points (2, 3), (x, y), (3, –2) are vertices of a triangle. If the centroid of the triangle is origin, then find (x, y).

A. Centroid of (x_1, y_1), (x_2, y_2) and (x_3, y_3) = $\left(\frac{x_1+x_2+x_3}{3}, \frac{y_1+y_2+y_3}{3}\right)$

Given that centroid of (2, 3), (x, y), (3, –2) is (0, 0)

i.e. $(0,0)=\left(\frac{2+x+3}{3}, \frac{3+y-2}{3}\right)$

$(0,0)=\left(\frac{5+x}{3}, \frac{y+1}{3}\right)\Rightarrow\frac{5+x}{3}=0\Rightarrow x=-5$

$\frac{y+1}{3}=0\Rightarrow y=-1$ ∴ (x, y) = (–5, –1)

5. If the points A (6, 1), B (8, 2), C (9, 4) and D(p, 3) are the vertices of a parallelogram, taken in order find the value of p.

A. We know that diagonals of parallelogram bisect each other.
Given A (6, 1), B (8, 2), C (9, 4), D (p, 3)
So, the coordinates of the midpoint of AC = Coordinates of the midpoint of BD.

i.e. $\left(\frac{6+9}{2}, \frac{1+4}{2}\right)=\left(\frac{8+p}{2}, \frac{2+3}{2}\right)$

$\Rightarrow\left(\frac{15}{2}, \frac{5}{2}\right)=\left(\frac{8+p}{2}, \frac{5}{2}\right)\Rightarrow\frac{8+p}{2}=\frac{15}{2}$

$\Rightarrow p=15-8=7$ ∴ p = 7

7. Find the slope of the line joining the two points A (–1.4, –3.7) and B (–2.4, 1.3)

A. Given points A (–1.4, –3.7), B (–2.4, 1.3)
slope of AB =

$$\frac{y_2-y_1}{x_2-x_1}=\frac{(1.3)-(-3.7)}{-2.4-(-1.4)}$$

$$=\frac{1.3+3.7}{-2.4+1.4}=-5$$

8. Justify that the line $\overline{AB}$ line segment formed by(–2,8), (–2,–2) is parallel to Y–axis. What can you say about their slope? Why?

A. Slope of AB =

$$\frac{y_2-y_1}{x_2-x_1}=\frac{-2-8}{(-2)-(-2)}=\frac{-10}{0}=$$

underfined.

∴The slope of AB cannot defined, because the line segment $\overline{AB}$ is parallel to Y–axis.

6. Find the area of the triangle whose vertices are (0, 0), (3, 0) and (0, 2).

A. Area of triangle

$$=\frac{1}{2}|x_1(y_2-y_3)+x_2(y_3-y_1)+x_3(y_1-y_2)|$$

$$=\frac{1}{2}|0(0-2)+3(2-0)+0(0-0)|$$

$=\frac{1}{2}|6|$ = 3 sq.units

Note: Area of the triangle whose vertices are(0,0), (x_1,y_1), (x_2,y_2) is: $=\frac{1}{2}|x_1y_2-x_2y_1|$

9. If x–2y +k = 0 is a median of the triangle whose vertices are at points A (–1, 3), B (0, 4) and C (–5, 2), find the value of K.

A. The coordinates of the centroid G of ΔABC $\left(\frac{(-1)+0+(-5)}{3}, \frac{3+4+2}{3}\right)=(-2,3)$

Since G lies on the median x–2y + k = 0,
⇒ Coordinates of G satisfy its equation
∴ – 2– 2(3) + k = 0 ⇒ k = 8.

10. Determine x so that 2 is the slope of the line through P (2, 5) and Q (x, 3)

A. Given points P (2, 5) and Q (x, 3)
Slope of $\overline{PQ}$ is 2

i.e. $2=\frac{y_2-y_1}{x_2-x_1}\Rightarrow 2=\frac{3-5}{x-2}\Rightarrow 2=\frac{-2}{x-2}$

⇒ – 2 = 2(x–2) ⇒2x = 2 ⇒ x = 1.

11. The coordinates of one end point of a diameter of a circle are (4, –1) and the coordinates of the centre of the circle are (1, –3). Find the other end point.

A. Let AB be a diameter of the circle having its centre at C (1,–3) such that the coordinates of one end A are (4, –1)
Let the coordinates of other end be B (x, y) since C is the mid point of AB.

∴The coordinates of C are $\left(\frac{x+4}{2}, \frac{y-1}{2}\right)$

But, the coordinates of C are given to be (1, –3)

$\therefore\left(\frac{x+4}{2}, \frac{y-1}{2}\right)=(1,-3)\Rightarrow\frac{x+4}{2}=1$

$\Rightarrow\frac{x+4}{2}=1\Rightarrow x+4=2\Rightarrow x=-2$

$\Rightarrow\frac{y-1}{2}=-3\Rightarrow y=-5$

∴Other end point of daimeter is (–2, –5)

‘అనాటమీ ఆఫ్ ప్లాంట్స్’ గ్రంథ రచయిత?



జి. శ్రీనివాస్
స్కూల్ అసిస్టెంట్,
బయోసైన్స్, జెడ్‌పీహెచ్‌ఎస్,
పెర్కకొండారం. నల్లగొండ జిల్లా.

టీఎస్‌పీఎస్సీ
టీఆర్‌టీ
ఎస్‌జీటీ/ఎస్‌ఏ-బయాలజీ
ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. జంతు రాజ్యంలో మొదటి త్రిస్తరిత(Triploblastic) జీవులు ఏ వర్గానికి చెందినవి?
1) అనెలిడ
2) మొలస్కా 3) ప్లాటీహెల్మింథిస్
4) ఆర్థ్రోపొడ

2. జంతు రాజ్యంలో మొదటి నిజ శరీర కుహర జీవులు ఏవి?
1) ప్లాటీహెల్మింథిస్ 2) నెమటోడ
3) అనెలిడ 4) పొరిఫెర

3. ద్విపార్శ్వ సౌష్టవం మొదటిసారిగా ఏ వర్గపు జీవుల్లో కనిపించింది?
1) గుండ్రటి పురుగులు
2) బద్దె పురుగులు 3) వానపాములు
4) కీటకాలు

4. నాలుగు రాజ్యాల వర్గీకరణను ప్రతిపాదించిన శాస్త్రవేత్త ఎవరు?
1) హెకెల్ 2) విట్టేకర్
3) కోప్‌లాండ్ 4) లిన్నియస్

5. కింది వాటిలో విట్టేకర్ వర్గీకరణలో ఉండి, కోప్‌లాండ్ వర్గీకరణలో లేని రాజ్యం ఏది?
1) ప్రొటిస్టా 2) ఎనిమేలియా
3) ఫంజి 4) మొనీరా

6. కింది వాటిలో హెకెల్ తన వర్గీకరణలో లిన్నియస్ ప్రతిపాదించిన రెండు రాజ్యాలకు దేన్ని కలిపాడు?
1) ఫంజి 2) మొనీరా
3) ప్రొటిస్టా 4) ప్లాంటే

7. ‘ద్వినామీకరణం’లో మొదటి పదం దేన్ని సూచిస్తుంది?
1) ప్రజాతి 2) జాతి
3) ఉపజాతి 4) కుటుంబం

8. ‘జాతి’ అనే పదాన్ని తొలిసారిగా వర్ణించిన శాస్త్రవేత్త ఎవరు?
1) లిన్నియస్ 2) హెకెల్
3) జాన్‌రే 4) హుకర్

9. పరాశరుడు భూచర మొక్కలను ఏ లక్షణం ఆధారంగా వర్గీకరించాడు?
1) ఆయుర్వేద గుణం
2) పుష్ప లక్షణం 3) ఆవాసం
4) ఏదీకాదు

10. వర్గీకరణ అంతస్తులో పెద్దది ఏది?
1) రాజ్యం 2) వర్గం
3) కుటుంబం 4) రంగం

11. కింది వాటిలో ఏ రాజ్యానికి చెందిన జీవులు అతి పురాతనమైనవి?
1) ప్రొటిస్టా 2) ఫంజి
3) మొనీరా 4) ప్లాంటే

12. ఏక కణ నిజకేంద్రక జీవుల రాజ్యం ఏది?
1) ప్రొటిస్టా 2) మొనీరా
3) మెటాఫైటా 4) మెటాజోవా

13. ఏక కణ కేంద్రక పూర్వ జీవుల రాజ్యం ఏది?
1) మొనీరా 2) ప్రొటిస్టా
3) ఫంజి 4) ఎనిమేలియా

14. ఫంజి రాజ్యానికి సంబంధించి కింది వాటిలో సరికాని వాక్యం ఏది?
1) అన్నీ బహుకణ జీవులు
2) ఎక్కువ బహుకణ జీవులు, కొన్ని ఏకకణ జీవులు
3) ఎక్కువ శాతం సిద్ధబీజాలను ఉత్పత్తి చేస్తాయి
4) పైవన్నీ సరైనవే

15. జంతు రాజ్యంలో మొదటిసారిగా సంవృత రక్త ప్రసరణ వ్యవస్థ ఏ జీవుల్లో కనిపించింది?
1) మొలస్కా 2) ఆర్థ్రోపొడ
3) అనెలిడ 4) పొరిఫెరా

16. వివృత రక్త ప్రసరణ మొదటిసారిగా ఏ జీవుల్లో కనిపించింది?
1) ఇఖైనోడర్మట
2) మొలస్కా 3) అనెలిడ
4) ఆర్థ్రోపొడ

17. కింది వాటిలో ఏ జీవుల్లో మొదటిసారిగా తల, వక్షం, ఉదరం అనే భాగాలు కనిపించాయి?
1) అనెలిడ 2) మొలస్కా
3) ఆర్థ్రోపొడ 4) ఇఖైనోడర్మట

18. కింది వాటిలో ఏ వర్గం జీవులు మంచి నీటిలో, భూమి మీద నివసించలేవు?
1) అనెలిడ 2) ఇఖైనోడర్మట
3) మొలస్కా 4) ఆర్థ్రోపొడ

19. నవీన జీవుల కంటే పురాతనమైన జీవులు..?
1) సరళమైనవి 2) సంక్లిష్టమైనవి
3) చెప్పలేం 4) అభివృద్ధి చెందినవి

20. ‘ద్వినామీకరణం’ను ఏ సంవత్సరంలో ప్రతిపాదించారు?
1) 1856 2) 1758
3) 1859 4) 1885

21. పట్టుపురుగు గుడ్లను సూక్ష్మజీవులు పాడు చేస్తాయని కనుగొని, వాటిని నిర్మూలించే పద్ధతిని కూడా కనిపెట్టిన శాస్త్రవేత్త? *(DSC - 2004)*
1) లూయిస్ పాశ్చర్
2) ఆంటోనీ వాన్ లివెన్ హుక్
3) ఆచార్య మహేశ్వరి
4) టి.ఎస్. వెంకట్రామన్

22. ‘ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ షుగర్‌కేన్ రీసెర్చ్’ అనే సంస్థ ఏ నగరంలో ఉంది? *(DSC-2004)*
1) నాగ్‌పూర్ 2) పుణె
3) లక్నో 4) కటక్

23. పిండోత్పత్తి శాస్త్రానికి నాంది పలికిన శాస్త్రవేత్త?
1) అరిస్టాటిల్ 2) లూయిస్ పాశ్చర్
3) విలియమ్ హార్వే
4) ఆంటోనీ వాన్ లివెన్ హుక్

24. భూమి మీద ఉన్న మొక్కలు, జంతువుల విస్తరణను తెలిపే జీవశాస్త్ర శాఖ ఏది?
1) జంతు భౌగోళిక శాస్త్రం
2) జంతు భూ విజ్ఞాన శాస్త్రం
3) ఆర్నిథాలజీ 4) ఫైకాలజీ

25. ‘ఫాదర్ ఆఫ్ ఇండియన్ ఫైకాలజీ’ అని ఎవరిని పేర్కొంటారు?
1) వెంకట్రామన్ 2) స్వామినాథన్
3) అయ్యంగార్ 4) బీర్బల్ సహానీ

26. కింది వాటిలో పెంటా వాలెంట్ వ్యాక్సిన్ ఏ వ్యాధి నివారణకు తోడ్పడదు?
1) ధనుర్వాతం
2) హెపటైటిస్ 3) కోరింత దగ్గు
4) టైఫాయిడ్

27. MMR (Measles, Mumps, and Rubella) వ్యాక్సిన్ ఏ వ్యాధి నివారణకు ఉపయోగిస్తారు?
1) బాక్టీరియల్ 2) వైరల్
3) 1, 2 4) ఫంగల్

28. విద్యార్థి.. జీవశాస్త్రం చదవడం ద్వారా దోమల వల్ల ఏయే వ్యాధులు వ్యాపిస్తాయని తెలుసుకున్నాడు?
ఎ) మలేరియా బి) బోదకాలు
సి) డెంగ్యూ డి) మెదడువాపు
1) ఎ, బి 2) ఎ, సి, డి
3) ఎ, బి, సి 4) ఎ, బి, సి, డి

29. పాశ్చరైజేషన్ ప్రక్రియ వల్ల సూక్ష్మజీవులు ఏ పరిస్థితుల్లో మనుగడ సాగించలేవని విద్యార్థి అర్థం చేసుకుంటాడు?
1) అతి శీతల 2) అతి ఉష్ణ
3) సాధారణ 4) 1, 2

30. మార్షల్, వారెన్ కింది వాటిలో దేనిపై పరిశోధనలు జరిపారు?
1) కలరా బాక్టీరియా
2) క్షయ బాక్టీరియా
3) అల్సర్ బాక్టీరియా
4) ప్లేగు బాక్టీరియా

31. అలెగ్జాండర్ ఫ్లెమింగ్ నోబెల్ బహుమతిని కింది వారిలో ఎవరితో కలిసి పంచుకున్నారు?
1) విల్కిన్‌సన్, మేయర్
2) ఫ్లోరి, చైన్ 3) హార్వే, ఫలాడే
4) మాల్ఫిజీ, హార్వే

32. నెఫ్రాన్ నిర్మాణాన్ని అంతర్నిర్మాణ శాస్త్రంలో చదివితే, మూత్రం ఏర్పడే విధానాన్ని గురించి ఏ శాస్త్రంలో చదవాలి?
1) సూక్ష్మ అంతర్నిర్మాణ శాస్త్రం
2) శరీర ధర్మ శాస్త్రం
3) అణుజీవ శాస్త్రం
4) జీవరసాయన శాస్త్రం

33. కింది వాటిలో లక్నోలో ఉన్న జాతీయ పరిశోధనా సంస్థలు ఏవి?
1) NBRI(National Botanical Research Institute), IARI(Indian Agricultural Research Institute)
2) CICR(Central Institute for Cotton Research), CRRI(Central Rice Research Institute)
3) NBRI, IISR(Indian Institute of Sugarcane Research)
4) IARI, IISR

34. కింది వాటిలో హైదరాబాద్‌లో ఉన్న జాతీయ పరిశోధనా సంస్థలు ఏవి?
ఎ) NIN(National Institute of Nutrition)
బి) NIO(National Institute of Oceanography)
సి) ICRISAT(International Crops Research Institute for the Semi-Arid Tropics)
డి) NIV(National Institute of Virology)
1) ఎ, డి 2) బి, సి
3) బి, డి 4) ఎ, సి

35. కింది వాటిలో ద్వినామీకరణంలో దేన్ని తిరిగి ఉపయోగించవచ్చు?
1) కుటుంబం 2) ప్రజాతి
3) జాతి 4) తరగతి

36. కింది వాటిలో ‘జాతి’కి సంబంధించి సరికాని వాక్యం ఏది?
1) అంతర ప్రజననం జరుపుకొనే జీవుల సమూహం
2) గతిశీలమైంది 3) స్థిరమైంది
4) ఒకే కేంద్రక నిర్మాణాన్ని కలిగి ఉండే జీవుల సమూహం

37. జతపరచండి.
శాస్త్రవేత్త
a) ఎడ్వర్డ్ జెన్నర్ b) లూయిస్ పాశ్చర్
c) ఎల్లాప్రగడ సుబ్బారావు
d) జోనస్ సాల్క్
ఆవిష్కరణ
i) టెట్రాసైక్లిన్ ii) రేబిస్ వ్యాక్సిన్
iii) పోలియో వ్యాక్సిన్
iv) మశూచి వ్యాక్సిన్
1) a-ii, b-iii, c-iv, d-i
2) a-iv, b-ii, c-i, d-iii
3) a-iv, b-iii, c-i, d-ii
4) a-iii, b-ii, c-i, d-iv

38. కేంద్రకాన్ని ‘సైటో బ్లాస్ట్’ అంటారని ఊహించిన వారెవరు?
1) రాబర్ట్ బ్రౌన్ 2) ష్లీడన్
3) గాల్జీ 4) అరిస్టాటిల్

39. ‘అనాటమీ ఆఫ్ ప్లాంట్స్’ గ్రంథ రచయిత?
1) నెమేమియా గ్రూ
2) రాబర్ట్ బ్రౌన్ 3) ష్వాన్
4) స్టీఫెన్ హేల్స్

40. జతపరచండి.
శాస్త్రవేత్త
a) సర్ రొనాల్డ్ రాస్
b) వాట్సన్, క్రిక్
c) అలెగ్జాండర్ ఫ్లెమింగ్
d) హరగోవింద్ ఖొరానా
నోబెల్ బహుమతి పొందిన సంవత్సరం
i) 1902 ii) 1968
iii) 1945 iv) 1962
1) a-i, b-iv c-iii, d-ii
2) a-iv, b-ii, c-i, d-iii
3) a-iv, b-iii, c-i, d-ii
4) a-iii, b-ii, c-i, d-iv

41. జతపరచండి.
శాస్త్రవేత్త
a) డార్విన్
b) చార్లెస్ లయెల్ c) మాల్థస్
d) రుడాల్ఫ్ విర్చోవ్
గ్రంథం
i) అమ్నిస్ సెల్యూలా డే సెల్యులే
ii) ఆరిజిన్ ఆఫ్ స్పీసిస్
iii) ప్రిన్సిపుల్స్ ఆఫ్ జియాలజీ
iv) ఆన్ ది ప్రిన్సిపుల్స్ ఆఫ్ పాపులేషన్
1) a-i, b-iv c-iii, d-ii
2) a-iv, b-ii, c-i, d-iii
3) a-ii, b-iii, c-iv, d-i
4) a-iii, b-ii, c-i, d-iv

42. జోనాస్ సాల్క్, అల్బర్ట్ సాబిన్ అనే శాస్త్రవేత్తలు ఏ వ్యాధి నివారణకు కృషి చేశారు?
1) కేన్సర్ 2) టైఫాయిడ్
3) పోలియో 4) డెంగ్యూ

43. జీవ పరిణామానికి ఉపయోగపడే, భూమి మీద వదిలిన గతించిన జీవుల అవశేష నిదర్శనాలు? *(TET - 2011)*
1) ఇంధనాలు
2) ఎముకలు 3) పాదముద్రలు
4) శిలాజాలు

44. వృక్షాల ఫలదీకరణను పరీక్ష నాళికల్లో జరిపే పద్ధతిని కనుగొన్న భారతీయ శాస్త్రవేత్త? *(DSC- 2008)*
1) పంచానన్ మహేశ్వరి
2) టి.ఎస్. వెంకట్రామన్
3) బీర్బల్ సహానీ
4) ఎం.ఎస్. స్వామినాథన్

45. జంతు కణాలకు కణకవచం ఉండదని కనుగొన్న వారెవరు? *(DSC- 2008)*
1) రుడాల్ఫ్ విర్చోవ్
2) థియొడర్ ష్వాన్
3) లివెన్ హుక్ 4) లూయిస్ పాశ్చర్

46. ఒక శాస్త్రవేత్త తన పరిశోధనల కోసం HC*l* లాంటి ఆమ్ల మాధ్యమంలో కూడా నివసించగలిగే ఏకకణ జీవులను కనుగొన్నాడు. అవి ఏ రాజ్యానికి చెందినవి? *(TET- 2011)*
1) ప్రొటిస్టా 2) మొనీరా
3) ప్లాంటె 4) ఫంజి

47. పృష్ఠవంశం లేకుండా ఉండి అనేక వ్యాధులను వ్యాప్తి చేసే జంతువులు ఎక్కువగా ఏ వర్గానికి చెందుతాయి? *(TET- 2011)*
1) మమ్మేలియా
2) ఆర్థ్రోపొడ 3) ప్రోటోజోవా
4) నెమటోడ

48. జీవశాస్త్ర పరిశీలనలో శాస్త్రీయ విధానాన్ని అవలంబించిన వారెవరు? *(DSC- 2006)*
1) సర్ రోనాల్డ్ రాస్
2) లూయిస్ పాశ్చర్ 3) అరిస్టాటిల్
4) ఆంటోనీ వాన్ లివెన్ హుక్

49. ‘మున్‌జెల్లి’ ఏ వర్గానికి చెందింది? *(DSC- 2004)*
1) పొరిఫెర 2) టినోఫొర
3) ఇఖైనోడర్మట 4) నెమటోడ

50. ‘స్లైమ్‌మోల్డ్స్’ ఏ రాజ్యానికి చెందినవి? *(DSC- 2004)*
1) ఎనిమేలియా 2) ప్రొటిస్టా
3) ఫంజి 4) మొనీరా

సమాధానాలు

1) 3	2) 3	3) 2	4) 3	5) 3
6) 3	7) 1	8) 3	9) 2	10) 4
11) 3	12) 1	13) 1	14) 1	15) 3
16) 4	17) 3	18) 2	19) 1	20) 2
21) 1	22) 3	23) 1	24) 1	25) 3
26) 4	27) 3	28) 4	29) 4	30) 3
31) 2	32) 2	33) 3	34) 4	35) 3
36) 3	37) 2	38) 2	39) 1	40) 1
41) 3	42) 3	43) 4	44) 1	45) 2
46) 2	47) 2	48) 3	49) 2	50) 3



నాన్నా చెప్పవా

నీటిలో వేస్తే పేలే పదార్థాలు కూడా ఉంటాయా?



నీరు అన్ని రకాల మంటల్ని ఆర్పగల్గుతుందని చాలామంది అనుకుంటుంటారు. అలాగే నీటిలో ఏ పదార్థమూ మండదని కూడా భావిస్తుంటారు. కాని, ఇవి రెండూ నిజాలు కాదు.

నీటికి సంబంధించిన ఒక చిత్రమైన విషయమేమిటంటే ప్రతినీటి అణువు (H_2O)...ఒక ఆక్సిజన్, రెండు హైడ్రోజన్ పరమాణువులతో కలిసి రూపొందుతుంది. ఈ రెండు పదా ర్థాలూ వాయురూపంలో ఉన్నప్పుడు (విడివిడిగా) ఒకటి భగ్గున మండే స్వభావాన్ని (హైడ్రోజన్), మరొకటి భగ్గున మండించే స్వభావాన్ని చూపిస్తాయి. కాని, ఇవి రెండూ కలిసి నీటి అణువులుగా రూపొందినప్పుడు మాత్రం అలాంటి ధర్మాన్ని చూపించవు సరికదా, వివిధ రకాల మంటలను ఆర్పేందుకు కూడా ఉపయోగపడతాయి. మంటలను ఆర్పడం కోసం మనం వుపయోగించే నీరు ఆ మంటల నుంచి వేడిని లేక ఉష్ణశక్తిని గ్రహించి నీటి ఆవిరిగా మారిపోతుంది. దీని వల్ల మంటలు చల్లారి తగ్గుముఖం పడతాయి.

పెట్రోలు, కిరోసిన్ లాంటి కొన్ని పదార్థాలు నీటిలో ఉన్నప్పటికీ మండుతాయన్న సంగతి అందరికీ తెలిసిందే. అలాంటి పదార్థాలు నీటిలో కలవకుండా, దానిపై తేలుతూ ఉండటం వల్లనే ఇలాంటిది సాధ్యమవుతుంది. ఇకపోతే సోడియం, పొటాషియం, రుబీడియం, క్యాసియం వంటి కొన్ని క్షారలోహాలు నీటితో చాలా వేగంగా రసాయనిక చర్య జరుపుతాయి. దాని ఫలితంగా అలాంటి పదార్థాలను నీటిలో వేయగానే పేలుడు సంభవిస్తుంది. అందుకే, ఇలాంటిది జరగకుండా చూసేందుకై సోడియం, పొటాషియం లాంటి పదార్థాలని ఏదైనా తైలంలో భద్రపరుస్తారు.


అంకెలు కలపండి రంగులు వేయండి







ఈ రెండు బొమ్మల మధ్య 5 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.



→ నుండి లోపలికి వెళ్లి → నుండి బయటకు రావాలి. దారి కనుక్కోండి.

మీకు తెలుసా?

సూర్యునికన్న మిగతా గ్రహాలు బాగా చిన్నవా?




ప్రస్తుతం మనం నివసిస్తున్న మన సౌరమండలానికి సంబంధించిన చాలా చాలా ఆశ్చర్యం కలిగించే అంశాలలో ఒకటేమిటంటే..... ఇందులో ఉన్న గ్రహాలు, ఉపగ్రహాలు, ఆస్టరాయిడ్లు (గ్రహశకలాలు), తోకచుక్కలు, నక్షత్ర ధూళి, ఇంకా ఇతర ఖగోళ పదార్థాలు–వీటన్నిటి ద్రవ్యరాశి కలిపి మొత్తం సౌర మండలం ద్రవ్యరాశిలో 1 శాతం కూడా లేదు. చాలా ఆశ్చర్యంగా అన్పిస్తుంది కదూ? అయినా ఇది నిజం.


సౌర మండలంలోని మొత్తం ఖగోళ నిర్మాణాల ద్రవ్యరాశిలో 99.86 శాతం కేవలం ఒక్క సూర్యుడి లోనే వుంది. అందుకే సూర్యుడి గురుత్వాకర్షణ శక్తి కొన్ని వేల కిలోమీటర్ల దాకా తన ప్రభావాన్ని చూపించగల్గుతోంది. మొత్తానికి మిగిలిన 0.14 శాతం ద్రవ్యరాశి మాత్రమే మిగిలిన అన్ని ఖగోళ పదార్థాలకు పంచబడింది.

సౌరమండలంలో సూర్యుడి ద్రవ్యరాశి పోగా మిగిలిన దాంట్లో మళ్లీ 71 శాతం ఒక్క గురుగ్రహంలోను, 21 శాతం ఒక్క శని గ్రహంలోనూ వుంది. అంటే సూర్యుణ్ణి పక్కన పెట్టగా మిగిలిన దాంట్లో 92 శాతాన్ని ఈ రెండు గ్రహాలే కైవసం చేసుకున్నాయన్న మాట. ఇదిపోగా మిగిలిన 8 శాతం ద్రవ్యరాశి...ఇతర గ్రహాలు, ఉపగ్రహాలు, తోకచుక్కలు, క్యూపర్‌బెల్ట్ వస్తువులు తదితర అన్ని ఖగోళ నిర్మాణాలకు పంచబడిందన్నమాట! బుధుడు, కుజుడు – ఈ రెండు గ్రహాల్లో ఉన్న పదార్థం కేవలం 0.1 శాతం మాత్రమే. భూమి ద్రవ్యరాశి దీనికి మరో 6 రెట్లు ఎక్కువ (0.6 శాతం). ఈ లెక్కన మన గ్రహాలు, ఉపగ్రహాలు వంటి వాటిని సూర్యుడితో పోలిస్తే అవి ఎంత చిన్నగా వుంటాయో, వాటిలో ఎంత తక్కువ పదార్థం వుంటుందో మీరే ఊహించుకోవచ్చు.

ఎడమవైపున ఉన్న బొమ్మను చూస్తూ కుడివైపున బొమ్మ గీయండి



పూరించండి






పైన కొన్ని బాక్స్‌లు, వాటి కింద కొన్ని బొమ్మలున్నాయి. ప్రతి బొమ్మ ఇంగ్లీషు పేరును మొదటి అక్షరంతో పజిల్‌ను పూర్తిచేయండి. పూర్తయ్యాక వచ్చే పదం మనకు ఎడమవైపున కనిపించే బొమ్మ ఇంగ్లిష్ పదం అవుతుంది. ట్రై చేయండి చూద్దాం!











పట్టుతప్పితే ముప్పే..!

గ్యాస్ ఏజెన్సీల నుంచి సిలిండర్‌ను ఇంటికి తీసుకొచ్చే క్రమంలో పలువురు వినియోగదారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ప్రమాదం అని తెలిసినా.. బైక్ పెట్రోల్ ట్యాంకుపై, సైడ్ హ్యాంగర్‌కు తగిలించుకుని వెళ్తున్నారు. ప్రయాణ సమయంలో పట్టుతప్పితే పెద్ద ముప్పు వాటిల్లుతుందని పలువురు ఆందోళనకు గురవుతున్నారు. జనగామలో గురువారం ఇలాంటి దృశ్యాలు 'సాక్షి' కెమెరాకు చిక్కాయి.

-సాక్షి, ఫొటోగ్రాఫర్ జనగామ

కట్టుడు అయితదా..!

ఇంకా పూర్తికాని బొంగుల వాగు బ్రిడ్జి పనులు

- సమీపిస్తున్న మేడారం మహాజాతర
- హైవేపై నిత్యం పెరుగుతున్న ట్రాఫిక్
- ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు
- పట్టించుకోని ఎన్‌హెచ్, ఆర్‌అండ్‌బీ అధికారులు





అసంపూర్తిగా ఉన్న బొంగుల వాగు బ్రిడ్జి పనులు, ఇరుగ్గా ఉన్న బ్రిడ్జిపై నుంచి వెళ్తున్న వాహనాలు

స్టేషన్‌ఘన్‌పూర్: ప్రతి రెండేళ్లకోసారి జరిగే మేడారం శ్రీ సమ్మక్క,సారలమ్మ జాతరకు గడువు సమీపిస్తున్నప్పటికీ జాతీయ రహదారి విస్తరణ పనుల్లో జాప్యం జరుగుతోంది. అధికారుల నిర్లక్ష్యం, ప్రజాప్రతినిధుల పట్టింపులేనితనంతో స్టేషన్ ఘన్‌పూర్ శివారు బొంగులవాగు వద్ద చేపట్టిన బ్రిడ్జి పనులు నత్తనడకన సాగుతున్నాయి. మేడారం మహాజాతర ఈనెల 31, ఫిబ్రవరి 1, 2 తేదీల్లో జరుగనుండగా, ఇప్పటి నుంచే ప్రజలు అధిక సంఖ్యలో వివిధ వాహనాల్లో తరలివెళ్తున్నారు. మేడారం వెళ్లి మొక్కులు చెల్లించుకునే వారు ముందస్తుగా ఆనవాయితీ ప్రకారం వేములవాడ రాజ న్న సన్నిధికి వెళ్లి దర్శనం చేసుకుంటారు. ఈ క్రమంలో అటు వేములవాడ, ఇటు మేడారం భక్తులతో జాతీయ రహదారి నిత్యం రద్దీగా మారింది. ప్రధానంగా రోడ్డు విస్తరణ పనులతో స్టేషన్‌ఘన్‌పూర్‌లో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా మారింది. జాతర వరకు కూడా బొంగులవాగు వద్ద రోడ్డు, బ్రిడ్జి పనులు పూర్తయ్యే అవకాశాలు కనిపించడం లేదు. దాంతో ట్రాఫిక్ సమస్య తీవ్రతరం కానుందని పోలీసు అధికారులు భావిస్తున్నారు. ఈ క్రమంలో బొంగుల వాగు వద్ద డైవర్షన్ రోడ్డును ఏర్పా టు చేయాలని పోలీసులతో పాటు ప్రయాణికులు కోరుతున్నారు. లేనిపక్షంలో ట్రాఫిక్ రద్దీతో పాటు రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలున్నాయి. సంబం ధిత అధికారులు తక్షణమే స్పందించి వారం రోజు ల్లోగా డైవర్షన్ రోడ్డును ఏర్పాటు చేస్తే ప్రయాణికులకు సౌకర్యంగా ఉంటుంది.

డైవర్షన్ రోడ్డును ఏర్పాటు చేయాలి..



బొంగులవాగు వద్ద డైవర్షన్ రోడ్డును ఏర్పాటు చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలి. లేనిపక్షంలో ఇరుకైన బ్రిడ్జి రోడ్డు వద్ద ప్రయాణికులకు ట్రాఫిక్ తిప్పలు తప్పేలా లేవు. అధికారులు పట్టించుకోని పక్షంలో సీపీఎం ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతాం.

- గోనెల వెంకన్న, సీపీఎం పట్టణ కార్యదర్శి, స్టేషన్‌ఘన్‌పూర్

బ్రిడ్జి నిర్మాణ పనుల్లో జాప్యం వీడాలి..



జాతీయ రహదారి విస్తరణ పనుల్లో సంబంధిత అధికారులు తీవ్ర జాప్యం చేస్తున్నారు. మేడారం జాతర సమీపిస్తున్నా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. జాతరకు తెలుగు, ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో వస్తుంటారు. పనులు త్వరితగతిన పనులు పూర్తి చేయాలి.

- సదానందం, బీజేపీ మండల అధ్యక్షుడు

సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాం..



బొంగులవాగు బ్రిడ్జి వద్ద ట్రాఫిక్ సమస్య తీవ్రమయ్యే అవకాశాలున్నాయి. ఈ విషయాన్ని ఎన్‌హెచ్, ఎల్ అండ్‌టీ అధికారుల దృష్టికి తీసుకెళ్లాం. మూడు రోజుల ఆయా మేనేజర్లతో కలిసి బ్రిడ్జిని పరిశీలించాం. డైవర్షన్ రోడ్డు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటా మని ఎల్‌అండ్‌టీ మేనేజర్ల భరోసా ఇచ్చారు.

- రావుల నరేందర్, స్టేషన్‌ఘన్‌పూర్ సీఐ

మెరుగైన సేవలు అందించాలి

- జిల్లా విద్యాశాఖాధికారి యాదయ్య



మోడల్ స్కూల్ విద్యార్థులతో మాట్లాడుతున్న డీఈఓ యాదయ్య

లింగాలఘణపురం: పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన సేవలు అందించే విధంగా స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీలు పనిచేయాలని డీఈఓ యాదయ్య సూచించారు. మండలంలోని మోడల్ స్కూల్‌లో గురువారం మండల ఎస్‌ఎంసీ చైర్మన్లతో సమావేశం నిర్వహించారు. ఎంఈఓ చంద్రారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో డీఈఓ మాట్లాడుతూ నాణ్యమైన భోజనం, నీటి వసతి ఉండే విధంగా కమిటీలు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. అదే విధంగా పదో తరగతి విద్యార్థులకు పరీక్షలంటే భయం ఉండకుండా చూడాలన్నారు. పరీక్షలు సీసీ కెమెరాల ఏర్పాటుతో ఏదో జరుగుతుందనే ఆందోళన చెందకుండా నిర్భయంగా ఎప్పటిలాగే రాయాలని సూచించారు. విద్యార్థులు క్రమశిక్షణతో ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని చదువుకోవాలని సూచించారు. ఆయన వెంట మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ పుష్పకుమారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జిల్లా అథ్లెటిక్స్ ఎంపిక పోటీలు ప్రారంభం

జనగామ అర్బన్: జనగామ మినీస్టేడియంలో జిల్లాస్థాయి అథ్లెటిక్స్ ఎంపిక పోటీలను జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు పెద్ది వెంకటనారాయణ గురువారం ప్రారంభించారు. నాలుగో తెలంగాణ స్టేట్ అథ్లెటిక్స్ సెలక్షన్‌లో భాగంగా జిల్లాలోని అండర్–10, 12, 14 బాలబాలికల కోసం ఎంపికలు నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులు ఈనెల 7,8,9 తేదీల్లో హైదరాబాద్ గచ్చిబౌలిలో నిర్వహించబోయే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని చెప్పారు. కార్యక్రమంలో అథ్లెటిక్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, సెక్రటరీ జి.మనోజ్‌కుమార్, చంద్రశేఖర్‌రెడ్డి, అశోక్, రంజిత్, కిరణ్, ప్రవీణ్‌రెడ్డి, సురేష్, కిష్టయ్య, సుధారాణి, వ్యాయామ ఉపాధ్యాయులతో పాటు సుమారు 600 మంది విద్యార్థులు పాల్గొన్నారు.



బస్ షెల్టర్‌ను మరమ్మతు చేయరూ..



పెద్దవంగర: మండలంలోని చిన్నవంగరలో ప్రయాణికుల సౌకర్యార్థం నిర్మించిన బస్ షెల్టర్‌పైన ఏర్పాటు చేసిన సిమెంట్ రేకులు విరిగిపోయాయి. దాంతో ప్రయాణికులు షెల్టర్‌లో నిల్చోవడం లేదు. బస్ షెల్టర్‌పై కప్పు ఏర్పాటు చేయాలి. ఆర్టీసీ అధికారులు చొరవ తీసుకోవాలి.

వాట్సప్ చేయండి

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా నంబర్ : 9989758015

పోస్టుమార్టం సేవలు ఎప్పుడో?

- పాలకుర్తి పీహెచ్‌సీలో అసంపూర్తిగా పనులు
- బిల్లులు రాక నిలిపివేసిన కాంట్రాక్టర్
- దూర భారంతో ప్రజల ఇబ్బందులు


అసంపూర్తిగా ఉన్న పోస్టుమార్టం భవన నిర్మాణం

పాలకుర్తి: పాలకుర్తి పీహెచ్‌సీ పరిధిలో 2016లో ప్రారంభమైన పోస్టుమార్టం భవన నిర్మాణ పనులు నేటికీ పూర్తికాలేదు. ఎమ్మెల్యే సహకారంతో నిధులు వచ్చి సకాలంలో పనులు ప్రారంభమైనా కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించడంలో జాప్యం కావడంతో కాంట్రాక్టర్ పనులు నిలిపివేశాడు. 90 శాతం పనలు పూర్తయి మిగితా పనులకు మోక్షం లభించడం లేదు. అధికారులు స్పందించి పనులు పూర్తయ్యేలా చర్య తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

దూరభారంతో ఇక్కట్లు

పాలకుర్తి, కొడకండ్ల, దేవరుప్పుల మండలాల పరిధిలో ప్రమాదవశాత్తు మృతి చెందిన వారి శవాలకు ప్రస్తుతం జనగామ ఏరియా వైద్యశాలలో పోస్టుమార్టం నిర్వహిస్తున్నారు. సుమారు 40 నుంచి 50 కిలోమీటర్ల దూరంలో ఉన్న జనగామలో పోస్టుమార్టం నిర్వహిస్తుండడంతో మృతి చెందిన వారి బంధువులు అవస్థలు పడుతున్నారు. శవాలను మోసుకెళ్లేందుకు వాహనాలు దొరకక పోవడం, ఒకవేళ దొరికినా అధిక రేట్లు డిమాండ్ చేయడం లాంటి ఇబ్బందులతో బాధితులు సతమతమవతున్నారు. దీంతో రూ.10 వేల వరకు అదనపు భారమవుతోంది.

ఆర్థిక భారం తగ్గించేందుకు చర్యలు

మూడు మండలాలకు కేంద్రంగా ఉన్న పాలకుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పోస్టుమార్టం కేంద్రం ఏర్పాటు చేస్తే స్థానికులకు ఆర్థిక భారం తగ్గించవచ్చని భావించిన ఎమ్మెల్యే దయాకర్‌రావు పోస్టుమార్టం భవనం నిర్మాణానికి రూ.10 లక్షలు నిధులు మంజూరు చేయించారు. 2016 సెప్టెంబర్ 19న భవన నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. నేటికి 90 శాతం పనులు పూర్తయ్యాయి. కానీ బిల్లుల చెల్లింపుల్లో ఆలస్యం కావడంతో మిగితా పనులు కొనసాగడం లేదు. ఏడాదిన్నర కావస్తున్నా పోస్టుమార్టం సేవలు అందుబాటులోకి రాలేదు. దీంతో పాలకుర్తి, కొడకండ్ల, దేవరుప్పుల మండలాల ప్రజలు అవస్థలు పడుతున్నారు. ఇప్పటికైనా పనులు పూర్తి చేసి సేవలు అందుబాటులోకి తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు.

బిల్లులు చెల్లించలేదు



పోస్టుమార్టం భవనం నిర్మాణానికి ఫైనాన్స్ అప్రూవల్ లేకుండానే టెండర్ నిర్వహించారు. 15 నెలల నుంచి సంబంధిత గ్రాంటు ప్రభుత్వం నుంచి రాలేదు. 90 శాతం పనులు పూర్తి చేశాను. సుమారు రూ. 9 లక్షలు పెట్టుబడి పెట్టి నష్ట పోయాను. సెక్రటేరియట్‌లో వైద్య శాఖ మంత్రి లక్ష్మారెడ్డిని 4 సార్లు కలిసినా ఫలితం లేదు.

– సురేష్ కుమార్, కాంట్రాక్టర్

జిల్లా అధికారులకు సమాచారం ఇచ్చాం



పోస్టు మార్టం గది నిర్మాణ పనులు ప్రారంభమై 15 నెలలవుతోంది. 90 శాతం పనులు పూర్తయ్యాయి. బిల్లులు రాక పనులు నిలిచిపోయిన విషయాన్ని జిల్లా వైద్యాధికారులకు సమాచారం ఇచ్చాం.

– డాక్టర్ లింగమూర్తి, వైద్యాధికారి, పాలకుర్తి

న్యూస్ బాక్స్

మూఢ నమ్మకాలను నమ్మొద్దు


మాట్లాడుతున్న ఏసీపీ మధుసూదన్

పాలకుర్తి: గ్రామీణ ప్రాంతాల్లో మూఢ నమ్మకాలను ఆసరా చేసుకుని కొందరు అమాయక ప్రజలను మోసగిస్తున్నారని, వారిని నమ్మి మోసపోవద్దని వర్ధన్నపేట ఏసీపీ మధుసూదన్ అన్నారు. బమ్మెర శివారు దుబ్బ తండాలో బుధవారం రాత్రి మూఢ విశ్వాసాల పేరుతో జరుగుతున్న మోసాలను జాగృతి కళా బృందం ప్రదర్శనలో వివరించారు. కార్యక్రమంలో సీఐ కరుణాసాగర్ రెడ్డి, ఎస్సై నీలోజు వెంకటేశ్వర్లు, తండా వాసులు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి గ్రామజ్యోతి కమిటీలకు శిక్షణ

కొడకండ్ల: ఉమ్మడి కొడకండ్ల మండలంలోని 17 గ్రామ పంచాయతీల్లోని గ్రామజ్యోతి కమిటీలకు శుక్రవారం నుంచి శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఇన్‌చార్జి ఎంపీడీఓ కవికుమార్ తెలిపారు. ప్రత్యేక శిక్షణ పొందిన ట్రైనర్స్ గ్రామాల అభివృద్ధిపై కమిటీ సభ్యులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. 5న నర్సింగాపురం, 6న ఏడునూతుల, 8న పాకాల, 9న కొడకండ్ల, 10న మొండ్రాయి, 11న రామవరం , 12న లక్ష్మక్కపెల్లి, 16న రామన్నగూడెం, 17న రంగాపురం, 18న గంట్లకుంట, 19న పోచంపెల్లి, 20న అవుతాపురం, 22న రేగుల, 23న ఉప్పరగూడెం, 24న పెద్దవంగర, 25న వడ్డేకొత్తపెల్లి, 27న కొరిపెల్లిలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు.

మరిన్ని జోన్ వార్తలు 12లో

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలి

- డీఎస్పీ రాజారత్నం


మాట్లాడుతున్న డీఎస్పీ రాజారత్నం

తొర్రూరు రూరల్: విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని వాటి సాకారం దిశగా కృషి చేయాలని తొర్రూరు డీఎస్పీ రాజారత్నం పేర్కొన్నారు. గురువారం మండలంలోని చెర్లపాలెం గ్రామ ఉన్నత పాఠశాలలో ఎన్‌ఆర్‌ఐ డాక్టర్ అనుమాండ్ల రాజేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు రాజేందర్‌రెడ్డి విరాళంగా అందించిన రూ. 30 వేలు నగదు ప్రోత్సాహకాలను డీఎస్పీ అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో పుట్టిన రాజేందర్‌రెడ్డి ఉన్నత లక్ష్యాన్ని ఏర్పర్చుకొని ఉత్తమ వైద్యుడిగా అమెరికాలో స్థిరపడ్డారన్నారు. పుట్టిన ఊరును మరవకుండా సేవలందించడం గర్వకారణమన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ వెంకట్‌రెడ్డి, ఎంఈఓ బుచ్చయ్య, సర్పంచ్ ముత్తయ్య, ఏఎంసీ చైర్మన్ సరేందర్‌రెడ్డి, పాఠశాల హెచ్‌ఎం తండా ప్రభాకర్, రైతు సమన్వయ సమితి కో ఆర్డినేటర్ దేవేందర్‌రెడ్డి, డాక్టర్ వెంకట్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కోలుకొండ వీఆర్వోపై చర్య తీసుకోవాలి

దేవరుప్పుల: కోలుకొండలో జరుగుతున్న భూదురాక్రమణలపై పోరాడుతున్న ఇల్లందుల శ్రీనుపై స్థానిక వీఆర్వో ప్రవీణ్‌రెడ్డి అనుచితంగా వ్యవహరించి దూషించిన విషయమై చర్యలు తీసుకోవాలని పౌరహక్కుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దండబోయన రంజిత్, సహాయకార్యదర్శి కొంపెల్లి శ్రీనివాస్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ విషయమై మండల తహసీల్దార్ వీరాస్వామికి ఫిర్యాదు చేసినట్టు పేర్కొన్నారు.

ఉపాధ్యాయురాలికి సన్మానం


అవార్డు అందుకుంటున్న విజయలక్ష్మి

పెద్దవంగర: ఉత్తమ విద్యాబోధన, అంకిత భావాలతో చేపట్టిన బాధ్యతలకు గాను మండలంలోని అవుతాపురం ఉన్నత పాఠశాలకు చెందిన మహిళా ఉపాధ్యాయురాలు డీ విజయలక్ష్మిని ఉత్తమ ఉపాధ్యాయులుగా గుర్తించింది. ఈ మేరకు బుధవారం సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని జాయింట్ కలెక్టర్ దామోదర్ రెడ్డి, ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌ల చేతుల మీదుగా సావిత్రిబాయి పూలే అవార్డు అందుకొని, సన్మానం పొందారు. హెచ్‌ఎం భిక్షపతి, పాఠశాల ఉపాధ్యాయులు సధ్యరాణి, రవీందర్, రాధాదేవి, కె అశోక్, ఎస్‌ఎంసీ చైర్మన్ బొమ్మెర బోయిన రాజు, తదితరులు అభినందనలు తెలిపారు.

రేపటి నుంచి జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు

పాలకుర్తి: మండలంలోని వావిలాలలో 6 నుంచి జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించడం జరుగుతుందని ఆర్గనైజేషన్ ప్రతినిధి గంట రవీందర్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ క్రీడాకారులను ప్రోత్సహించాలనే పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.



వెండితెర



తొర్రూరు సినిమాలు
వెంకటేశ్వర:ఖాకి – 8978044593
రామకృష్ణ:కేరాఫ్ సూర్య – 9440480076
అశ్విని: స్నేహమేరా జీవితం – 9848005216
పాలకుర్తి:తిరుమల పిక్చర్ ప్యాలెస్– పీఎస్వీ గరుడవేగ – 9676062114

12 గంటల కరెంటే ఇవ్వాలి



సింగరాజుపల్లిలో సూర్యాపేట రహదారిపై రైతుల రాస్తారోకో దృశ్యం

దేవరుప్పుల: ఆచరణలో సాధ్యంకాని హామీలతో రైతులను మభ్యపెట్టవద్దని.. 24 గంటల కరెంటు సరఫరా వద్దని.. 12 గంటలే చాలని సింగరాజుపల్లిలో సూర్యాపేట రహదారిపై తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు గురువారం రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా ఆ సంఘం మండల కార్యదర్శి సొప్పరి బాలస్వామి మాట్లాడుతూ తెలంగాణలోని భూగర్భజలాలు స్థితిగతులను పరిగణలోకి తీసుకొని రెండు షిఫ్టుల పద్ధతుల్లో మొత్తం 12 గంటల కరెంటు వ్యవసాయానికి సరఫరా చేయాలన్నారు. అలాకాకుండా ప్రజలను పక్కదారి పట్టించేందుకు 24 గంటలనీ చెప్పే మోసపూరిత విధానాలుగా అభివర్ణించారు. కార్యక్రమంలో టీమాస్ జిల్లా నాయకులు వెంకట్రాజం, ఎస్ రమేష్, లేగ రాంమోహన్‌రెడ్డి, సీఐటీయు మండల కార్యదర్శి పయ్యావుల బిక్షపతి, చిటుకుల రంగారెడ్డి, వడ్లకొండ సత్తయ్య, సైదుల్‌రెడ్డి, కాసర్ల చంద్రారెడ్డి, సోమిరెడ్డి, రాజు, మహేందర్, లాలు, యాదిగరి తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకార్మికుడి కుటుంబానికి ఆర్థిక సాయం

పాలకుర్తి: మండలంలోని వల్మిడి గ్రామానికి చెందిన నీరటి యాకయ్య రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. గురువారం మత్స్యపారిశ్రామిక సహకార సొసైటీ ఆధ్వర్యంలో మృతుడి కుటుంబ సభ్యులకు రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా మత్స్యపారిశ్రామిక సహకార సొసైటీ ఉపాధ్యక్షులు చింతల యాదగిరి, డైరెక్టర్ నీల రాజు, ముదిరాజ్ మహాసభ జిల్లా అద్యక్షుడు నీల గట్టయ్య, జిల్లా ప్రచార కార్యదర్శి ఇట్టబోయిన రమేశ్, నియోజకవర్గ ఇన్‌చార్జి చిక్కుడు రాములు, మండల అధ్యక్షుడు మాచర్ల ఎల్లయ్య, వల్మిడి సొసైటీ అద్యక్షుడు నీరటి చంద్రయ్య, సోమయ్య, సత్తయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

'ఎన్నికల హామీలు విస్మరించిన ప్రభుత్వం'

పాలకుర్తి టౌన్: రాష్ట్రంలో ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన హామీలను టీఆర్‌ఎస్ ప్రభుత్వం విస్మరించిందని సీపీఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి డి. రాజేశ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఆ పార్టీ ఉమ్మడి జిల్లా కార్యదర్శి చిలుముల్ల లెనిన్ అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాజేశ్ మాట్లాడుతూ దళితులకు మూడెకరాల భూమి పంపిణీ, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు ఔట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంటు చేయడం, రైతులకు గిట్టుబాటు ధర కల్పించడం వంటి హామీలు నెరవేర్చడంలో విఫలమయ్యాడన్నారు. సమావేశంలో సుధామల్ల, భాస్కర్, గీతాంజలి తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం నుంచి చేరికలు..

మండ కేంద్రంలో సీపీఎం పార్టీకి చెందిన నాయకుడు మామిండ్ల రమేశ్; జీడి సోమయ్య, సారయ్యలు సీపీఐఎం లిబరేషన్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి రాజేశ్ వారిని ఆహ్వానించారు.

రోడ్డు నాణ్యతగా ఉంటేనే బిల్లుల చెల్లింపు

తొర్రూరు: కొత్తగా ఏర్పాటు చేస్తున్న ఆర్అండ్‌బీ రోడ్డు నాణ్యతగా ఉంటేనే బిల్లులను చెల్లింపు ఉంటుందని క్వాలిటీ కంట్రోల్ అధికారులు లింగయ్య, ఉపేందర్, సుభాష్ చంద్రగౌడ్ అన్నారు. గురువారం మండలంలోని అమ్మాపురం నుంచి అన్నారం వైపు కొత్తగా నిర్మించిన ఆర్అండ్‌బీ రోడ్డు పనులను పరిశీలించారు. రోడ్డు ఏర్పాటులో నాణ్యత పాటించకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అధికారులు మహబ్, రాజేందర్, రవీంద్రనాయక్, చైతన్య పాల్గొన్నారు.

దాడి కేసులో నిందితుడి అరెస్ట్

కొడకండ్ల: దాడి కేసులో నిందితుడిని గురువారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపినట్లు ఎస్సై ఎంబాడి సత్యనారాయణ తెలిపారు. పాకాల గ్రామానికి చెందిన కన్నెబోయిన మహిపాల్‌పై అదే గ్రామానికి చెందిన దేశబోయిన అయిలుమల్లు పాత కక్షలతో దాడి చేసి గాయపర్చినందున అతన్ని రిమాండ్‌కు పంపినట్లు ఎస్సై తెలిపారు.

మంచు కురిసే వేళలో....

పెద్దవంగర: ఇళ్లపై దుప్పటి మాదిరిగా పడుతున్న మంచు పొరలు చీల్చుకుంటూ ఉదయిస్తున్న సూర్యుడు పచ్చని పంట పొలాలపై కురుస్తు ఇలా మండలంలోని పలు గ్రామాల్లోని ప్రజలను పులకింపచేశాయి వీటిని పలువురు ఆసక్తిగా తిలకించారు.



నేడు చీకటాయాపాలెంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం

తొర్రూరు: మండలంలోని చీకటాయాపాలెంలో సమత డిగ్రీ కళాశాలలోని ఎన్ఎస్ఎస్ వారి ఆధ్వర్యంలో ప్రత్యేక శ్రమదాన క్యాంప్‌ను నిర్వహిస్తున్నట్లు కళాశాల కరస్పాండెంట్ కోట రఘునాథ్‌రెడ్డి గురువారం తెలిపారు. సుమారు ఐదురోజులపాటు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

గొల్లపల్లివాగులో ఇసుక తరలించొద్దు

- దొంగపట్టాలు రద్దు చేయాలని మున్పహాడ్ గ్రామస్తుల డిమాండ్

దేవరుప్పుల: డార్క్ ఏరియాగా పరిగణించబడిన మండలంలోని గొల్లపల్లి వాగులో నుంచి ఇసుక తరలిస్తే ఊరుకునేదీ లేదని మున్పహాడ్ గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గురువారం సాయంత్రం ఆ గ్రామ పంచాయతీ(పాత)కూడలీ వద్ద గ్రామస్తులు మూకుమ్మడిగా ఆందోళన చేపడుతూ చట్టం లొసుగుల పేరిట ఇసుక తరలిస్తే సహించేది లేదని హుకుం జారీ చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తుడు పారుపెల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ నిజాం కాలంలో నిర్మించిన గొల్లపల్లి వంతెన ఏరియాను తమదిగా కొందరు చిత్రీకరించి దొంగపట్టాలు పొందారనీ, అలాంటి వ్యక్తులే ఇసుక మాఫియాతో సంబంధాలు పెట్టుకొని అధికారులచే తప్పుడు నివేదికలు తయారు చేయించుకొని ఇసుక అనుమతులు పొందితే రైతుల ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకొని ఎమ్మెల్యే దయాకర్ రావుతోపాటు అఖిలపక్షం నేతలు, పాత్రికేయులు నిజాలను నిగ్గు తేల్చడంతోనే అనుమతులు రద్దు చేయడం జరిగిందన్నారు. అలాంటి వాస్తవాలను తప్పుడుగా చిత్రీకరించే ఇక్కడ సెంటు భూమిలేని వ్యక్తులు కోర్టును సైతం తప్పుదోవ పట్టించి ఇసుక తరలించేందుకు యత్నించే చర్యలను ఎదుర్కొంటామన్నారు. మున్పహాడ్ శివారు వాగులో నుంచి ఇసుక తరలించే విషమమై గ్రామస్తులను కదలించగా ఇలా స్పందించారు.



ఇసుక తరలించొద్దని మాట్లాడుతున్న గ్రామస్తులు

సాగు చేసిన దాఖలాలు లేవు



గొల్లపల్లి వంతెన సమీపంలో వ్యవసాయం చేసిన దాఖలాలు లేవు. ఎవరైతే ఇసుక తరలించేందుకు చూస్తుంద్రో వారి జాగను మా తాత ముత్తాలు కొన్నారు. అలాంటి జాగపక్కకే ఇసుక తీసి ఎలా సాగు చేస్తారు.

- వేల్పుల కొమురయ్య, మున్పహాడ్ రైతు

ఇసుక తీస్తే ఊరుకోం



ఇప్పటీకే వానలు లేక నీళ్ల లేక వ్యవసాయం నాశనం అయింది. వాగు పారితినే కారు పంటలు పండే మాకు. ఊళ్లోనుంచి ఎన్నడో వెళ్లిపోయిన వాళ్ల ఇప్పుడు వాగులో మా భూమి ఉందని ఇసుక అమ్ముకుంటే ఊరుకోం.

- మంద బుచ్చమ్మ, మహిళ రైతు మున్పహాడ్

ఎస్సీలపై వివక్షత విడనాడాలి

దేవరుప్పుల: ఎస్సీ వర్గీకరణపై పాలకవర్గాలు వివక్షత విడనాడాలని ఎమ్మార్పీఎస్ మండల పరిశీలకులు ఇనుముల నర్సయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలోని సూర్యాపేట రహదారిపై మందకృష్ణను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పడమటింటి నర్సింహ్మా, ఆటో యూనియన్ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జీ దండు మదార్. ఎంఎస్ఎఫ్ నాయకులు ఉదయ్,యాదగిరి, శ్రీనివాస్, వేణు, పరుశరాములు, సాగర్, తరుణ్ పాల్గొనగా సీపీఎం, కాంగ్రెస్ నాయకులు సింగారపు రమేష్ ,దొపాటి రవి సంఘీభావం తెలిపారు.



తొర్రూరులో తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

తొర్రూరు: ఎస్సీ వర్గీకరణ సాధనకై ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో డివిజన్ కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించి, తహసీల్దార్‌కు వినతిపత్రాన్ని గురువారం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి వేల్పుల రమేష్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకై కేసీఆర్ ఇచ్చిన హామీని విస్మరిస్తుంటేనే దళిత ఉప ముఖ్యమంత్రిగా ఉన్న కడియం శ్రీహరి దళితుల పక్షాన నిలబడకుండా దొరలకు వత్తాస్ ఫలుకుతూ వ్యవహరిస్తున్నాడని ఆరోపించారు. మండల అధ్యక్షుడు బచ్చలి వెంకన్న, సంకినేని శ్రీనివాస్, కొమ్ము వీరస్వామి, మాంకాళి జగన్, బరిగాల సమ్మయ్య, వెంకటరమణ, ఏల్లయ్య, వెంకటరమణ, అంజనేయులు, యాకయ్య, వెంకన్న, వెంకటేష్, యాకస్వామి, రమేష్, నారాయణ పాల్గొన్నారు.

బంగారు తెలంగాణలో భాగస్వాములు కావాలి

తొర్రూరు: బంగారు తెలంగాణ సాధనలో జాగృతి కార్యకర్తలంతా భాగస్వాములు కావాలని తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు గునిగంటి కమలాకర్ అన్నారు. డివిజన్ కేంద్రంలోని సంఘం కార్యాలయంలో జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న కమలాకర్ మాట్లాడుతూ జాగృతి అధ్యక్షురాలు, ఎంపీ కవిత నాయకత్వంలో పని చేస్తున్న కార్యకర్తలంతా కేసీఆర్ ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న అనేక సంక్షేమ పథకాలపై ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రచారం చేస్తూ ముందుకు వెళ్లవలసిన అవసరం ఉందన్నారు. అనంతరం జాగృతి నియోజకవర్గ కో కన్వీనర్‌గా తాళ్ల మల్లయ్య, పెద్దవంగర మండల కన్వీనర్‌గా నరసింహ స్వామిలను నియమించినట్లు చెప్పారు.

ఎన్‌సీసీ క్యాంపు తనిఖీ

పాలకుర్తి: మండలంలోని గూడూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న ఎన్‌సీసీ క్యాంపు కార్యాలయాన్ని ఎన్‌సీసీ కమాండెంట్ ఫన్‌సల్కార్ గురువారం సందర్శించారు. ఎన్‌సీసీ శిక్షణ పొందుతున్న విద్యార్థులను శిక్షణపై వారికి ఉన్న అవగాహన గురించి అడిగి తెలుసుకున్నారు. క్యాంపు కార్యాలయాన్ని సందర్శించి రిజిస్టర్లు తనిఖీ చేశారు. ఆర్ఎంవై స్వప్నేష్, ఎన్‌సీసీ ఆఫీసర్ విజయ హరి లభాన్, ప్రధానోపాధ్యాయుడు రాంచందర్, విద్యార్థులు పాల్గొన్నారు.

గాలికుంటు టీకాలను సద్వినియోగం చేసుకోవాలి

గుండాల: పశు సంవర్థక శాఖ ఆధ్వర్యంలో స్థానిక పశు వైద్యశాల నిర్వహిస్తున్న ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల పశు వైద్యాధికారి నరేష్ కోరారు. గురువారం మండలంలోని సుద్దాలలో నిర్వహించిన గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా 350 పశువులకు టీకాలు ఇచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ బద్దుల ఐలమ్మ, ఎంపీటీసీ సభ్యుడు బడక మల్లయ్య, మైసయ్య, గోవింద్, కృష్ణ, శ్రీను, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

హలో సాక్షి..

స్టేషన్ ఘన్‌పూర్ : 9866595759
చిల్పూరు : 9705346402
లింగాల ఘణపురం: 9705346398,
రఘునాథపల్లి : 9705346401
జఫర్‌గఢ్ : 9705346434

సాక్షి
జనగామ
శుక్రవారం | జనవరి | 5 | 2018



గుంతలమయంగా సీసీరోడ్లు



చిల్పూరు: గ్రామాల్లో బాగున్న సీసీరోడ్లను మిషన్ భగీరథ పైప్‌లైన్‌లు వేయడానికి తవ్వకాలు జరుపడంతో గుంతల మయంగా మారాయి. దీంతో వాహన చోదకులు ఇబ్బంది పడుతున్నారు. అధికారులు స్పందించి రోడ్లను బాగుచేయాలని ప్రజలు, ప్రయాణికులు కోరుతున్నారు.

వాట్సప్ చేయండి

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా నంబర్ : 97053 46402



ఆర్డీఓ కార్యాలయం వెనుక



బ్యాంకు పక్కన



పోలీస్‌స్టేషన్ రోడ్డు వద్ద

శిథిలమైన పైపులైన్

చిల్పూరు: డివిజన్ కేంద్రంలోని ఆర్డీఓ కార్యాలయం దగ్గరి నుంచి ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల వరకు ఒకే దారిలో తొమ్మిదిచోట్ల తాగునీటి పైపు లీకేజీలు కావడంతో రోడ్డు బురదమయంగా మారుతోంది. ఇదే దారిలో ప్రతి రోజు ఆర్డీఓ, ఎంపీడీఓ, ఈఓపీఆర్డీ, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు తిరుగుతున్నా లీకేజీలను మాత్రం పట్టించుకోవడం లేదు. దీంతో తాగునీరు బురదగా వస్తోందని ఇకనైనా అధికారులు స్పందించి లీకేజీలు లేకుండా చేయాలని కోరుతున్నారు.



దేవాలయం ఎదుట గేట్‌వాల్వ్ లీకేజీ



ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ఎదుట

న్యూస్ బాక్స్

కళాకారుడిగా రాణించిన వెంకటేశ్వర్లు

లింగాలఘణపురం: ప్రభుత్వ ఉద్యోగంతో పాటు కళాకారుడిగా వంగ వెంకటేశ్వర్లు రాణించి పౌరాణిక నాటకాలను ప్రదర్శించడం అభినందనీయమని ఎమ్మెల్యే రాజయ్య అన్నారు. పశుసంవర్ధకశాఖలో లైవ్‌స్టాక్ అసిస్టెంట్‌గా పని చేసి పదవీ విరమణ పొందిన వంగ వెంకటేశ్వర్లు సన్మాన సభ గురువారం శ్రీనివాసనగర్ కాలనీలో జరిగింది. తెలంగాణ నాన్ గెజిటెడ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన సన్మాన టీఆర్‌ఎస్ అధికార ప్రతినిధి నెల్లుట్ల రవీందర్‌రావు అధ్యక్షతన జరిగింది. కార్యక్రమంలో పశు సంవర్ధకశాఖ ఏడీ సదానందం, వైద్యాధికారిణి మాలవిక, అసోసియేషన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



వెంకటేశ్వర్లు దంపతులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే

జిల్లాలను కుదిస్తే ఆందోళనలే

చిల్పూరు: టీఆర్‌ఎస్ ప్రభుత్వం ఆగమేఘాల మీద కొత్త జిల్లాలను ఏర్పాటు చేసి నేడు కుదించే ప్రయత్నాలు చేస్తున్నారని ఒకవేళ జిల్లాలను కుదిస్తే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడ్తామని జిల్లా అధ్యక్షుడు, స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి మునిగాల కల్యాణ్‌రాజ్ అన్నారు. మండల కేంద్రంలో గురువారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన జిల్లాలను కుదించే ప్రసక్తే లేదని చెపుతూ మరోపక్క జిల్లా కలెక్టర్లను మార్చడం వెనుక రహస్యమేమిటన్నారు. కలెక్టర్లను ఆకస్మికంగా ఎందుకు బదిలీ చేశారో బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

గ్రామాలను స్వచ్ఛభారత్‌గా తీర్చిదిద్దాలి

చిల్పూరు: గ్రామాలను స్వచ్ఛభారత్ దిశగా తీర్చిదిద్దాలని అందుకు ప్రజాప్రతినిధులకు ప్రజలు సహకరించాలని ఎంపీడీఓ కుమారస్వామి అన్నారు. మండలంలోని వంగాలపల్లి, చిన్నపెండ్యాల, రాజవరం, నష్కల్ గ్రామాల్లో నీటిపారుదల పారిశుద్ధ్య కార్యక్రమాల్లో భాగంగా సర్పంచ్‌లు భూక్యా సుధాకర్, టి.సమ్మయ్య, బత్తుల వినోద, నంగునూరి రాధికల అధ్యక్షతన వార్డు సభ్యులు, అంగన్‌వాడీలు, ఏఎన్‌ఎంలు, ఆశకార్యకర్తలు, ఫీల్డ్ అసిస్టెంట్లకు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి గ్రామంలో మరుగుదొడ్ల నిర్మాణం ఈసంక్రాంతి వరకు పూర్తిచేయాలని లేనిపక్షంలో ప్రభుత్వ పథకాలను ఎలాంటి ఆదేశాలు ఇవ్వకుండా రద్దుచేయడం జరుగుతుందన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సర్పంచ్ సుధాకర్

సమావేశంలో ఎంపీటీసీ సంపత్, పంచాయతీ కార్యదర్శులు రోక్యా, శ్రీనివాస్, భీమ్‌రాజ్‌లు పాల్గొన్నారు.

ప్రతాప్ నియామకంపై సంబురాలు

జఫర్‌గఢ్: టీఆర్‌ఎస్ నాయకులు రాజారపు ప్రతాప్ రాష్ట్ర మైనార్టీ కమిషన్ వైస్ చైర్మన్‌గా నియమితులు కావడాన్ని హర్షిస్తూ మండల కేంద్రంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, మైనార్టీలు కలిసి గురువారం సంబురాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా బాణసంచాలు పేల్చడంతో పాటు స్వీట్ల పంపిణీ చేపట్టారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు ఎం సోమలక్ష్మి, టీఆర్‌ఎస్ నాయకులు కుల్లా మోహన్‌రావు, ఎం. నర్సింగం, కట్టా రఘుపాల్‌రెడ్డి, గంధం చంద్రమౌళి, అరవీందరావు, జోగు సుధాకర్, బైరి చందు, ఎండి ముజిబ్, అబిబ్‌ఖాన్, రడపాక డానియల్, గబ్బెట కుమారస్వామి, వీరమల్ల సాంబరావు, తదితరులు పాల్గొన్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్: రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ కమిషన్ వైస్ చైర్మన్‌గా రాజారపు ప్రతాప్ నియామకం కావడంపై హర్షం వ్యక్తం చేస్తూ ముస్లీం మైనార్టీ జిల్లా నాయకుడు ఎండీ.జానీపాషా గురువారం మర్యాదపూర్వకంగా ప్రతాప్‌ను కలిశారు. ఈసందర్భంగా ప్రతాప్‌కు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జానీపాషా ఘన్‌పూర్‌లో విలేకరులతో మాట్లాడారు. పదవి ఇవ్వడంపై సీఎం కేసీఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



జఫర్‌గఢ్: సంబురాలు చేసుకుంటున్న నాయకులు

టీడీపీ జెండా గద్దె కూల్చి వేయడం దారుణం

జఫర్‌గఢ్: మండలంలోని ఓబులాపూర్‌లో రోడ్డు వెడల్పు కారణంతో టీడీపీ జెండా గద్దెను కూల్చివేయడం దారుణమని ఆ పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు రాపర్తి యాకయ్య, సీహెచ్ సోమనర్సయ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో గురువారం విలేకరులతో వారు మాట్లాడుతూ ఓబులాపూర్‌లో టీడీపీ జెండా గద్దెను రోడ్డు వెడల్పు కారణంతో సాయిదత్త కన్‌స్ట్రక్షన్ సబ్ కాంట్రాక్టర్ శంకర్, సూపర్‌వైజర్ శ్రీపతిరెడ్డి కూల్చివేశారన్నారు. కొందరి ప్రోత్సాహం వల్లనే టీడీపీ జెండా గద్దె కూల్చివేతకు వారు పాల్పడ్డారన్నారు. కార్యక్రమంలో తెలుగు యువత మండల అధ్యక్షుడు బైరి నాగరాజు, సోమశేఖర్, రమేష్, లింగస్వామి, ఉప్పస్వామి, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రేరణ తరగతులు

జఫర్‌గఢ్: విద్యార్థులల్లో మరింత అవగాహన కల్పించేందుకు గాను వేకువ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో మండలంలోని కూనూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ప్రత్యేకంగా ప్రేరణ తరగతులు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ప్రేరణ స్పాన్సర్ బండి రామకృష్ణ మాట్లాడుతూ జీవితంలో రాణించేందుకు ప్రేరణ తరగతులు ఎంతో ఉపయోగపడుతాయన్నారు. కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు కుందాల రాము, గంగారాజు, చంద్రశేఖర్, ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ, ఉన్నారు.

12
మన స్టేషన్ ఘన్‌పూర్
సాక్షి
జనగామ
శుక్రవారం | జనవరి | 5 | 2018



గ్యాస్ సమాచారం

రఘునాథపల్లి: భారత్ గ్యాస్ 04న బుక్ చేసుకున్న వినియోగదారులకు నవంబర్ 10న గ్రామీణ ప్రాంతాల వారికి 12వ తేదీన అందజేస్తారు. ఫోన్ : 08716 230884

జఫర్‌గఢ్: హెచ్‌పీ గ్యాస్ 04న బుక్ చేసుకున్న వినియోగదారులకు నవంబర్ 11న గ్రామీణ ప్రాంతాల వారికి 13న అందజేస్తారు. ఫోన్ : 08711 230337

ఆటో యూనియన్ నూతన కమిటీ

లింగాలఘణపురం: లింగాలఘణపురం గ్రామ ఆటో యూనియన్ నూతన కమిటీని గురువారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బోయిని వీరస్వామి, ఉపాధ్యక్షుడిగా బోయిని ఎల్లయ్య, ప్రధాన కార్యదర్శిగా బెజ్జం చంద్రయ్య, సభ్యులుగా కృష్ణ, నరేష్, మహేష్, ఆంజనేయులు, గౌరవ అధ్యక్షులుగా నీలం మోహన్, బోయిని మల్లేశంలను ఎన్నుకున్నారు.

కాల్వ వేశారు.. మట్టి తీయడం మరిచారు

చిల్పూరు: మండలంలోని శ్రీపతిపల్లిలో రెండు నెలల క్రితం రోడ్డు వెంట కాల్వ నిర్మాణానికి గోతులు తవ్వి కాల్వనిర్మాణం పూర్తి చేశారు. అప్పటి నుంచి తోడిన మట్టిని తీయకుండానే రోడ్డు పక్కన వదిలివేశారు. దీంతో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. అధికారులు స్పందించి సమస్య లేకుండా చేయాలని కోరుతున్నారు.



తహసీల్దార్‌కు వినతి

స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని ఛాగల్లు గ్రామంలోని సర్వే నంబర్ 108/సీలోని 30 గుంటల భూమిని గ్రామానికి చెందిన నాయీబ్రాహ్మణులకు పట్టా చేయాలని గ్రామానికి చెందిన నాయీబ్రాహ్మణులు గురువారం స్థానిక తహసీల్ కార్యాలయంలో టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పోగుల సారంగపాణి ఆధ్వర్యంలో తహసీల్దార్ సంపత్‌కుమార్‌రెడ్డికి వినతిపత్రాన్ని అందించారు. ఈమేరకు గ్రామ నాయీబ్రాహ్మణ సంఘం బాధ్యులు ఎస్.మహేశ్వర్, వెంకటేష్ మాట్లాడారు. మండలంలోని ఛాగల్లులో తాత, ముత్తాతల నుంచి వంశపారపర్యంగా సంక్రమించిన మాన్యం భూమి సర్వే నంబర్ 124లో ఎకరం 12 గుంటల భూమి సాగు చేసుకుంటున్నామన్నారు. అట్టి భూమి పారకానికి మా పూర్వీకులు తవ్విన రాతి కట్టడం బావి సర్వే నంబర్ 108/సీలో ఉందని, ఆ భూమి 30 గుంటలు ఉంటుందన్నారు. బావిని పూడ్చివేస్తామని, సదరు భూమిని మంగళి కులస్తులకు పట్టా చేయించాలని వినతిపత్రం ద్వారా కోరినట్లు తెలిపారు. ఈ విషయమై ఇప్పటికే స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య దృష్టికి తీసుకెళ్లామన్నారు. వినతిపత్రం అందించిన వారిలో ఎస్.రామస్వామి, జీవన్‌ప్రసాద్, శ్రీనివాస్, సురేష్, లక్ష్మీనారాయణ, వినయ్‌కుమార్, శ్రావణ్‌కుమార్ తదితరులు ఉన్నారు.



తహసీల్దార్ సంపత్‌కుమార్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న నాయీబ్రాహ్మణులు

24 గంటల విద్యుత్ చరిత్రాత్మకం

- ఆటోమెటిక్ స్టార్టర్లను తొలగించాలి
- ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య

రఘునాథపల్లి: రైతాంగ సంక్షేమం కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ 24 గంటల త్రీఫేజ్ కరెంట్ సరఫరా చేయడం చరిత్రాత్మకమని ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య అన్నారు. నిరంతర విద్యుత్ సరఫరాపై హర్షం వ్యక్తం చేస్తూ మండల కేంద్రంలోని టీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద గురువారం ముఖ్యమంత్రి కేసీఆర్ ఫ్లెక్సీకి చిత్ర పటానికి ఎమ్మెల్యే, పార్టీ నాయకులు పాలాభిషేకం చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితే తెలంగాణ అంధకారమవుతుందని, విద్యుత్ కష్టాలు రెట్టింపవుతాయన్నారు. తెలంగాణ వచ్చాక ఆంధ్ర పాలకులవి మోసపూరిత మాటలని నిరూపించి కోత లేని విద్యుత్ అందించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ దాసరి అనిత, జెడ్పీటీసీ బానోతు శారద, మార్కెట్ వైస్ చైర్మన్ నామాల బుచ్చయ్య, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోకల శివకుమార్, మండల ఇన్‌చార్జ్ మారుజోడు రాంబాబు, కుమార్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వినతి

చిల్పూరు: 31 నుంచి ఫిబ్రవరి 02 వరకు మండలంలోని శ్రీపతిపల్లి– కొండాపూర్ గ్రామాల సరిహద్దులో ఉన్న సమ్మక్క– సారలమ్మ జాతరను నిర్వహించేందుకు ప్రత్యేక నిధులను మంజూరు చేయాలంటూ గురువారం ఎమ్మెల్యే రాజయ్యను కమిటీ చైర్మన్ కేశిరెడ్డి మనోజ్‌రెడ్డి కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండాతగిన సౌకర్యాలు ఏర్పాటు చేసుకునేందుకు నేడు జాతర ప్రాగణంలో బంగారం(బెల్లం),కొబ్బరి కాయలు, పుట్టువెంట్రుకలు, కోళ్లు లాంటి వాటికి బహిరంగ వేలం పాటలను నిర్వహిస్తున్నామన్నారు. సమావేశంలో సర్పంచ్‌లు బాలాజి, బుచ్చిరాములు, మాజీ సర్పంచ్ కొయ్యడ రాందాసు, డాక్టర్ గుర్రపు వెంకటేశ్వర్లు, డాక్టర్ పోతన రాజబాబు, తదితరులు పాల్గొన్నారు.

లింగాలఘణపురం: నేలపోగులలోని విద్యార్థులంతా అక్కడే చదువుకొనే విధంగా పాఠశాలలో సకల సౌకర్యాలు కల్పించనున్నట్లు ఎన్ఆర్ఐ కేసరి లక్ష్మినారాయణ అన్నారు. గురువారం నేలపోగుల పాఠశాలలో రత్నమాల కేసరి మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో చేపట్టిన ప్రహరీగోడ, డైనింగ్‌హాల్ నిర్మాణాలను ఎమ్మెల్యే రాజయ్యతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా లక్ష్మినారాయణ మాట్లాడుతూ ఎందరో విద్యార్థులు గ్రామం నుంచి పట్టణాలకు ప్రైవేట్ పాఠశాలలకు వెళ్తూ డబ్బులు ఖర్చు చేస్తున్న తగిన ప్రయోజనం పొందడం లేదన్నారు. నేలపోగులలోనే ఉన్నత పాఠశాల వరకు చదువుకొనే విధంగా పాఠశాల అప్‌గ్రేడ్, ఇంగ్లిష్ మీడియం, విద్యార్థులకు ప్రైవేట్ పాఠశాలకు దీటుగా తగిన సౌకర్యాలు కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో రత్నమాల కేసరి మెమోరియల్ ట్రస్టు డైరెక్టర్లు ఉటుకూరు అనంత రామారావు, కన్య, కేసరి సురేష్, ఎంపీపీ బోయిని శిరీష, జడ్పీటీసీ రంజిత్‌రెడ్డి, బీసీసెల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు సంపత్, వైస్ ఎంపీపీ కొమురమ్మ, ఎంపీటీసీ అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.



లింగాలఘణపురం: ఎమ్మెల్యే రాజయ్యతో కలిసి మాట్లాడుతున్న ఎన్ఆర్ఐ లక్ష్మినారాయణ

గుండెపోటుతో అంగన్‌వాడీ ఆయా మృతి

స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని రాఘవాపూర్ గ్రామానికి చెందిన 2వ అంగన్‌వాడీ కేంద్రం ఆయా సింగపురం సుశీల(60) గుండెపోటుతో మంగళవారం రాత్రి మృతిచెందింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య బుధవారం గ్రామానికి చేరుకుని మృతదేహాన్ని సందర్శించి ప్రగాఢ సంతాపం తెలిపారు. మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతురాలి కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకునేలా కృషి చేస్తానన్నారు. టీఆర్ఎస్ నాయకులు ఆకుల కుమార్, పోగుల సారంగపాణి, పోలెపల్లి రంజిత్‌రెడ్డి, సర్పంచ్ బత్తిని విజయదశరథం, సింగపురం జగన్, వార్డు సభ్యుడు బట్టమేకల రాజు తదితరులు ఉన్నారు.

మంద కృష్ణను విడుదల చేయాలి

స్టేషన్‌ఘన్‌పూర్: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగను వెంటనే విడుదల చేయాలని ఎమ్మార్పీఎస్ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి గోవిందు మొగిలి డిమాండ్ చేశారు. మంద కృష్ణను రెండోసారి అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ ఎమ్మార్పీఎస్ ఘన్‌పూర్ మండల అధ్యక్షుడు మంద శ్రీనివాస్ ఆధ్వర్యంలో డివిజన్ కేంద్రంలోని బస్టాండ్ వద్ద జాతీయ రహదారిపై గురువారం రాస్తారోకో నిర్వహించారు.రాస్తారోకోలో ఎమ్మార్పీఎస్ మండల ఇంఛార్జీ తాటికాయల చిరంజీవి, నాయకులు నలిమెల నాగరాజు, జీడి యాకుబ్, సింగపురం సురేష్, భూషణం, రాజబాబు, ప్రదీప్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.



రఘునాథపల్లిలో రాస్తారోకో చేస్తున్న నాయకులు

రఘునాథపల్లి: ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలనే డిమాండ్‌తో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ చేపట్టిన దీక్షను భగ్నం చేసి జైలుకు పంపడం అత్యంత హేయనీయమని ఆ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కొయ్యడ మల్లేష్‌మాదిగ అన్నారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు జేరిపోతుల సుధాకర్ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద ఎమ్మార్పీఎస్ నాయకులు అర్ధనగ్నంగా రాస్తారోకో చేశారు. రాస్తారోకోలో నాయకులు కొడిదేటి కుమార్, కుమార్, బిక్షపతి, రవి, దేవస్వామి, దేవదానం, కృష్ణమాదిగ, చంద్రమౌళి, రాంనర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ కన్వీనర్‌గా వెంకటయ్య

రఘునాథపల్లి: మండలంలోని గోవర్దనగిరికి చెందిన ముసిపట్ల వెంకటయ్య ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్‌గా నియామకం అయ్యారు. కాంగ్రెస్ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ గురువారం నియామకపు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో వెంకటయ్య మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.



ఎస్సీ సెల్ జిల్లా వైస్ చైర్మన్‌గా బాబు

జఫర్‌గఢ్: మండల కేంద్రమైన జఫర్‌గఢ్ గ్రామ శివారు వడ్డెగూడానికి చెందిన ఇల్లందుల బాబును పార్టీ ఎస్సీ సెల్ జిల్లా వైస్ చైర్మన్‌గా నియమిస్తూ రాష్ట్ర చైర్మన్ ఆరపల్లి మోహన్ గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు.

ఎస్సీసెల్ మండల అధ్యక్షుడిగా మహేందర్

చిల్పూరు: కాంగ్రెస్ పార్టీ ఎస్సీసెల్ మండల అధ్యక్షుడిగా మండలంలోని పల్లగుట్టకు చెందిన దార మహేందర్‌ను నియమించినట్లు టీపీసీసీ మాజీ అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్య, జిల్లా అధ్యక్షుడు నాయిని రాజేందర్‌రెడ్డిలు గురువారం ప్రకటించారు. సమావేశంలో దుర్గాప్రసాద్, మండల యూత్ అధ్యక్షుడు వేల్పుల రాజేశ్, జీడి స్వామి, కుంచాల యాదగిరి, గుర్రపు యేసు పాల్గొన్నారు.

విద్యార్థులకు నేత్ర పరీక్షలు

స్టేషన్‌ఘన్‌పూర్: లయన్స్‌క్లబ్ ఆఫ్ ఘన్‌పూర్ స్టేషన్ ఆధ్వర్యంలో మండలంలోని ఛాగల్లు జెడ్పీఎస్ఎస్‌లో విద్యార్థులకు గురువారం ఉచితంగా నేత్ర పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజేందర్ ఆధ్వర్యంలో 200 మంది విద్యార్థులకు నేత్రపరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు, ఐడ్రాప్స్ పంపిణీ చేశారు. అనంతరం క్లబ్ అధ్యక్షుడు ఎం.సత్యనారాయణ మాట్లాడారు. ఇన్‌చార్జి హెచ్ఎం టి.మాధవిలత, ఉపేందర్, పి.వెంకటేశం, సంపత్, సుదర్శన్, మోజేస్, ప్రదీప్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

అంశం : గ్రామాభివృద్ధే లక్ష్యం

తాళ్లపల్లి సమ్మయ్య,
సర్పంచ్‌ల మండల ఫోరం అధ్యక్షుడు,
చిన్నపెండ్యాల సర్పంచ్



చిల్పూరు: సర్పంచ్‌గా పదవిలో ఉన్నంత కాలం గ్రామాభివృద్ధే లక్ష్యం అని, పరిపాలన పరంగా కొందరికి అసౌకర్యాలు కలిగితే తనదృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని సర్పంచ్ సమ్మయ్య సాక్షికి ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు.

ప్రశ్న: గ్రామాభివృద్ధి ఎలా ఉంది?

జవాబు: మిషన్ అంత్యోదయలో ఎంపికైన నాటినుంచి బాగానే అబివృద్ధి చేస్తున్నాం.

ప్రశ్న: మీ గ్రామానికి 19వ ర్యాంకు వచ్చింది ఎలా ఫీల్ అవుతన్నారు?

జవాబు: గ్రామాభివృద్ధిలో తోటి ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, కారోబార్, సిబ్బంది అందరూ తనకు సహకరించారు. ఆ దిశలో పనులు చేశాం. ర్యాంకు రావడంతో మరింత అభివృద్ధి చేస్తాం.

ప్రశ్న: మరుగు దొడ్ల నిర్మాణాలు వంద శాతం వచ్చాయా?

జవాబు: వందశాతం చేయిస్తున్నాం. ఒకవిధంగా కట్టుకోని వారిపట్ల కొంత కరుకుగా వ్యవహరించాం. అందుకే సాధ్యం అయింది.

ప్రశ్న: గ్రామంలో ఎలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు?

జవాబు: గ్రామంలో నాలుగు చోట్ల సీసీ కెమరాలు ఏర్పాటుచేశాం. యుద్ధ ప్రాతిపదికన శ్మశాన వాటిక నిర్మాణం పూర్తిచేస్తున్నాం.

జాతీయ రహదారికి మరమ్మతు

- ఆత్మకూరు నుంచి చల్వాయి వరకు పనులు
- రోలింగ్ చేయకుండా తూతూ మంత్రంగా బీటీ


జాతీయ రహదారిపై మరమ్మతు పనులు చేస్తున్న దృశ్యం

ములుగు: మేడారం మహాజాతర ఈనెల 31వ తేదీ నుంచి ప్రారంభంకానున్నందున జాతీయ రహదారి 163పై సంబంధిత అధికారులు మరమ్మతు పనులు చేపడుతున్నారు. వరంగల్ రూరల్ జిల్లాలోని ఆత్మకూరు నుంచి గోవిందరావుపేట మండలం చల్వాయి వరకు సుమారు 40 కిలో మీటర్ల పరిధి మేర ఏర్పడిన గుంతల్లో బీటీ వేసి పూడ్చుతున్నారు. దీంతో పాటు నాణ్యత దెబ్బతిన్న ప్రాంతాల్లోనూ పై పూతగా బీటీ వేస్తున్నారు. ఇంతకు ముందే చల్వాయి నుంచి పస్రా వరకు మరమ్మతు చేశారు. గత ఐదు రోజులు పనులు జరుగుతున్నాయి.

తూతూ మంత్రంగా..

వివిధ ప్రాంతాల నుంచి భారీగా తరలివచ్చే భక్తులకు అనుగుణంగా సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నామని అధికారులు చెప్పుకుంటున్నారు. అయితే వేలాది వచ్చే వాహనాల రాకపోకలను తట్టుకోవడానికి వీలుగా గుంతలను తవ్వి బీటీ నింపాల్సిన కాంట్రాక్టర్ అవేమీ పాటించకుండా రోడ్డుపై పూతగా బీటీని పరుస్తూ తూతూ మంత్రంగా పనులు చేపడుతున్నాడని ఆరోపణలు వినవస్తున్నాయి. పైగా వేస్తున్న బీటీపై రోలింగ్ చేయకుండా కేవలం దిమ్మెలతో అంటీముట్టనట్లు సరిచేస్తున్నారు.

10 లోగా పూర్తిచేయాలి

- ఐటీడీఏ పీఓ చక్రధర్‌రావు
- గిరిజన మ్యూజియంపై అధికారులతో సమావేశం


మేడారం మ్యూజియంపై డీడీ, అసిస్టెంట్ డైరెక్టర్లతో మాట్లాడుతున్న ఐటీడీఏ పీఓ చక్రధర్‌రావు

ఏటూరునాగారం: గిరిజన సంస్కృతి, సంప్రదాయాలను ఒకచోట నిలిపే గిరిజన మ్యూజియం పనులు ఈనెల 10లోగా పూర్తి చేయాలని ఐటీడీఏ పీఓ చక్రధర్‌రావు ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. మండల కేంద్రం లోని ఐటీడీఏ పీఓ చాంబర్‌లో గురువారం గిరిజన మ్యూ జియం డిప్యూటీ డైరెక్టర్ డి. సత్యనారాయణ, అసిస్టెంట్ డైరెక్టర్లు రామకృష్ణ, శంకర్, మేడారం ట్రస్టు బోర్డు చైర్మన్ కాక లింగయ్య, పూజారుల సంఘం అధ్యక్షుడు జగ్గారావుతో పీఓ సమావేశమయ్యారు. మేడారం జాతర లోపు మ్యూజియాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలన్నారు. గిరిజన మ్యూజియం పైన కోయకులస్తులు నృత్యాల సమయంలో తలపై ఉపయోగించే కొమ్ములను సుమారు 12 ఫీట్ల ఎత్తులో అమర్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మ్యూజియంకు రంగును గిరిజనులు ఎక్కువగా ఇళ్లకు ఉపయోగించే పుట్టమన్ను కలర్, పేడ కలర్‌ను వేయాలన్నారు. చినుకుల ముగ్గులను మహిళలతోనే వేయించాలని సూచించారు. శ్రీ సమ్మక్క–సారలమ్మ గిరిజన మ్యూజియం అనే పేరును స్టీల్‌తో తయారు చేయించి బోర్డును అమర్చాలన్నారు. గోడకు అమర్చే షోకేజ్‌లు 20, ఫ్లోరింగ్‌పై అమర్చే బీరువాలు 17 తయారు చేసేందుకు ప్రత్యేక కార్పెంటర్‌ను పిలిపించి కొలతను తీయించినట్లు డీడీ సత్యనారాయణ పీఓకు వెల్లడించారు. మ్యూజియంలో అమర్చే వస్తువులను సేకరించేందుకు పూర్తిస్థాయిలో నిమగ్నమై ఉండాలని పీఓ అన్నారు. లఘు చిత్రాల నమూనాలను హైదరాబాద్ నుంచి తెప్పించి వాటిని పరిశీలించిన తర్వాత ఎంపిక చేయడం జరుగుతుందని పీఓ అన్నారు. సేకరించిన వస్తువులను జాగ్రత్తగా భద్రపరచాలని ఆదేశించారు. పెసా జిల్లా కన్వీనర్ కొమురం ప్రభాకర్, ఆర్‌ఓఎఫ్‌ఆర్ ప్రభాకర్, ఫొటోగ్రాఫర్ రాజేష్ పాల్గొన్నారు.

ఇసుక బస్తాల కట్టల పనులు షురూ

ఎస్‌ఎస్‌తాడ్వాయి: జంపన్నవాగులో ఇసుక కట్టల ఏర్పాట్ల పనులను ప్రారంభించారు. ఇరిగేషన్‌శాఖ ఆధ్వర్యంలో జంపన్నవాగులో నీటి లభ్యత కోసం నాలుగు చోట్ల శాశ్వత చెక్ డ్యాం నిర్మాణాల కోసం నిధులు కేటాయించారు. కాని ఆ పనులు జాతర వరకు పూర్తయ్యే పరిస్థితి లేదనే ఉద్దేశంతోనే ఆ శాఖ అధికారులు తాత్కాలిక ఇసుక బస్తాల అడ్డకట్టల ఏర్పాటు కోసం ప్రతిపాదనలు పంపారు.అందుకు స్పందించిన ప్రభుత్వం రూ కోటిపైగా నిధులు మంజూరు చేసింది. వాగులో మునిగి స్నానమాచరించే భక్తులకు నీటి లభ్యం కోసం జంపన్నవాగులో 12 చోట్ల ఇసుక బస్తాల అడ్డు కట్టలు ఏర్పాటు చేస్తున్నారు. నీటి నిల్వతోపాటు ఇసుక బస్తాలపై నుంచి నీళ్లు సమాంతరంగా వెళ్లనున్నాయి.


జంపన్నవాగులో ఇసుక బస్తాలు వేస్తున్న కూలీలు

జాతరలో జేబుదొంగలు..!


బాధితుడు వీరభద్రం

ఎస్‌ఎస్‌తాడ్వాయి: మేడారంలో జేబు దొంగల బెడద మొదలైంది. జాతరకు ముందుగానే మేడారంలో జేబు దొంగలు ప్రవేశించారు. ఇప్పటికే నాలుగైదుసార్లు భక్తుల జేబులను కొట్టేసిన దొంగలను పోలీసులు పట్టుకున్నారు. తాజాగా గురువారం ఓ భక్తుడి జేబులోని డబ్బులను కొట్టేసిన బాలికను భక్తులు పట్టుకున్నారు. అంతేగాకుండా ఖమ్మం జిల్లాకు చెందిన వీరభద్రం కుటుంబ సమేతంగా మేడారం వచ్చారు. సమ్మక్క గద్దె వద్ద మొక్కులు చెల్లిస్తున్న క్రమంలో ఆయన ప్యాంట్ జేబులోని డబ్బులను కొట్టేశారు. తన జేబులో రెండు వేల నోట్లు రూ. 40 వేలకు పైగా ఉన్నాయని సమ్మక్క గద్దె వద్ద భక్తుల రద్దీ ఎక్కువగా ఉండడంతో దొంగలు తన డబ్బులు దొంగిలించారని ఆవేదన వ్యక్తం చేశాడు. సీసీ కెమెరాల ద్వా రా దొంగలను కనుక్కొనేందుకు ఎండోమెంట్ కార్యాలయంలోని సీసీ పుటేజీలను బాధిత భక్తులు పరిశీలించారు. ఈ విషయంపై భక్తులు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. పోలీసులు దృష్టి సారించాల్సి ఉంది.

మేడారం ముచ్చట్లు

తరలివచ్చి.. మొక్కులు తీర్చి..

ఎస్‌ఎస్‌తాడ్వాయి: మేడారం సమ్మక్క-సారలమ్మ జాతర సమయం దగ్గర పడుతున్న కొద్దీ భక్తుల రాక ఊపందుకుంది. వనదేవతలను దర్శించుకునేందుకు గురువారం వివిధ ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు తరలివచ్చారు. తల్లుల గద్దెల వద్ద పసుపు, కుంకుమ, ఎత్తు బెల్లం, కొబ్బరికాయలు, ఒడిబియ్యం, కానుకలు, తలనీలాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం చెట్ల కింద వంటావార్పుతో మేడారం పరిసరాలు సందడిగా మారాయి.


యాటతో మొక్కుతున్న భక్తులు


కల్యాణకట్ట వద్ద తలనీలాలు సమర్పించుకుంటున్న భక్తులు


నృత్యం చేస్తున్న భక్తులు


బొమ్మలు, లడ్డు ప్రసాదాన్ని కొనుగోలు చేస్తున్న భక్తులు


తల్లులకు ఎత్తు బంగారం సమర్పించేందుకు వెళ్తున్న భక్తులు



మరుగున పడ్డ మరుగుదొడ్ల పనులు

మేడారంలో మరుగుదొడ్ల నిర్మాణం పనులు నత్తనడకన సాగుతున్నాయి. జాతరకు వచ్చే భక్తు ల సౌకర్యార్థం 4వేల సెమీ పర్మనెంట్ , 1350 తాత్కాలిక, 60 పర్మనెంట్, 60 వీఐపీ టాయిలెట్లు జాతర జరిగే పరిసర ప్రాంతాల్లో నిర్మించాల్సి ఉంది. ఇప్పటివరకు వందల సంఖ్యలో కూడా మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి కాలేదు. జాతర కోసం ఆధునిక మొబైల్ టాయిలెట్లను తెప్పించినా వాటిని వీఐపీ భక్తులకే అని పక్కన పెట్టారు. బేస్‌మెంట్ లెవల్ లోనే మరుగుదొడ్ల నిర్మాణాలు ఉన్నాయి.


మరుగుదొడ్ల కోసం కడుతున్న బేస్‌మెంట్లు


నిర్మాణంలో ఉన్న వాటర్ ట్యాంకు

గోదావరి జలాలు అందేనా?

మిషన్ భగీరథ పథకం కింద జాతర భక్తులకు గోదావరి జలాలను అందించేందుకు మేడారంలో వాటర్ ట్యాంకు నిర్మిస్తున్నారు. ట్యాంకు ద్వారా జాతరలోని నల్లాలకు పైపులైన్ కనెక్షన్ పనులు చేయాల్సి ఉంది. నిర్మాణ పనులను బట్టి చూస్తే జాతర వరకు కూడా పూర్తయ్యేది అనుమానంగా ఉంది. జాతరలో 50శాతం మేరకేనా గోదావరి జలాలను భక్తులు అందిస్తామని చెబుతున్న అధికారులు ఆ దిశగా పనులు వేగవంతం చేయడంలో అశ్రద్ధ చూపుతున్నారు.

మహాజాతర.. పనులు పోతర

సమీపిస్తున్న మేడారం జాతర

- నేటికీ పూర్తికాని అభివృద్ధి పనులు
- పదిరోజులే డెడ్‌లైన్
- జాడలేని తాగునీటి పైపులైన్
- నత్తనడకన మరుగుదొడ్ల నిర్మాణం
- జాతర భక్తులకు 'మిషన్ భగీరథ' నీళ్లు అనుమానమే
- వైద్య సేవలు అంతంతమాత్రమే..

మేడారం జాతర సమీపిస్తున్నా అధికారుల అలసత్వం, పాలకుల పట్టించుకోని తనంతో భక్తులకు ఇక్కట్లు తప్పేటట్లు లేవు. ఎప్పటిపనులు అప్పడే చేయడం అలవాటు చేసుకున్న అధికారులు ఈ సారి జాతరకు కూడా పది రోజుల ముందు హడావుడి చేసి చేతులు దులుపుకునేలా ఉన్నారు. కొత్త రాష్ట్రం, కొత్త జిల్లా ఏర్పడినా జాతర లో శాశ్వత పనుల ఊసే లేదు. తాత్కాలిక పనులు చేయడం తోనే అధిక లాభాలున్నాయని పాలకులు, అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు

-ఎస్‌ఎస్ తాడ్వాయి

మేడారం సమ్మక్క సారలమ్మ జాతర మహాజాతర సమయం ఇంకా 25 రోజులే ఉంది. జాతర సమీపిస్తున్న తరుణంలో భక్తుల భక్తుల తాకిడి మేడారానికి రోజురోజుకు పెరుగుతూనే ఉంది. కానీ.. జాతర అభివృద్ధి పనులు నత్తే నయం అన్నట్లుగా సాగుతున్నాయి. ఈనెల 15కల్లా పనులన్నింటినీ పూర్తి చేయాలని విధించిన డెడ్‌లైన్ పట్టుమని పది రోజుల కూడా లేదు. ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న మరుగుదొడ్ల నిర్మాణం పనుల్లో వేగం పుంజుకోవడం లేదు. కొత్త తాగునీటి పైపులైన్ నిర్మా ణం పనులు సైతం ప్రారంభించలేదు. డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి హైదరాబాద్‌లో జాతర అభివృద్ధి పనులపై కొద్ది రోజుల క్రితం నిర్వహించిన సమీక్ష సమావేశంలో కూడా జనవరి 15కల్లా పనులు పూర్తి చేయాలని ఆదేశించినా పూర్తయ్యేది అనుమానంగా ఉంది. అధికారుల తీరును పరిశీలిస్తే జాతర నాటికి కూడా పనులు సాగేలా కనిపిస్తున్నాయి.

ఆలయానికి రంగులు ఎప్పుడు..?



దేవాదాయశాఖ ఆధ్వర్యంలో రూ. 2.60 కోట్ల రంగుల పనులు జరుగుతున్నాయి. వీటితో కల్యాణ కట్టల నిర్మాణం, క్యూలైన్లకు మరమ్మతు, సమ్మక్క సారలమ్మ గద్దెల ప్రాంగణంలో పెయింటింగ్, లైటింగ్ తదితర ఏర్పాటు చేయాల్సి ఉంది. ఈ పనులు నామినేషన్ పద్ధతిలో ఇవ్వాలంటూ ఆదివాసీలు, టెండర్లు నిర్వహిస్తామంటూ దేవాదాయశాఖ అధికారులు తెలుపడంతో పనులు ఆగిపోయాయి. ఇటీవల కొలిక్కి వచ్చినప్పటికీ రంగుల పనులు మాత్రం ప్రారంభం కాలేదు. తడుకలు వేయడంతో క్యూలైన్ల బారికేడ్లకు వేసిన రంగులు ఆరక భక్తుల చేతులకు అంటే అవకాశాలున్నాయి.

వైద్య సేవలు అంతంతమాత్రమే..



జాతరకు నెలరోజుల ముందు నుంచే దేవతలను దర్శించుకునేందుకు మేడారానికి భక్తులు వేల సంఖ్యలో వచ్చిపోతున్నారు. కల్యాణ మండపం ఫస్ట్ ఫ్లోర్ భవన నిర్మాణం పనులు పూర్తి కాకపోవడంతో వైద్యశాలను నేటికి ఏర్పాటు చేయలేదు. దీంతో భక్తులు వైద్య సేవల కోసం ఆస్పత్రి లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు.మూడు రోజుల క్రితం మేడారంలోని సబ్‌సెంటర్‌లో వైద్యశాల సేవలు ప్రారంభించినప్పటికీ గద్దెలకు కిలోమీటర్ల దూరం ఉండడంతో భక్తులకు సేవలకు ఏమాత్రం వినియోగంలోకి రావడం లేదు. భక్తుల సౌకర్యార్థం వైద్య సేవలు అందుబాటులో ఉంచాల్సి ఉంది.

క్యూలైన్లలోనే సాగుతున్న ఆర్టీసీ పనులు



దేశం నలుమూలల నుంచి జాతరకు రికార్డు స్థాయిలో 4,000 బస్సులు నడిపించాలని ఆర్టీసీ లక్ష్యంగా పెట్టుకుంది. ఏర్పాట్లు మాత్రం కాస్త నెమ్మదిగా సాగుతున్నాయి. ఆర్టీసీ సిబ్బంది కోసం తడుకలతో తాత్కాలిక గదులు ఏర్పాటు చేశారు. క్యూలైన్ల పనులు మాత్రం ఇంకా సాగదీస్తున్నారు. టికెట్ బుకింగ్ కౌంటర్ల గదుల ఏర్పాట్లు పనులు చేపట్టలేదు. పనులు ఊపందుకోలేదు.


తాగునీటి పైపులైన్ పనులు

జాడలేని తాగునీటి పైపులైన్ పనులు

జాతరలో భక్తులకు తాగునీటి సౌకర్యం చాలా ప్రధానమైనది. తాగునీటి కోసం కాంట్రాక్టర్లు బోరుబావుల్లో మోటార్లు బిగించడం, జాతర పరిసరాల్లో బ్యాటరీ ఆఫ్ ట్యాప్స్ నల్లాలను ఏర్పాటు చేస్తున్నారు. బోరుమోటార్ల ద్వారా నల్లాలకు తాగునీటి సరఫరా చేయాలి. కొత్త పైపులైన్ నిర్మాణం పనుల కోసం అధికారులు హైదరాబాద్‌లో వారు చెప్పిన పైపుల కంపెనీలోనే పైపులకు కాంట్రాక్టర్లు ఆర్డర్ చేశారు. సంబంధిత అధి కారులు అక్కడికి వెళ్లి పైపులను పరిశీలించి వారి ఒకే అంటే కాంట్రాక్టర్లు తీసుకురావాలనే నిబంధనలు ఉన్నాయి. పైపులకు కాంట్రాక్టర్లకు ఆర్డర్ చేసి రోజులు గడుస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. దీంతో పైపులైన్ నిర్మాణం పనులు ప్రారంభానికి నోచుకోవడం లేదు.

'ఐనవోలు' ఏర్పాట్లు పూర్తి చేయాలి


ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఏసీ సునీత

ఐనవోలు(వర్ధన్నపేట): ఐనవోలు శ్రీమల్లికార్జునస్వామి జాతర బ్రహ్మోత్సవాలు దగ్గర పడుతున్నందున ఏర్పాట్లను పూర్తి స్థాయిలో త్వరితగతిన పూర్తి చేయాలని దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సునీత అన్నారు. మండల కేంద్రంలోని ఐనవోలు మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను గురువారం ఆమె పరిశీలించారు. స్నానాల కోసం కల్యాణకట్ట వద్ద ఏర్పాటు చేసిన అధునాతన షవర్లు, దుస్తులు మార్చుకునే గది, క్యూ ఏర్పాటు, టికెట్ కౌంటర్లు, నూతనంగా ఉత్తర, దక్షిణ దిశల్లో ఏర్పాటు చేసిన పుట్ ఓవర్ బ్రిడ్జిలను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఎంపీపీ మార్నేని రవీందర్‌రావు మాట్లాడుతూ అధికారులు, ప్రజాప్రతినిధులు పాలక వర్గం బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని విజయవంతమయ్యే విధంగా చూడాలని కోరారు. వీరి వెంట ఆలయ చైర్మన్ గజ్జెల్లి శ్రీరాములు, ఈఓ సదానందం, సర్పంచ్ పల్లకొండ సురేష్, ఎంపీటీసీ బోళ్లపెల్లి మధు, దర్మకర్తలు తక్కళ్లపెల్లి చందర్‌రావు, యాకూబ్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

కొత్తకొండ జాతరకు స్పెషల్ బస్సులు

హుజూరాబాద్ డీఎం ధరంసింగ్


డీఎం ధరంసింగ్

భీమదేవరపల్లి(హుస్నాబాద్): భీమదేవరపల్లి మండలం కొత్త కొండ వీరభద్ర స్వామి జాతర నేపథ్యంలో మూడు రోజుల పాటు 250 ప్రత్యేక ఆర్టీసీ బస్సు ట్రిప్పులను నడపనున్నట్లు కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ డీఎం ధరంసింగ్ వెల్లడించారు. మండలంలోని కొత్తకొండ వీరభద్రస్వామిని గురువారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులకు పలు వివరాలు తెలిపారు. జాతరలో ప్రధాన ఘ ట్టాలైన 14, 15, 16 తేదీల్లో హుజూరాబాద్ నుంచి వయా మాణిక్యాపూర్, గోపాల్‌పూర్, జీల్గుల మీదుగా 250 బస్ ట్రిప్పులను నడపనున్నట్లు తెలిపారు. హుజూరాబాద్ నుంచి కొత్తకొండకు పెద్దలకు రూ. 42, చిన్నలకు రూ. 21 టిక్కెట్ ధర నిర్ణయించామన్నారు. మూడు రోజుల పాటు కొత్తకొండ, హుజూ రాబాద్ నుంచి ప్రతి అరగంటకోమారు ఆర్టీసీ బస్సులను నడపనున్నట్లు వివరించారు. ఇందులో ఈఓ హరిప్రకాశ్‌రావు, టీఎంయూ అధ్యక్షులు పీఎ ల్.రావు, జనరల్ సెక్రటరీ ఉపేందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పుల భద్రయ్య ఉన్నారు.